ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

4-2-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 4 పేజీలు: 10+4 వెల: 8.00


పంజాబ్ గవర్నర్ పురోహిత్ రాజీనామా 5లో

ఇంట్లోనే ఆత్మహత్య చేసుకున్న మహిళా జడ్జి






# 'ఓటాన్'కే మొగ్గు!

## నేడు కేబినెట్ భేటీలో నిర్ణయం

### గవర్నర్ ప్రసంగం, గ్యారంటీలకు ఆమోదం

### 8నుంచి బడ్జెట్ సమావేశాలకు కసరత్తు



శనివారం సచివాలయంలో ప్రణాళికా సంఘం మాజీ ఉపాధ్యక్షుడు మాంటెక్ సింగ్ అహ్లువాలియాతో భేటీ అయిన సిఎం రేవంత్, డిప్యూటీ భట్టి తదితరులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 3:** ఈనెల 8వ తేదీ నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వం సర్వం సన్నద్ధం చేస్తోంది. రాష్ట్ర బడ్జెట్ రూపకల్పనపై తుది మెరుగులు దిద్దేందుకు, అసెంబ్లీలో ప్రవేశపెట్టాల్సిన బిల్లులపై తుది రూపం ఇచ్చేందుకు ఆదివారంనాడు కేబినెట్ సమావేశం కానుంది. ఇదే సమయంలో మరో రెండు గ్యారెంటీలపై క్యాబినెట్ ఆమోదం తెలపనున్నది. ఆదివారం సాయంత్రం 3 గంటల 30 నిమిషాలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మంత్రిమండలి సమావేశం కానున్నది. తెలంగాణ సచివాలయం 6వ అంతస్థులోని సమావేశ మందిరంలో జరగనున్న సమావేశాల్లో శాసనసభ బడ్జెట్ సమావేశాలపై కూడా తుది నిర్ణయం తీసుకోనున్నారు. ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌కే తుది రూపం ఇవ్వనున్నారు. ఇదే సమయంలో గవర్నర్ ప్రసంగానికి ఆమోద ముద్ర వేయనున్నారు. ఇక గత ప్రభుత్వం తీసుకున్న పలు నిర్ణయాలు, ఇరిగేషన్ అవకతవకలు, భూ వ్యవహారాలు, కేటాయింపులు, ఫార్మాసిటీ భూముల ఉదంతం, ఇతర టేబుల్ అంశాలపై క్యాబినెట్‌లో చర్చించే అవకాశాలున్నాయి. కాగా, కేంద్ర ప్రభుత్వం తరహాలోనే తెలంగాణ ప్రభుత్వం కూడా ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టనుంది. దీంతో ఐదారు రోజులపాటు సమావేశాలను నిర్వహించే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నది. 8న తొలిరోజు ఉభయ సభలనుద్దేశించి గవర్నర్ ప్రసంగం, తర్వాత రోజు గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాల తీర్మానంపై చర్చ >>2

## బిజెపి దిగ్గజం అద్వానీకి

# భారత రత్న



### విలక్షణ రాజనీతిజ్ఞుడికి అత్యున్నత పురస్కారం

### జన్‌సంఘ్‌లో మొదలై బిజెపి ఆవిష్కర్తగా సుదీర్ఘ ప్రస్థానం

### వాజ్‌పేయితో కలిసి పార్టీని కేంద్రంలో అధికారంలోకి నడిపిన అగ్రనేత

### డిప్యూటీ ప్రధానిగా, ప్రతిపక్ష నేతగా వన్నెకెక్కిన నేత

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** రాజకీయ కురువృద్ధుడు, బిజెపి అగ్రనేత ఎల్‌కె అద్వానీకి అరుదైన గౌరవం దక్కింది. కేంద్రప్రభుత్వం ఆయనను దేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'భారతరత్న'తో గౌరవించింది. ఈ విషయాన్ని ప్రధాని నరేంద్ర మోడీ శనివారం 'ఎక్స్' (ట్విటర్) వేదికగా

**భారత్‌ను ఒకే కుటుంబం, ఒకే పార్టీ నుంచి విముక్తిచేసిన అద్వానీ** 2లో

వెల్లడించారు. దేశాభివృద్ధిలో అద్వానీ పాత్ర కీలకమని కొనియాడారు. 'అద్వానీజీని భారతరత్న పురస్కారంతో గౌరవించనున్నాం. ఆయననతో ఫోన్‌లో మాట్లాడి శుభాకాంక్షలు తెలిపా. ఈ తరానికి చెందిన గొప్ప రాజనీతిజ్ఞులలో ఆయన ఒకరు. దేశాభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయం. క్షేత్రస్థాయి నుంచి జీవితాన్ని ప్రారంభించి.. ఉపప్రధానిగా దేశానికి సేవ చేశారు. పార్లమెంట్‌లో ఆయన అనుభవం మనకు ఎన్నటికీ ఆదర్శప్రాయం. అద్వానీజీ సుదీర్ఘ రాజకీయ జీవితం నుంచి మనం ఎన్నో నేర్చుకోవచ్చు. జాతి ఐక్యత, సాంస్కృతిక పునరుజ్జీవనాన్ని పెంపొందించే దిశగా అసమాన కృషి చేశారు. ఆయనకు ఈ >>2



### బిఆర్ఎస్‌కు రాజయ్య

# గుడ్‌బై

### అదే దారిలో మరికొందరు!

### పార్టీలో ప్రాధాన్యత లేదని అసంతృప్తి

**వరంగల్, ప్రభాతవార్త:** తెలంగాణ తొలి డిప్యూటీ సీఎం, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు. గత ఎన్నికల్లో స్టేషన్‌ఘన్‌పూర్ టికెట్ దక్కపోవడంతో తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. అక్కడ కడియం శ్రీహరి పోటీలో నిలిచి గెలుపొందారు. అప్పటి నుంచే అసంతృప్తిలో ఉన్న రాజయ >>2



### ఖమ్మం ఎంపీ సీటుకు

# భట్టి సతీమణి దరఖాస్తు

### టిక్కెట్ ఆశిస్తున్న 306 మంది

### ముగిసిన గడువు

**హైదరాబాద్ ,ఫిబ్రవరి 3ప్రభాతవార్త:** లోక్‌సభ ఎన్నికల్లో గెలుపొంది ఢిల్లీసభలో పీఠం వేయడానికి కాంగ్రెస్ నుంచి 306మంది ఔత్సాహికులు 17 లోక్‌సభ నియోజకవర్గం అభ్యర్థిత్వంకోరుతూ దరఖాస్తులు దాఖలు చేశారు.గత నాలుగు రోజులుగా లోక్‌సభ ఎన్నికలలో పోటీ చేసే ఔత్సాహికుల నుంచి గాంధీభవన్‌లో దరఖాస్తు స్వీకరణ జరుగుతోన్నది. శనివారం చివరి రోజు కావడంతో 166 మంది దరఖాస్తు >>2

# 'ధరణి'పై త్వరలో నివేదిక

### సర్వే అండ్ సెటిల్‌మెంట్, వక్ఫ్ బోర్డు, దేవాదాయ శాఖల అధికారులతో విస్తృత భేటీ

### సమావేశం వివరాలను వెల్లడించిన కోదండరెడ్డి



శనివారం హైదరాబాద్‌లో సమావేశమైన ధరణి కమిటీ సభ్యులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి3:** ధరణి పోర్టల్ ద్వారా ఉత్పన్నమైన భూ సమస్యలపై అధ్యయనం కొనసాగుతోందని ఆ కమిటీకి నేతృత్వం వహిస్తోన్న కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి తెలిపారు. త్వరలోనే సిఎం రేవంత్‌రెడ్డికి మధ్యంతర నివేదిక ఇవ్వనున్నట్లు చెప్పారు. ఇప్పటికే వివిధ శాఖ ఉన్నతాధికారులు,ప్రజాప్రతినిధులు,జిల్లా కలెక్టర్లతో సమావేశమై... క్షేత్ర స్థాయిలో తలెత్తిన సమస్యపై అభిప్రాయాలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ధరణి కారణంగా వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన 35 మాడ్యూల్స్‌ను పరిశీలించినట్లు తెలిపారు. పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినప్పటికీ అధికారాల బదలాయింపు, పాటించాల్సిన మార్గదర్శకాల గురించి ఎక్కడా ప్రస్తావించలేదన్నారు. అందుకే అధికారులు సమస్యలు పరిష్కరించలేక పోతున్నారన్నారు. ధరణి పోర్టల్ పునర్నిర్మాణం నిపుణుల కమిటీ శనివారం సర్వే అండ్ సెటిల్‌మెంట్ శాఖ,వక్ఫ్ బోర్డు,దేవాదాయ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించింది. సమావేశంలో సిసిఎల్ఏ నవీన్ మిట్టల్, ధరణి పునఃనిర్మాణ కమిటీ సభ్యులు కోదండరెడ్డి, రేమండ్ పీటర్, భూమి సునీల్‌కుమార్, మధు సూదన్, సీఎమ్మార్ఓ వి.లచ్చిరెడ్డి, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మూడు శాఖలకు సంబంధించి దిగువ అంశాలపై కమిటీ చర్చించింది. కమిటీ చర్చించిన అంశాలు విభాగాల వారీగా ఇలా ఉన్నాయి. సర్వే అండ్ సెటిల్‌మెంట్ శాఖకు సంబంధించినవి... ప్రస్తుతం సర్వే అండ్ సెటిల్‌మెంట్ శాఖ నిర్వహిస్తున్న సర్వే రికార్డుల జాబితా. రాష్ట్రంలో ఖాస్రా పహాణి, సెసలా రికార్డుల నిర్వహణ,ఇవి ధరణి పోర్టల్‌లో అప్‌లోడ్ చేశారా? భూభారతి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన సర్వే మ్యాప్‌ల ప్రస్తుత పరిస్థితి,ధరణి సమాచారానికి, మా మ్యాప్‌లకు మధ్య వ్యత్యాసం ఉందా? ఈ మూడు అంశాలకు సంబంధించి డాక్యుమెంట్‌ల ప్రస్తుత స్థితి ఏంటి? రైతులు సబ్ డివిజన్ కోసం దరఖాస్తు చేసుకుంటే ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు? అనే అంశాలపై చర్చ జరిగింది. వక్ఫ్‌బోర్డు కింద ఉన్న మొత్తం భూ విస్తీర్ణం ఎంత? కబ్జాలకు గురైన భూమి విస్తీర్ణం ఎంత? వక్ఫ్ భూములకు సంబంధించి నోటిఫికేషన్‌ల ప్రక్రియ. వక్ఫ్ భూములను రిజిస్ట్రేషన్,రెవెన్యూ శాఖ ఎలా రక్షిస్తున్నాయి. వక్ఫ్‌బోర్డు నియంత్రణలో ఉన్న భూముల విస్తీర్ణం. దరణి పోర్టల్‌లో వక్ఫ్ భూములకు సంబంధించి ఉన్న సమస్యలపై కమిటీ సభ్యులు చర్చించారు. దేవాదాయ శాఖ ఆధీనంలో ఉన్న మొత్తం భూ విస్తీర్ణం ఎంత? దేవాదాయ భూముల >>2

**మైనారిటీలకు 4% రిజర్వేషన్: సిఎం రేవంత్** 7లో



## కాంగ్రెస్ గూటికి

# 'గ్రేటర్' మేయర్?

### 22 మంది కార్పొరేటర్లు సైతం పార్టీ మారే యత్నం!

### పరోక్షంగా ఎంఐఎం మద్దతు!

### సిఎం రేవంత్‌తో మేయర్ విజయలక్ష్మి భేటీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** హైదరాబాద్ నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో భేటి కావడం సంచలనంగా మారింది. వీరి భేటి రాజకీయ వర్గాలలో ప్రాధాన్యత సంతరించుకుంది. సిఎం నివాసానికి వెళ్లిన విజయలక్ష్మి దాదాపు గంటకుపైగా భేటి అయ్యారు. స్టాండింగ్ కమిటీ ఎన్నికలు, జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేయాలని సిఎంను కలిసానని మేయర్ పేర్కొంటున్నారు. కాంగ్రెస్ మా బ్లడ్‌లో ఉందని పేర్కొన్న తరువాత ఆ తరువాత అంటాంటి ఏమీ లేదంటూ వివరణ ఇచ్చినట్లు తెలిసింది. మేయర్‌తో పాటు 22 మంది బిఆర్ఎస్‌కు చెందిన కార్పొరేటర్‌లు కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. పరోక్షంగా ఎంఐఎం మద్దతుతో బల్దియాపై హస్తం జెండా ఎగురవేసేందుకు రంగం సిద్ధమవుతోంది. జిహెచ్‌ఎంసి పరిధిలో మొత్తం 150 మంది కార్పొరేటర్లు ఉన్నారు. 2020 డిసెంబరులో ఎన్నికలు జరిగాయి. మొత్తం 150 మంది కార్పొరేటర్లలో 55 మంది బిఆర్ఎస్ సభ్యులు ఉండగా, ఎంఐఎం 44, బిజెపికి చెందిన వారు 47 మందిన వారు, నలుగురు కాంగ్రెస్ కార్పొరేటర్లు ఉన్నారు. అయితే బిఆర్ఎస్‌కుచెందిన 22 మంది కార్పొరేటర్లు, ఎంఐఎం పరోక్ష మద్దతు కూడగట్టుకుని మేయర్ స్థానంపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారు. జిహెచ్‌ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ కమిటీల ఏర్పాటు, జనరల్ బాడీ మీటింగ్, జిహెచ్‌ఎంసి బడ్జెట్ ప్రవేశపెట్టడం వంటి అంశాలపైన ప్రభుత్వం వెంటనే >>2

## రేవంత్‌కు సిఎం పదవి

# కెసిఆర్ భిక్షే

### అదానీతో అంటకాగి బిజెపితో కుమ్మక్కైంది ఎవరో ప్రజలకు తెలుసు

### భద్రాచలం ప్రజలను గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటాం

### మాజీ మంత్రి హరీష్‌రావు



**భద్రాచలం, ప్రభాతవార్త :** రేవంత్‌రెడ్డికి సీఎం పదవి కేసీఆర్ పెట్టిన భిక్షేనని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. అటు ఢిల్లీలో, ఇటు గల్లీలో తెలంగాణ రాష్ట్ర సమస్యలపై గొంతెత్తేది బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు. అదానీతో అంటకాగి బీజేపీతో కుమ్మక్కైంది ఎవరో ప్రజలకు తెలుసునని అన్నారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలో ఓ ఫంక్షన్‌హాల్‌లో భద్రాచలం నియోజకవర్గ స్థాయి మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డికి సీఎం పదవి కేసీఆర్ పెట్టిన భిక్ష అని, కేసీఆర్ వల్లనే తెలంగాణ వచ్చిందని అన్నారు. కేసీఆర్ సాధించిన తెలంగాణ రాష్ట్రంలో రేవంత్‌రెడ్డికి సీఎం పదవి వచ్చిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రస్థానంలో పూల బాటలు, ముళ్లబాటలు ఉన్నాయన్నారు. ఉద్యమ సమయంలో కేవలం పది స్థానాలకే పరిమితమైన పార్టీ రాష్ట్ర అవతరణ అనంతరం రెండు పర్యాయాలు అధికారాన్ని చేపట్టిందని తెలిపారు. ఎవరూ అధైర్యపడొద్దని పార్టీ మీకు ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. రాష్ట్రంఅప్పు రూ.3.87లక్షల కోట్లు అయితే7లక్షల కోట్లని సీఎం రేవంత్‌రెడ్డి గ్లోబల్ ప్రచారం >>2

## కాంగ్రెస్‌వి గ్యారంటీలు కావు..

# గారడి మాటలు

### -కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** హిందుత్వం అంటే మతం కాదు, భారతీయుల జీవన విధానం అని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు, అటక్ నుంచి కటక్ వరకు కుల, మత, వర్గాలు, పార్టీలకు అతీతంగా శ్రీరాముడి ప్రాణప్రతిష్ట కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యారని అన్నారు. శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. అంతకుముందు ఆదిలాబాద్ జిల్లాకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు నర్సంపేట నియోజకవర్గం నుంచి రాణాప్రతాప్ ఆధ్వర్యంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో ఫిబ్రవరి, మార్చి నెలలో అనేక రాజకీయ మార్పులకు సంకేతం కానుందన్నారు. పార్టీలో చేరకలు పెరగనున్నాయన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో దేశంలో నూతన చరిత్ర లిఖించబోతుందని, తెలంగాణ ప్రజలు అందులో భాగస్వామ్యం అందిస్తున్నారన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఏ ప్రభుత్వం చేయలేని పనులు పాలన సంస్కరణలు, అనేక రకాల చట్టాలు, భారతీయ ఆధ్యాత్మిక, సంస్కృతిని పునరుద్దరించే కార్యక్రమాలు నరేంద్రమోడినాయకత్వంలో చేపట్టడం జరిగిందన్నారు. దేశంలో ఎక్కడా చూసినా అన్నివర్గాల ప్రజల్లో ఆత్మవిశ్వాసం >>2



'పద్మవిభూషణ్' సాధించిన ప్రముఖ నటుడు చిరంజీవి నివాసానికి వెళ్లి అభినందించిన సిఎం రేవంత్‌రెడ్డి. చిత్రంలో మంత్రి కోమటిరెడ్డి, రామ్‌చరణ్, దిల్‌రాజు తదితరులు

# బిజెపి దిగ్గజం అద్వానీకి 'భారత రత్న'

>> పురస్కారం దక్కడం సంతోషంగా ఉంది. ఆయనతో కలిసి మాట్లాడే అవకాశం రావడం, ఆయన నుంచి నేర్చుకోవడం నా అదృష్టంగా భావిస్తా' అని ప్రధాని మోడీ రాసుకొచ్చారు.

**14 యేళ్లకే ఆర్ఎస్ఎస్‌లోకి..**

అద్వానీ పూర్తి పేరు లాల్‌కృష్ణ అద్వానీ. 1927 నవంబరు 8న అవిభక్త భారత్‌లోని కరాచీ (ప్రస్తుతం పాక్‌లో ఉంది)లో జన్మించారు. అక్కడే సెయింట్ పాట్రిక్స్ హైస్కూల్‌లో పాఠశాల విద్యను అభ్యసించారు. 1941లో తన పద్నాలుగేళ్ల వయసులో ఆయన ఆర్ఎస్ఎస్‌లో చేరారు. 1947లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కరాచీ విభాగం కార్యదర్శిగా విధులు నిర్వర్తించారు. పాక్‌లోని హైదరాబాద్‌లో గల డిజి నేషనల్ కాలేజీలో న్యాయవిద్యను పూర్తి చేశారు. దేశ విభజన తర్వాత ముంబయిలో స్థిరపడిన అద్వానీ.. రాజస్థాన్‌లో సంఘ్ ప్రచారక్‌గా పనిచేశారు. 1957లో ఢిల్లీకి వెళ్లి జన్‌సంఘ్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. 1966లో ఢిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్ మధ్యంతర ఎన్నికల్లో విజయం సాధించారు. 1967లో ఢిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్ అధ్యక్షుడిగా గెలిచారు. 1970-72లో భారతీయ జనసంఘ్ ఢిల్లీ విభాగం అధ్యక్షుడిగా వ్యవహరించారు. ఆర్గనైజర్ అనే పత్రికలో నేషనల్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా పనిచేశారు.

**రాజ్యసభ సభ్యుడిగా పార్లమెంట్‌లోకి..**

1970లో ఢిల్లీనుంచి రాజ్యసభ సభ్యుడిగా తొలిసారి ఎన్నికయ్యారు. 1976లో గుజరాత్ నుంచి రెండోసారి రాజ్యసభకు వెళ్లారు. 1977-80లో జనతాపార్టీ ప్రధానకార్యదర్శి వ్యవహరించారు. ఆ పార్టీ ప్రభుత్వంలో 1977-79 వరకు సమాచార, ప్రసార శాఖ మంత్రిగా పనిచేశారు. 1980లో జనతా పార్టీ ఓటమి పాలైన అనంతరం రాజ్యసభలో కొంతకాలంపాటు ప్రతిపక్ష నాయకుడిగా వ్యవహరించారు.

**భారతీయ జనతా పార్టీని స్థాపించి..**

1980లో అద్వానీ సహా కొంతమంది జనసంఘ్ నేతలు జనతా పార్టీని వీడారు. ఆ తర్వాత వాజ్‌పేయితో కలిసి 1980 ఏప్రిల్ 6న భారతీయ జనతా పార్టీ (బిజెపి)ని స్థాపించారు. 1982లో మధ్యప్రదేశ్ నుంచి మూడోసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు. 1996లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి అతిపెద్ద పార్టీగా అవతరించింది. వాజ్‌పేయి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. కానీ, ఆ ప్రభుత్వం 13 రోజులకే కూలిపోయింది. ఆ తర్వాత 1998లో మిత్రపక్షాలతో కలిసి బిజెపి మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. 1999లో జరిగిన ఎన్నికల్లో గాంధీనగర్ లోక్‌సభ స్థానం నుంచి అద్వానీ గెలిచారు.

**లోక్‌సభలో సుదీర్ఘకాలం ప్రతిపక్ష నేతగా..**

2004 ఎన్నికల్లో బిజెపి ఓటమి పాలవ్వడంతో అద్వానీ ప్రతిపక్ష నేతగా నియమితులయ్యారు. లోక్‌సభలో సుదీర్ఘకాలంపాటు ప్రతిపక్ష నేత పనిచేశారు. 2009 ఎన్నికల్లో బిజెపి ప్రధాని అభ్యర్థిగా పోటీ చేశారు. కానీ, ఆ ఎన్నికల్లో కాషాయ దళం ఓడిపోయింది. 2014లో మరోసారి గాంధీనగర్ నుంచి గెలుపొందిన అద్వానీ.. 2019 నుంచి క్రియాశీల రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉంటున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 04-02-2024, ఆదివారం, శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, పుష్య మాసం, ఉత్తరాయనం హేమంత ఋతువు, బహుళపక్షం నవమి సా.5.50, విశాఖ ఉ.7.20, వ.ఉ.11.25-1.04, దు.సా.4.36-5.22 శ్రావణ కార్తె శుభసమయం లేదు రాహుకాలం-సా.4.30-6.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** కార్యక్రమాలలో స్పష్టత లోపిస్తుంది. ప్రయోజనాలకు ముప్పువాటిల్లదు.

**వృషభం :** జీవిత భాగస్వామి సలహాలను సంప్రదింపులను పాటిస్తారు. రుణాలు తీరుస్తారు.

**మిథునం :** క్రయవిక్రయాలపట్ల ఆసక్తి చూపుతారు. నూతన వస్తు వస్త్రాలను కొనుగోలు చేస్తారు.

**కర్కాటకం :** ఇధనాన్ని ఇచ్చిపుచ్చుకునే విషయంలో జాగ్రతలు పాటించండి.

**సింహం :** ముఖ్యమైన చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితి అనుకూలంగానే ఉంటుంది.

**కన్య :** రాయబారాలు మధ్యవర్తిత్వాలు చోటు చేసుకుంటాయి. సభలు, సమావేశాలు నిర్వహిస్తారు.

**తుల :** ఇంతకాలం మీకు రావలసిన ప్రయోజనాలకు అడ్డుపడుతున్నటు వంటి అధికారికి బదిలీ కలుగుతుంది.

**వృశ్చికం :** దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్నటువంటి సమస్యలపైన దృష్టిని సారిస్తారు.

**ధనుస్సు :** రాజకీయ పరపతి ఉపకరిస్తుంది. వీసా, పాస్‌పోర్ట్ వంటి వ్యవహారాలకు అనుకూలం.

**మకరం :** కీలక స్థానాలలోని వారి నుండి ముఖ్యమైన వాగ్దానాలను తీసుకుంటారు.

**కుంభం :** మీకు ఎదురైన సమస్యలను సమర్ధవంతంగా పరిష్కరించుకోగలుగుతారు.

**మీనం :** ఒక నిర్ణయాన్ని తీసుకునేటప్పుడు ఇతరుల సలహాలను కూడా పరిగణలోనికి తీసుకోవడం చెప్పదగినది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కో౹, హైదరాబాద్

```
SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:03/02/24

DAY - SINGAM SERIES  Dr No:224
1st Prize Rs.100000/- 244872
2nd Prize Rs.7000/- 61830
3rd Prize Rs.3500/-
04140 14315 23073 35290 44272
55825 76106 79560 83210 95978
4th Prize Rs.200/-
2017 2218 2222 3856 5243 6652 6895
7835 8568 8986
5th Prize Rs.100/-
0068 1165 1355 5680 6539 6970 7386
7900 9371 9917
6th Prize Rs.50/-
0136 1810 2706 3924 6278 7192 8500
0174 1828 2725 4077 6368 7221 8559
0284 1891 2909 4114 6409 7227 8569
0291 1919 3033 4360 6510 7230 8634
0301 1928 3107 4640 6651 7307 8780
0310 2124 3127 4656 6668 7365 8828
0535 2127 3263 4804 6700 7501 9335
0832 2252 3335 4906 6707 7788 9368
0929 2294 3344 5069 6724 8012 9536
1017 2318 3437 5382 6727 8066 9952
1312 2319 3619 5797 6875 8169
1409 2398 3648 5874 7007 8264
1567 2449 3832 5990 7014 8333
1688 2539 3886 6102 7186 8359
1774 2702 3897 6155 7188 8422

DAY - KUIL SERIES  Dr No:224
1st Prize Rs.100000/- 347331
2nd Prize Rs.7000/- 86157
3rd Prize Rs.3500/-
00578 09732 11052 25917 29752
39252 46782 61175 77672 79151
4th Prize Rs.200/-
0871 2951 2975 3032 4957 5689 6959
7056 7802 9287
5th Prize Rs.100/-
0150 1595 2085 2559 3651 4595 6442
7397 7530 9470
6th Prize Rs.50/-
0221 2240 3620 4580 5498 6702 8369
0411 2520 3691 4588 5793 6818 8536
1179 2549 3814 4708 5958 6820 8821
1278 2654 4037 4711 5990 6831 8928
1290 2696 4050 4721 6002 6856 8958
1361 2782 4075 4845 6150 6913 9080
1607 2868 4124 4948 6247 7084 9234
1655 3061 4138 5036 6250 7143 9394
1775 3262 4193 5218 6289 7176 9597
1896 3321 4204 5236 6438 7241 9696
1951 3387 4216 5274 6574 7318
2096 3405 4285 5288 6602 7606
2165 3438 4352 5384 6624 7766
2172 3508 4403 5432 6671 8031
2192 3575 4477 5434 6673 8160
```

```
ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:03/02/24

DAY - ROSA SERIES  Dr No:224
1st Prize Rs.100000/- 756131
2nd Prize Rs.7000/- 65067
3rd Prize Rs.3500/-
01806 09338 25376 30316 34572
58213 76950 82807 83623 90571
4th Prize Rs.200/-
0943 2730 2933 4311 4757 5221 6689
8751 9847 9981
5th Prize Rs.100/-
0233 1084 4112 4275 4393 6937 8004
8827 8903 9199
6th Prize Rs.50/-
0173 1700 2595 3817 5014 6876 8663
0201 1719 2619 3856 5722 6886 9054
0266 1831 2798 3879 5749 7141 9313
0523 1899 2831 4011 5767 7327 9347
0558 2082 2862 4094 5819 7430 9387
0578 2091 3153 4097 5898 7569 9461
0722 2107 3250 4143 5950 7580 9648
0892 2181 3276 4211 6020 7739 9687
0916 2187 3283 4283 6115 7948 9770
1075 2191 3400 4513 6277 8233 9990
1106 2200 3443 4523 6288 8314
1181 2212 3510 4534 6528 8525
1453 2231 3676 4544 6740 8530
1454 2260 3752 4593 6773 8547
1692 2297 3761 4807 6795 8606

DAY - DEAR SERIES  Dr No:224
1st Prize Rs.100000/- 628999
2nd Prize Rs.7000/- 56323
3rd Prize Rs.3500/-
03788 17462 18054 45364 46334
50632 53215 78184 81080 93957
4th Prize Rs.200/-
1370 1383 2334 4021 5881 5908 6138
9168 9579 9705
5th Prize Rs.100/-
1223 2183 2737 4348 6915 7314 7995
8715 9592 9631
6th Prize Rs.50/-
0066 1862 3090 3971 5384 6450 8704
0068 1925 3199 4095 5476 6775 8782
0122 1990 3235 4109 5576 7001 8818
0146 2033 3308 4145 5600 7291 8883
0202 2054 3310 4271 5660 7332 8909
0369 2270 3351 4363 5666 7430 8974
0518 2277 3427 4373 5849 7789 9247
0592 2384 3481 4414 5929 7842 9275
0783 2406 3486 4562 5938 7967 9495
0805 2526 3505 4708 5999 7977 9546
0839 2766 3566 4811 6014 7984
0893 2775 3594 4888 6081 8141
0950 2795 3859 5095 6128 8281
1154 2921 3891 5220 6149 8316
1774 2939 3941 5250 6217 8390
```

```
THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:03/02/24

DAY - THANGAM SERIES  Dr No:224
1st Prize Rs.100000/- 174888
2nd Prize Rs.7000/- 97170
3rd Prize Rs.3500/-
07684 09086 39265 42871 46246
51003 51832 77474 84739 97162
4th Prize Rs.200/-
0508 0873 2383 2988 3234 3297 4627
7418 8294 8559
5th Prize Rs.100/-
0175 2071 4964 5593 7313 8004 8239
8381 9013 9694
6th Prize Rs.50/-
0112 2138 3206 4431 6382 7673 8959
0113 2264 3341 4455 6490 7748 9076
0396 2274 3400 4608 6517 7792 9100
0605 2474 3506 4686 6870 7835 9147
0651 2491 3513 4733 7002 7921 9198
0920 2518 3521 4809 7029 8094 9390
0980 2560 3541 4980 7065 8241 9427
1052 2604 3722 4994 7287 8244 9527
1116 2634 3736 5080 7293 8285 9808
1428 2687 3761 5098 7373 8409 9986
1706 2696 3901 5381 7389 8510
1734 2725 4105 5561 7390 8569
1899 2729 4176 5569 7555 8650
1916 2932 4181 5583 7576 8828
1937 3139 4194 5928 7603 8936

DAY - VAIRAM SERIES  Dr No:83
1st Prize Rs.50000/- 479852
2nd Prize Rs.7000/- 74077
3rd Prize Rs.3500/-
02319 11186 22629 31958 42901
47776 53466 79685 82723 93903
4th Prize Rs.200/-
1162 2111 3021 3677 5856 6766 7127
7285 8105 8920
5th Prize Rs.100/-
0464 0699 1394 1678 1743 2361 4636
6716 7800 9394
6th Prize Rs.50/-
0035 1918 3452 4874 6582 7636 8979
0190 1932 3493 4943 6667 7767 9040
0206 2005 3519 5006 6730 7969 9188
0302 2007 3570 5332 6741 8069 9349
0324 2057 3572 5529 6792 8162 9432
0523 2119 3585 5937 6794 8218 9478
0535 2223 3639 5960 6879 8257 9762
0639 2260 3817 6018 6889 8313 9788
0671 2503 4107 6186 6984 8699 9790
0851 2716 4204 6234 7002 8750 9811
1055 2720 4267 6250 7042 8776
1213 3033 4297 6269 7160 8838
1305 3140 4448 6297 7205 8855
1790 3152 4552 6399 7318 8950
1831 3210 4704 6559 7475 8977
```

```
NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:03/02/24

DAY - NALLANERAM SERIES  Dr No:224
1st Prize Rs.50000/- 556179
2nd Prize Rs.7000/- 46512
3rd Prize Rs.3500/-
13212 13541 41375 45886 46409
46844 49097 55435 87093 97056
4th Prize Rs.200/-
0023 0457 0854 3130 6154 6165 7506
7946 8390 8822
5th Prize Rs.100/-
0290 1174 1272 1414 3375 4362 5597
5948 6526 9811
6th Prize Rs.50/-
0001 1841 3005 4624 5615 7009 8925
0505 2172 3256 4675 5646 7035 8953
0560 2221 3278 4721 5671 7082 8965
0691 2228 3281 4755 5844 7182 9143
0706 2232 3395 4823 5861 7217 9392
0894 2285 3476 4857 5985 7319 9655
1148 2318 3618 4878 6078 7563 9686
1225 2330 3659 5006 6093 7666 9802
1277 2423 3824 5090 6358 7860 9852
1505 2442 3830 5273 6389 7941 9865
1560 2503 3860 5307 6559 7979
1740 2549 4170 5315 6613 8264
1747 2772 4246 5320 6928 8588
1777 2809 4482 5423 6936 8669
1831 2984 4504 5522 6959 8840

DAY - MANI SERIES  Dr No:83
1st Prize Rs.50000/- 843530
2nd Prize Rs.7000/- 90287
3rd Prize Rs.3500/-
13225 21741 22445 22583 47346
55272 58081 85754 86719 95567
4th Prize Rs.200/-
0755 3191 3780 3982 4037 5142 6824
6982 9441 9755
5th Prize Rs.100/-
0521 1303 1813 2222 2238 4616 5212
6121 8345 8386
6th Prize Rs.50/-
0252 1768 3296 5304 6997 8328 9190
0258 1784 3650 5418 7063 8354 9407
0279 1824 3704 5430 7152 8412 9520
0575 1898 3729 5511 7276 8709 9579
0713 1904 3755 5636 7463 8713 9601
0716 1949 3892 5848 7552 8736 9695
0753 1994 4062 5866 7723 8750 9705
0793 2058 4186 5987 7799 8796 9813
1098 2059 4195 6017 7916 8850 9854
1235 2178 4510 6072 7939 8926 9968
1369 2312 4518 6704 7945 8987
1627 2548 4675 6735 7988 8993
1637 2615 4753 6857 8004 9022
1665 3025 4857 6939 8227 9044
1708 3100 5002 6976 8314 9093
```

```
KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:03/02/24

DAY - KUMARAN SERIES  Dr No:224
1st Prize Rs.50000/- 125887
2nd Prize Rs.7000/- 45661
3rd Prize Rs.3500/-
06116 14184 17288 24404 44631
61019 66020 71079 75946 90118
4th Prize Rs.200/-
0185 0420 0474 1582 3621 4015 6022
8421 8735 9957
5th Prize Rs.100/-
0055 0788 2268 2485 3054 4146 6001
6473 8499 8800
6th Prize Rs.50/-
0138 1881 3633 4756 6470 7474 8962
0207 2055 3713 4791 6600 7558 9026
0223 2099 3725 4917 6732 7634 9070
0273 2335 3780 4957 6815 7665 9135
0470 2431 3793 5030 6832 7991 9215
0508 2435 3937 5297 6839 8092 9355
0737 2582 4000 5336 6842 8113 9374
0765 2653 4035 5487 7014 8219 9568
0800 2666 4242 5495 7030 8298 9742
1210 2934 4248 5560 7111 8604 9871
1502 2943 4301 5827 7206 8661
1525 3225 4471 6125 7242 8674
1787 3394 4534 6226 7244 8711
1811 3413 4540 6448 7273 8748
1842 3543 4653 6466 7434 8783

DAY - VISHNU SERIES  Dr No:224
1st Prize Rs.50000/- 934633
2nd Prize Rs.7000/- 57343
3rd Prize Rs.3500/-
10840 20441 46524 53902 63936
80104 85183 87375 88610 94766
4th Prize Rs.200/-
1278 1776 2974 5203 6378 7165 7742
8240 8688 9449
5th Prize Rs.100/-
0200 0339 0844 2710 2733 2996 3320
3873 6975 7662
6th Prize Rs.50/-
0153 1717 3271 4763 6716 8241 9366
0262 1891 3457 4831 6744 8257 9440
0494 1895 3548 4960 7189 8286 9476
0686 1924 3731 4973 7224 8553 9552
0880 2123 3752 5344 7231 8614 9607
0941 2126 4046 5349 7403 8632 9720
0944 2364 4054 5444 7408 8762 9734
1028 2404 4145 5520 7434 8927 9892
1061 2677 4207 5781 7607 8997 9924
1452 2871 4227 5909 7690 9008 9937
1468 3007 4477 6299 7990 9051
1493 3013 4546 6418 8112 9139
1517 3032 4568 6591 8163 9200
1577 3093 4578 6592 8169 9264
1664 3205 4676 6601 8179 9362
```

```
SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:03/02/24

SWARNALAXMI SERIES  Dr No:224
1st Prize Rs.50000/- 169624
2nd Prize Rs.7000/- 25541
3rd Prize Rs.3500/-
14739 25430 36585 47167 58106
58832 69133 71382 82558 93371
4th Prize Rs.200/-
1065 1570 2452 2489 2655 3543 4105
4706 7547 8406
5th Prize Rs.100/-
0515 2079 2229 3825 5516 5583 6212
7979 8528 9108
6th Prize Rs.50/-
0025 1473 2321 4070 5802 7021 8558
0353 1491 2567 4090 5864 7089 8825
0424 1546 2687 4120 5908 7221 8867
0468 1628 2719 4231 5935 7349 9125
0543 1688 2945 4404 6047 7501 9390
0634 1714 3093 4431 6101 7539 9411
0832 1801 3179 4462 6222 7626 9448
0839 1891 3412 4577 6248 7650 9539
0903 1906 3506 4662 6301 7721 9610
0909 1959 3592 4806 6418 7893 9843
1013 1969 3600 4840 6747 8207
1016 2040 3641 5125 6851 8210
1137 2073 3833 5231 6877 8213
1347 2130 3955 5440 6887 8342
1472 2154 4030 5524 6939 8456

DAY - LION SERIES  Dr No:83
1st Prize Rs.50000/- 357918
2nd Prize Rs.7000/- 81256
3rd Prize Rs.3500/-
13944 24905 35868 46739 57233
68368 68954 79976 81805 92520
4th Prize Rs.200/-
1835 2606 2663 2702 3695 3909 3986
4534 7266 8621
5th Prize Rs.100/-
0273 2009 2023 2061 3785 5700 7264
8526 8656 9839
6th Prize Rs.50/-
0033 1903 3190 4019 6221 7436 9263
0096 1917 3304 4086 6295 7454 9329
0099 1983 3436 4535 6390 7464 9470
0141 2263 3437 4546 6394 7574 9578
0341 2273 3458 4716 6472 7637 9609
0579 2488 3488 4819 6670 7653 9657
0673 2510 3673 4923 6709 7663 9942
0815 2608 3697 4944 6821 7679 9947
1175 2641 3760 5154 6967 7725 9971
1247 2700 3761 5177 7032 7951 9977
1307 2711 3898 5326 7091 8134
1588 2880 3929 5604 7171 8154
1613 3007 3985 5900 7232 8333
1677 3076 3994 6017 7278 8896
1889 3087 4011 6115 7435 9108
```

## నా ఆశయాలు, సిద్ధాంతాలకు
# దక్కిన గౌరవమిది: ఎల్‌కె అద్వానీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** దేశ అత్యున్నత పురస్కారం భారతరత్నతో కేంద్రం తనను గౌరవించడంపై రాజకీయ కురువృద్ధుడు, బిజెపి అగ్రనేత ఎల్‌కె అద్వానీ స్పందించారు. ఇది తన ఆశయాలు, సిద్ధాంతాలకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు చెప్పారు. ఈ భారతరత్న పురస్కారాన్ని అత్యంత వినయం, కృతజతతో స్వీకరిస్తున్నాను. ఇది కేవలం నాకు మాత్రమే దక్కిన గౌరవం కాదు. జీవితాంతం సేవ చేయడానికి నేను నమ్ముకున్న సిద్ధాంతాలు, ఆశయాలకు దక్కిన గౌరవం అని అద్వానీ పేర్కొన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోడీకి ఆయన కృతజ'తలు తెలిపారు. ఈ శుభ సమయంలో వెన్నుదన్నుగా నిలిచిన కుటుంబ సభ్యులు, ఈ లోకం విడిచి వెళ్లిపోయిన భార్య కమలను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్న ఆయన వాళ్ల సహకారంతోనే ప్రజలకు సేవ చేయగలిగానని చెప్పారు. వాళ్లే తన బలమని అన్నారు. 14 ఏళ్లలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌లో వాలంటీర్‌గా చేరినప్పటి నుంచి స్వలాభం కోసం ఏనాడూ ఆలోచించలేదని, నిస్వార్థంగా దేశం కోసమే అంకితభావంతో పనిచేశానన్నారు. ఈ సందర్భంగా భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి, పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయతో కలిసి పనిచేసిన రోజులను ఆయన నెమరువేసుకున్నారు. తనకు ఇంతటి గౌరవం లభించడంలో కీలక పాత్ర పోషించిన పార్టీ నాయకులు, సంఘ్ కార్యకర్తలకు ఆయన కృతజ'తలు తెలిపారు. ఎల్‌కె అద్వానీని భారతరత్నతో గౌరవిస్తున్నట్లు శనివారం ఉదయం ప్రధాని మోడీ ఎక్స్ వేదికగా వెల్లడించిన సంగతి తెలిసిందే.

## భారత్‌ను ఒకే కుటుంబం..
# ఒకే పార్టీ నుంచి విముక్తిచేసిన అద్వానీ

**సంబల్‌పూర్,ఫిబ్రవరి 3:** దేశాన్ని ఒకే పార్టీ, ఒకే కుటుంబం హస్తాలనుంచి విముక్తిచేసిన మహనీయుడు లాల్‌కృష్ణ అధ్వాని అని, ఆయనకు భారతరత్న పురస్కారం ఆయన చేసిన సేవలకు గుర్తుగా ఇచ్చే పురస్కారం అని ప్రధానిమోడీ అన్నారు. ఒడిశాలోని సంబల్‌పూర్‌లో 70వేల కోట్ల విలువైన అభివృద్ధిప్రాజెక్టులుప్రారంభించిన ఆయన మాట్లాడుతూ ఇద్దరు ఎంపిలతో ప్రారంభం అయిన ఒక పార్టీ ఇపుడు దేశం దాటి నరపపంచంలోనే అతిపెద్ద పార్టీగా నిలిపేందుకు కృషిచేసిన మహనీయుడికి ఇచ్చిన గౌరవమని పేర్కొన్నారు. శనివారం రాజకీయ భీష్ముడు కురువృద్ధుడు లాల్‌కృష్ణ అధ్వానికి భారతరత్న పురస్కారం ప్రకటించిన వెంటనే ఆయనకు ఫోన్‌చేసి అభినందించిన మోడీ ఒడిశా సభలో మాట్లాడారు. ఒకప్పుడు బిజెపిని ప్రత్యర్థులు అంటరాని పార్టీగా భావించేవారని అటల్‌బిహారీ వాజ్‌పేయి, అద్వానిలు వారి జీవితాలనే పార్టీకి అంకితంచేసారని, ఈ తరహా దుష్ప్రచారాన్ని కండిచి పార్టీని దేశంలోనే అత్యున్నత చోదకశక్తిగా మలచడంలో నిర్విరామకృషిచేసారన్నారు. వంశపారంపర్య వ్యవస్థ, కుటుంబ పాలన, ఒకే పార్టీ హస్తాలనుంచి దేశాన్ని విముక్తిచేయడంలో ఎల్‌కె అద్వాని విశేష కృషిచేసారని, భారత ప్రజాస్వామ్య వ్యవస్థను మరింతఉన్నతంగా తీరినచదిద్దారని, జాతీయతాభావాన్ని దేశప్రజలందరిలోనూ పెంపొందించారని కొనియాడారు.

# కాంగ్రెస్ గూటికి 'గ్రేటర్' మేయర్?

>> ప్రభుత్వపరమైన చర్యలు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి కోరారు. ప్రత్యేకంగా పురపాలక శాఖ మంత్రి లేకపోవడం, ఆశాఖకు బాధ్యతలు నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ విషయంలో మరింత చొరవ చూపాలని మేయర్ కోరారు. రాష్ట్రానికి అత్యంత కీలమైన ఆర్థిక ఇంజన్ హైదరాబాద్ నగరం పరిపాలనకు ఎన్నికల కోడ్ వల్ల కొన్ని ఇబ్బందులు ఏర్పాడ్డాయని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వచ్చారు. నవంబరులో అములులోకి వచ్చిన ఎన్నికల నియమావళి జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీకి అడ్డంకిగా మారిందన్నారు. దీంతో పాటు ఆగస్టులో జరగాల్సిన జిహెచ్ఎంసి జనరల్ బాడీ సమావేశం ఇప్పటి వరకు పెండింగ్ ఉందన్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాటు చేయాలని జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్‌కు పలుసార్లు ఆదేశాలు జారీ చేశామని, అయితే ఈ అంశంలో ప్రభుత్వం సూచనల కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపారన్నారు. ఈ అంశంలో కలుగజేసుకుని వెంటనే జిహెచ్ఎంసి పరిపాలన సజావుగా సాగడంతో పాటు రాష్ట్ర రాజధానికి అత్యంత కీలకమైన జిహెచ్ఎంసి బడ్జెట్ ప్రవేశపెట్టడానికి మార్గం సుగమం అయ్యేలా జనరల్ బాడీ సమావేశాన్ని నేరుగా నిర్వహించేలా జిహెచ్ఎంసి కమిషనర్‌కు ఆదేజాలు జారీ చేయాలని మేయర్ కోరారు.

# కాంగ్రెస్‌వి గ్యారంటీలు కావు.. గారడి మాటలు

>> కనబడుతోందన్నారు. భారతదేశంలో ఎక్కడ చూసినా అన్ని వర్గాల ప్రజల్లో ఆత్మ విశ్వాసం కనపడుతోందన్నారు. భారతదేశం అంటే నేడు ప్రపంచమంతా గౌరవభావంతో చూస్తున్నారన్నారు. కాంగ్రెస్ పాలనలో రూ.12లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డారన్నారు. నరేంద్రమోడి నాయకత్వంలో భారతదేశం సంక్షేమం, అభివృద్ధిలో ముందుకు వెళ్తోందన్నారు. వ్యవసాయ రంగం పురోగతి సాధించిందని, రైతులకు వేల కోట్ల సబ్సిడీ రుణాలతో ఆర్థిక సహకారం అందిస్తోందన్నారు. వచ్చే 25 సంవత్సరాలు భారతదేశానికి అమృత కాలం అన్నారు. ప్రధాని మోడి యువశక్తిని కేంద్రీకరించి, వారి మేధో శక్తితో భారత్‌ను పేదరికం లేని, నిరుద్యోగం లేని దేశంగా మౌలిక వసతులు కలిగిన దేశంగా తీర్చిదిద్దేలా విశ్వగురు స్థానంలో భారతదేశాన్ని నిలిపే లక్ష్యంతో ముందుకెళ్తున్నారన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో పనిచేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీవి గ్యారెంటీలు కావు, గారడి మాటలు అన్నారు. దేశాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లే శక్తి కేవలం ఒక్క నరేంద్రమోడికి మాత్రమే ఉందన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్ ఒక్క సీటు గెలిచినా, ఓడినా వచ్చే లాభం లేదు, నష్టం లేదన్నారు. తెలంగాణంలో విద్యావంతులు, రైతులు, రైతు కూలీలు, యువత ఏకమైన నరేంద్రమోడి నాయకత్వాన్ని బలపరిచి ఆశీర్వదించాలని అన్నారు.



శనివారం న్యూఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో భేటీ అయిన గవర్నర్ తమిళిసై

# 'ఓటాన్'కే మొగ్గు!

>> జరపనున్నారు. 10న ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. 11న సెలవును ఇవ్వనున్నట్లు సమాచారం. 12వ తేదీ నుంచి నాలుగు లేదా ఐదు రోజుల పాటు సమావేశాలు జరగనున్నట్లు సమాచారం. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ కావడంతో బడ్జెట్ పద్దులపై చర్చలు జరిగే అవకాశం లేదు. అసెంబ్లీ సమావేశాల్లో బడ్జెట్ ఆమోదంతో పాటు ద్రవ్య వినిమయ బిల్లు అమోదం తెలుపుతారు. కుల గణనకు వీలుగా బిల్లు, జిల్లాల పునర్విభజన బిల్లుతోపాటు పలు ఆర్డినెన్‌లకు అవకాశం ఉంది. ఆదివారం క్యాబినెట్ సమావేశమై ఓటాన్ అక్కౌంట్ బడ్జెట్‌కు ఆమోదంతోపాటు కులగణనకు ఆమోదం తెలపనుంది. సామాజిక, ఆర్థిక, విద్య, కుల సర్వే పేరుతో నిర్వహించాలని భావిస్తున్న ఈ గణనకు మంత్రిమండలి ఆమోదం తప్పనిసరి. ఆ తర్వాత అసెంబ్లీలో ప్రకటన చేయనున్నారు. ఈ సర్వేకు కమిటీ ఏర్పాటు, విధివిధానాలపై క్యాబినెట్‌లో చర్చించనున్నారు. తద్వారా బీసీల రిజర్వేషన్లు 23నుంచి 42 శాతం పెంచేలా ప్రభుత్వం కార్యాచరణ చేయనుంది. పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ ఈనెల 9వ తేదీ తర్వాత ఎప్పుడైనా విడుదల కావొచ్చన్న ఊహాగానాల నేపథ్యంలో త్వరగా బడ్జెట్ సమావేశాలను ముగించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలోనే ఈ సమావేశాల్లో రెండు గ్యారెంటీలపై కీలక ప్రకటనతోపాటు కులగణన బిల్లుకు ఆమోదం తెలపనున్నది. కుల గణనకు చట్టబద్ధత కల్పించే అంశంపై క్యాబినెట్ కీలక నిర్ణయం తీసుకోనున్నది. ముసాయిదా బిల్లును బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో రూపొందించినట్లు సమాచారం. కులుగణనకు వీలుగా షెడ్యూల్‌ను కూడా క్యాబినెట్‌లో ఖరారు చేసి వ్యయంపై కూడా నిర్ణయం తీసుకోనున్నారు. కేబినెట్ భేటీ సమయంలో అందరు స్పెషల్ సెక్రటరీలు, ప్రిన్సిపల్ సెక్రటరీలు, ప్రభుత్వ కార్యదర్శులు అందుబాటులో ఉండాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు.

**రేవంత్‌తో మాంటెక్ సింగ్ అహ్లూవాలియా భేటీ**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ప్రముఖ ఆర్థికవేత్త,ప్రణాళికా సంఘం మాజీ ఉపాధ్యక్షుడు మాంటెక్ సింగ్ అహ్లువాలియా డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో భేటీ అయ్యారు. శనివారం జరిగిన ఈ భేటీలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి కేంద్ర,రాష్ట్ర ఆర్థిక స్థితిగతులు,గడిచిన పదేండ్లలో భారీగా పెరిగిన అప్పులు. వాటి ప్రభావం,కాంగ్రెస్ హయాంలో దేశంలో అనుసరించిన ఆర్థిక సంస్కరణలు. వివిధ అంశాలపై ఈ సందర్భంగా చర్చించారు.

# రాజయ్య గుడ్‌బై

>> ఇప్పుడు పార్టీ వీడారు. వరంగల్ లోక్‌సభ స్థానం నుంచి పోటీకి అవకాశం ఇవ్వాలని ఇటీవల బీఆర్ఎస్ పార్టీ అధిష్ఠానాన్ని కోరారు. అయితే అటువైపు నుంచి సానుకూల స్పందన రాకపోవడంతో పార్టీ వీడాలని నిర్ణయించుకున్నారు. పార్టీకి ఎంతో సేవ చేసినా గుర్తింపు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు ఈనెల 10వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే ఆయన మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. దీంతో ఉమ్మడి వరంగల్ జిల్లా మరికొంత మంది ముఖ్య నేతలు కాంగ్రెస్ వైపు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఒటమి చెంది..జిల్లా పార్టీ జిలా అధ్యక్షుడిగా పని చేస్తున్న నేత కాంగ్రెస్ ఎంపీ సీటు ఆశిస్తున్నారు. ఆ దిశగా తమ గాడ్‌పాదర్లతో ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. గ్రీన్ సిగ్నల్ వస్తే జంప్ చేసేందుకు సిద్ధంగా ఉన్నాడని తెలుస్తోంది.

**మళ్లీ ఎదురుదెబ్బ తప్పదా ?**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ లోక్‌సభ ఎన్నికలు అగ్ని పరీక్షగా మారాయి. అసెంబ్లీ ఎన్నికల తరహాలోనే మరోసారి ఎదురుదెబ్బ తప్పదనే అభిప్రాయాలు ఆ పార్టీ నేతల నుంచి వ్యక్తమవుతున్నాయి. పదేళ్లగా ఆడిందే ఆటగా ఉన్నా.. ఇప్పుడు మాత్రం పలువురు ముఖ్యనేతలు ధిక్కార స్వరం వినిపిస్తున్నారు. అలాగే జిల్లా, నియోజరవర్గాల స్థాయిలో లీడర్లు, కేడర్ మధ్య భిన్నభిప్రాయాలు, ఘర్షణలు ఉన్నాయంటూ రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకునే నాథుడు లేరని మఖ్యనాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్టీ ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆ నేతలు పార్టీ వీడేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. అయితే ఇప్పుడు వారు పార్టీ వీడకుండా రాష్ట్ర నాయకత్వం ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.

# భట్టి సతీమణి దరఖాస్తు

>> చేసుకున్నారు. గాంధీభవన్‌లో కార్ల ర్యాలీతో బిజీబిజీగా సందడి నెలకొంది. తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టీ విక్రమార్క జీవిత సహచరి మల్లు నందిని ఖమ్మం నుంచి గాంధీభవన్ వరకు ఐదువందల కార్లతో ప్రదర్శనగా వచ్చి టికెట్టుకోసం దరఖాస్తుచేశారు. సోనియాగాంధీ,ప్రియాంక గాంధీ ఖమ్మం జిల్లా నుంచిపోటీ చేయాలని భారీ మెజార్టీతో గెలిపిస్తామని ఆమె అన్నారు. ఒక వేళ వారు పోటీ చేయని పక్షంలో నాకు అవకాశం ఇస్తే రాహుల్ ప్రధానమంత్రి కావడంకోసం నా గెలుపును అంకితం చేస్తానని ఆమె అన్నారు. పెద్దపల్లి నుంచి గడ్డం వంశీ వివేక్‌వెంకటస్వామి దరఖాస్తు చేసుకున్నారు. ఎంతో మందికి ఉపాధికల్పించానని పెద్దపల్లి ఎంపిగా నేను రాజకీయాలకు వచ్చి అనేక లక్షల మందికి ఉపాధి కల్పిస్తానని ఆశాభావం వ్యకంచేశారు. కరీంనగర్ లోకసభ స్థానం కోసం కటకం మృత్యుంజయం,మెదక్ స్థానం కోసం టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్‌రావు, వరంగల్ స్థానం నుంచి పిడమర్తి రవి, భువనగిరి స్థానం కోసం బండి సుధాకర్‌గౌడ్,ఖమ్మం స్థానం కోసం కుసుమకుమార్ దరఖాస్తుచేసుకున్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి తెలంగాణ ట్రైబెల్ వెల్ఫేర్ టీచర్ ఫెడరేషన్ ఇ.లక్ష్మీనాయక్ దరఖాస్తు చేసుకున్నారు. సికిందరాబాద్ స్థానం నుంచి కోదండరెడ్డి దరఖాస్తుచేసుకున్నారు.

# 'ధరణి'పై త్వరలో నివేదిక

>> రక్షణకు దేవాదాయ శాఖ తీసుకుంటున్న చర్యలు ఏమిటీ? దేవాదాయ భూముల రక్షణకు రిజిస్ట్రేషన్, రెవెన్యూ శాఖ తీసుకుంటున్న చర్యలు.ధరణి పోర్టల్‌లో దేవాలయ భూములకు సంబంధించి నెలకొన్న సమస్యలపై చర్చించారు.

# కెసిఆర్ భిక్షే

>> చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు పూర్తి కాకుండానే 14వేల కోట్లు అప్పులు చేశారని ఆరోపించారు. కారుకు కేవలం స్పీడ్ బ్రేకర్ అడ్డం వచ్చిందని, రెట్టింపు ఉత్సాహంతో మళ్ళీ వస్తుందని, భవిష్యత్తు మనదేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ముందుంది ముసళ్ళ పండుగ అని ఉద్ఘాటించారు. పార్టీ అధినేత కేసిఆర్ వెనకడుగు వేసే నాయకుడు కాదని, 60 ఏండ్ల రాష్ట్ర సాధన కలను నెరవేర్చారని తెలిపారు. పోరాటం ఆయనకు కొత్తేమీ కాదని అన్నారు. అధికారంలో ఉండడం కన్నా .. ప్రతిపక్షంలో ఉండి పోరాడిన అనుభవమే కేసీఆర్‌కు ఎక్కువ అని పేర్కొన్నారు. బీజేపీ పార్టీని ఎదుర్కొనే సత్తా ఒక్క బీఆర్ఎస్ పార్టీకే ఉందని, తెలంగాణ రాష్ట్ర సుభిక్షం కోసం పాటుపడే పార్టీ ఒక్క బీఆర్ఎస్ పార్టీనే అని, కావున రానున్న పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాగా భద్రాచలం ప్రజలకు శిరస్సు వంచి ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. కాంగ్రెస్, కమ్యూనిస్టుల కంచుకోట భద్రాచలం అని, భద్రాచలంలో బీఆర్ఎస్ జెండా ఎగరడం అసాధ్యం అని, అన్ని సర్వేలు భద్రాచలంలో మళ్ళీ కాంగ్రెస్ గెలుస్తుందని చెప్పారు.. కానీ అందుకు భిన్నంగా భద్రాచలంలో బీఆర్ఎస్ జెండా ఎగురవేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీకి ప్రాణం పోశారన్నారు.

# ఆన్‌లైన్ ఉద్యోగాల పేరిట భారీ మోసం

## ఫేక్ లీగల్ నోటీసులు పంపి బెదరింపులు

## నలుగురు నిందితుల అరెస్ట్

హైదరాబాద్ (గచ్చిబౌలి), ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: డేటా ఎంట్రీ పేరుతో ఉద్యోగాల ప్రకట నలు ఇచ్చి, ఆశతో ఉద్యోగాల్లో చేరిన వారిని నిలువునా ముంచుతోంది ఓ ముఠా. చేసిన పని సక్రమంగా లేదంటూ నకిలీ లీగల్ నోటీసులు పంపి వేధించి, భారీ ఎత్తున డబ్బు గుంజుతున్నారు. ఇదే తరహాలో దేశ వ్యాప్తంగా మొత్తం 358 సైబర్ క్రైమ్ నేరాలకు పాల్పడిన ముఠాను సైబరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. రాష్ట్రంలో 28 మోసాలకు పాల్పడిన ముఠా వివరాలిలా ఉన్నాయి. గుజరాత్ రాష్ట్రం సూరత్‌లోని దిండోలికి చెందిన రాహుల్‌అశోక్ భాయ్(25) గతంలో ఓ కాల్‌సెంటర్‌లో టెలికాలర్‌గా పనిచేసేవాడు. దాని యజమాని నితీష్‌ను అక్కడి పోలీసులు అరెస్టు చేయడంతో కాల్ సెంటర్ మూతపడింది. రాహుల్ అశోక్‌భాయ్ నిరుద్యోగులను మోసంచేసి సులభంగా డబ్బు సంపాదించాలని పథకం వేశాడు. తన గ్రామానికే చెందిన సాగర్ పాటిల్(24), కల్పేష్ థోరట్(26), నీలేష్ పాటిల్(24)తో కలిసి ఓ ముఠాను ఏర్పాటు చేసి ఉద్యోగాల కోసం ఆన్‌లైన్ పోర్టల్స్‌లో వెతుకుతున్న వారి వివరాలు రాహుల్ సేకరించి రిక్రూట్‌మెంట్ చేస్తాడు.

సాగర్ పాటిల్ ఉద్యోగంలో చేరినవారికి ఫోన్లు చేయడం, కల్పేష్, నీలేష్ ఈ ముఠాలో బ్యాంకు అకౌంట్స్ సప్లయ్ చేయడం చేయసాగారు. ఆన్‌లైన్‌లో ఆసక్తి చూపించిన వారికి రాహుల్ ఫ్లోరా సొల్యూషన్ నుండి పార్ట్ టైం డేటాఎంట్రీ పేరుతో ఉద్యోగం కల్పించి లాగిన్ ఐడి, పాస్‌వర్డ్ ఇచ్చి డేటా ఎంట్రీ వర్క్ ఇస్తాడు. ఉద్యోగంలో చేరి రాహుల్ వచ్చిన వర్క్ చేసి సబ్మిట్ చేస్తారో వారిని పని సరిగ్గా చేయలేదని బయపెడుతారు. దీంతో లాగవుట్ అయిన వారిని కంపెనీ నిబంధనలు ఉల్లంఘించారని ఫేక్ లీగల్ నోటీసులు పంపి వేదించసాగారు. లీగల్ నోటీసులు అందుకున్న వారిని బెదరించి వివిధ చార్జీల పేరుతో పెద్దమొత్తంలో డబ్బు వసూళు చేస్తారు. ఇప్పటివరకు 25 రాష్ట్రాలు, 2 కేంద్రపాలిత ప్రాంతాల్లో ఉన్న బాదితులను చీటింగ్ చేశారు.

**నగర యువతి వద్ద నుంచి 6.17 లక్షలు వసూలు చేసిన ముఠా**

సైబరాబాద్ పరిధిలో నివాసం ఉండే ఓ యువతి ఆన్‌లైన్‌లో ఈ ముఠా ఇచ్చిన జాబ్ నోటిఫికేషన్‌ను చూసి ఉద్యోగంలో చేరింది. ఫ్లోరా సొల్యూషన్ సంస్థలో క్యాప్చా టైపింగ్ వర్క్ పేరుతో యువతికి ఉద్యోగం ఇచ్చారు. కంపెనీ తరపున లాగిన్ ఐడి, పాస్‌వర్డ్‌ను కేటాయించి, వర్క్ అసైన్ చేశారు. సంస్థ నుంచి ఇచ్చిన వర్క్ పూర్తి చేసిన యువతి కంపెనీ వెస్‌సైట్‌లో సబ్మిట్ చేసింది. అనంతరం ఫ్లోరా సంస్థ ప్రతినిధి సంప్రదించి మీరు సరైన పద్దతిలో వర్క్ చేయలేదని చెప్పడంతో యువతి లాగవుట్ అయ్యింది. దీంతో మరోమారు కంపెనీ ప్రతినిధులు యువతిని సంప్రదించి మీరు సంస్థ నిబంధనలు ఉల్లంఘించారంటూ ఓ నకిలీ లీగల్ నోటీసు పంపి బెదరించారు. దీంతో ఆ యువతి రూ.6.17లక్షలను చెల్లించింది. మరింత డబ్బు కోసం ఈ ముఠా యువతిని వేధిస్తుండడంతో యువతి సైబర్‌క్రైమ్ పోలీసులను ఆశ్రయించింది. దీంతో కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టిన పోలీసులు నలుగురు నిందితులను అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి 6సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్, 5డెబిట్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు.

# ఆరె కులాన్ని ఒబిసిలో చేర్చడానికి కృషి

## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

## వారు తీవ్రంగా నష్టపోతున్నారు: ఎంపి లక్ష్మణ్



మాట్లాడుతున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, చిత్రంలో మాజీమంత్రి ఇటల తదితరులు

హైదరాబాద్ (నాచారం), ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: ఆరె కులాన్ని ఓబీసీలో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టుపల్లి శివాజీ ఆద్వర్యంలో శనివారం నాచారంలోని ఓ ఫంక్షన్ హాల్లో ఓబీసీ సాధన సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఓబీసీ జాతీయ అధ్యక్షుడు డా.లక్ష్మణ్, బిజెపి కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆరె కులాన్ని ఓబీసీలో చేర్చడానికి సానుకూలంగా ఉందన్నారు.

కేంద్రంలో ఎంతో మంది ఓబీసీ మంత్రులు ఉన్నారని స్వాతంత్రం వచ్చిన తరువాత ఇంత మంది ఓబీసీ మంత్రులు ఉండట గర్వకారణ మన్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి ఆరెకుల రాష్ట్ర నాయకులు ఓబీసీ కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తు న్నారని తర్వలో వారి కళ నెరవేర బోతుం దనే ఆశాభా వాన్ని వ్యక్త పరిచారు. ఈ విషయంలో ఇప్పటికే కేంద్రానికి నివేదికను ఆరె కులస్థులు ఇవ్వడం జరిగింద ాన్నారు. ఓబీ సీ మోర్చ జాతీయ అధ్యక్షుడు, ఎంపీ డా.కె.లక్ష్మణ్ మాట్ల ాడుతూ ఆరె కులం వెనుకబడి ఉందని, వీరికి న్యాయంగా ఓబీసీ ఇవ్వవలసిన ఆవ శ్యకత ఉందన్నారు. ఓబీసీ ఇవ్వకపోవడానికి ప్రభుత్వాలే కారణమన్నారు. ఓబీసీ ఇచ్చేందుకు నావంతు కృషి చేస్తానని చెప్పారు.

మాజీ మంత్రి ఇటల రాజేందర్ మాట్లాడుతూ ఆరె కులస్థులకు వంద శాతం ఓబీసీ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఆరె కులస్థులకు ఓబీసీ ఇస్తుందనే నమ్మకం ఉందన్నారు. ఆరె సంఘం నాయకులు కమిట్మెంట్‌తో పనిచేయాలని ఓబీసీ కోసం కష్టపడాలని సూచించారు. కార్యక్రమంలో శాసన సభ్యులు రామారావు పటేల్, ఓబీసీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్, ఆరె సంక్షేమ సఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, నాగుర్ల వెంకటేశ్వర్లు, మాజీ చైర్మన్ భాస్కర్, ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ జెండా రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# జార్ఖండ్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు బిజెపి కుట్ర

## ఎఐసిసి నేత, ఎంపి రాహుల్‌గాంధీ



గోడ్డా(జార్ఖండ్), ఫిబ్రవరి 3: ప్రజాస్వామ్య బద్ధంగా ఏర్పడిన జార్ఖండ్‌ప్రభుత్వాన్ని కూలదోసి హస్తగతం చేసుకోవాలని బిజెపి కుట్రలుచేసిందని ఎఐసిసి నాయకుడు జోడో యాత్ర నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ప్రజలిచ్చిన తీర్పునకు కట్టుబడి కాంగ్రెస్ పార్టీ జార్ఖండ్ రాష్ట్రాన్ని పరిరక్షించే బాధ్యత తీసుకుందని అన్నారు. గోడ్డాజిల్లాలో భారత్‌జోడోన్యాయ్‌యాత్ర సందర్భంగా అక్కడకు వచ్చిన ప్రజలనుద్దేశించి మాట్లాడిన రాహుల్ జెఎంఎంతో ఉన్న సంకీర్ణ ప్రభుత్వాన్ని కాపాడతామని బిజెపి సిద్ధాంతాలను ఎప్పటికీ వ్యతిరేకిస్తామని పేర్కొన్నారు. దేవఘర్‌కు చేరుకున్న రాహుల్ బాబా బైద్యనాథ్‌ధామ్‌లో ప్రార్థనలు నిర్వహించి మరో ర్యాలీని నిర్వహించారు. జనవరి 14వతేదీ ప్రారంభించిన ఈ జోడో న్యాయ్‌యాత్ర బెంగాల్ మీదుగా పాకూర్ జిల్లాలోనికి నరపవేశించింది. పాకూర్‌లోని లిట్టిపారాలో రాత్రి బసచేసిన రాహుల్ గోడ్డా జిల్లాలోని సర్కందా చౌక్‌నుంచి ప్రారంభించారు. అక్కడినుంచి యాత్ర బయలు దేరి ధన్‌బాద్‌కు చేరుకుంది. తుండిబ్లాక్‌లోని హాల్కాటలో మళ్లీరాత్రి బసచేసి మరుసటిరోజు ఉదయమే మళ్లీ ప్రారంభం అవుతుందని కాంగ్రెస్‌ప్రతినిధి రాకేష్ సిన్హా తెలిపారు. జోడో న్యాయ్‌యాత్ర 804 కిలోమీటర్లు ప్రయాణించి 13 జిల్లాలమీదుగా రాష్ట్రంలో ఎనిమిది రోజులుపాటు కొనసాగిస్తుంది. మార్చి 21వ తేదీ ముంబయిచేరికతో ఈ యాత్ర ముగుస్తుంది.

# కేజ్రీవాల్ గైర్హాజరీపై కోర్టును ఆశ్రయించిన ఇడి

హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: లిక్కర్ స్కాంలో తమ నోటీసులకు స్పందించని ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌పై చర్యలకు ఎన్‌ఫోర్స్ మెంట్ డైరక్టరేట్ (ఈడీ) అధికారులు శనివారం నాడు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు ఈడీ అధికారులు రౌస్ అవెన్యూ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. లిక్కర్ స్కాంలో ఆప్ పాత్రతో పాటు కేజ్రీవాల్ పాత్రపై విచార ణ చేసేందుకు ఆయనను విచారిం చేందుకు ఐదుసార్లు ప్రయత్నించినా ఆయన స్పందించ లేదని ఈడీ తన పిటిషన్‌లో వెల్లడించింది. కాగా ఈడీ పిటిషన్‌పై వచ్చే బుధవారం నాడు రౌస్ అవెన్యూ కోర్టు విచారించనుంది. మరోవైపు కేజ్రీ వాల్ ఐదవసారి కూడా విచారణకు రాకపోవడంతో ఆయనను ఈడీ అరెస్టు చేస్తుందని ఢిల్లీలో వార్తలు చక్కర్లు కొట్టాయి. ఝూర్కండ్ మాజీ సిఎం హేమంత్ సొరై తరహాల్లో కేజ్రీవాల్‌ను కూడా అరెస్టు చేయనుందని వార్తలు హల్‌చల్ చేసి నా ఇప్పటి వరకు అలాంటిది జరగలేదు. ఇదే సమయంలో ఈడీ అధికారులు కేజ్రీవాల్‌పై రౌస్ అవెన్యూ కోర్టులో పిటిషన్ దాఖలు చేయడం సంచలనం రేపింది.

# పబ్లిసిటీ ఫుల్, ఎలక్ట్రిసిటీ నిల్

## మీడియా ప్రచారంపై విద్యుత్ చర్యలు

హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త : తమ సంస్థపై సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని కట్టడి చేసేందుకు తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు చర్యలు చేపట్టాయి. తమ ప్రాంతంలో కరెంట్ లేదని, విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదంటూ కొందరు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. పబ్లిసిటీ ఫుల్, ఎలక్ట్రిసిటీ నిల్, కరెంట్ లేక లిఫ్ట్ అవుట్ ఆఫ్ ఆర్డర్ తదితర హెడ్డింగ్‌లతో విద్యుత్ సంస్థల పనితీరుపై పోస్టులు పోస్టులు పెడుతున్నారు.

## దేశంలోనే మెరుగైన రెవెన్యూ విధానం

# రూపకల్పనకు కసరత్తు

## కేరళ రెవెన్యూ మంత్రి రాజన్‌తో మంత్రి పొంగులేటి



హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: దేశంలోనే మెరుగైన రెవెన్యూ వ్యవస్థను రాష్ట్రంలో తీసుకువచ్చేందుకు కసరత్తు చేస్తున్నామని లను రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. రాష్ట్ర పర్యటనకు వచ్చిన కేరళ మంత్రి కె రాజన్ శనివారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రెండు రాష్ట్రాలలో ఉన్న రెవెన్యూ శాఖల పరిస్థితులపై చర్చించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ, గడచిన పదేళ్లుగా అధికారంలో ఉన్న బిఆర్‌ఎస్ పార్టీ రెవెన్యూ వ్యవస్థను సర్వ నాశనం చేసిందని, ప్రభుత్వ భూములను అప్పనంగా బడా కాంట్రాక్టర్లు, తమ పార్టీ నేతలకు కట్టబెట్టిందని చెప్పారు. ధరణి పేర పేదలను దగా చేసిందని గణాంకాల వారిగా వివరించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలను సరిదిద్దేందుకు కృషి చేస్తున్నామని, పటిష్టమైన రెవెన్యూ విధానాన్ని రూపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కేరళ రాష్ట్రంలో అమలవుతున్న భూచట్టాలు, ప్రభుత్వ భూమలు పరిరక్షణను గూర్చి కేరళ మంత్రిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణతో పాటు అభివృద్ధి, సంక్షేమ పథకాలకు లబ్దిదారులను కూడా గుర్తించాల్సి ఉందన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య రెవెన్యూశాఖ వారధిగా ఉంటుందని, ఈ శాఖ సమర్థవంతంగా పని చేసినప్పుడే ప్రభుత్వ లక్ష్యాలు నెరవేరి, ప్రజల ఆకాంక్షలు ఫలిస్తాయని, అప్పుడే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్ కూడా పాల్గొన్నారు.

# తీవ్రఅసంతృప్తికి గురిచేసిన కేంద్ర బడ్జెట్

## కేంద్ర కార్మిక, కిసాన్ సంఘాల సమ్మె, గ్రామీణ బంద్‌కు సంపూర్ణ మద్దతు

### సిపిఐ జాతీయ కార్యదర్శులు అమర్‌జీత్‌కౌర్, కె నారాయణ, బాలచంద్ర కాంగో


హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:కేంద్ర బడ్జెట్ ప్రజలను తీవ్ర అసంతృప్తికి గురి చేసిందని, అసమానతలను తొలగించేందుకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని సీపీఐ జాతీయ సమితి మండిపడింది. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ నప్రభుత్వం జాతీయ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతోందని దుయ్యబట్టింది. దేశాన్ని, ప్రజలను ప్రజాస్వామ్యాన్ని రక్షించుకునేందుకు జరుగుతున్న పోరాటంలో ప్రజాసామ్య లౌకిక శక్తులు మద్దతుగా నిలువాలని కోరిందని సీపీఐ జాతీయ కార్యదర్శులు అమర్‌జీత్ కౌర్, డాక్టర్ కె నారాయణ, బాలచంద్ర కాంగో తెలిపారు. హైదరాబాద్‌లో జరుగుతున్న సీపీఐ జాతీయ సమితి సమావేశాల సందర్భంగా సమావేశంలో తీసుకున్న తీర్మానాలను నాయకులు ఆదివారం పార్టీ రాష్ట్ర కార్యాలయం ముగ్ధూమ్ భవన్‌లో మీడియాకు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత 2014 నుంచి 2022 వరకు 1,00,474 మంది ఆత్మహత్యలు జరిగినట్టు జాతీయ వేదిక వెల్లడించిందని తెలిపారు. కార్మికుల వేతనాలు పెరిగాయని కేంద్రం చెప్పడం అబద్ధమన్నారు. దేశంలోని అత్యంత ప్రధానమైన నిరుద్యోగ సమస్యను బడ్జెట్ ప్రస్తావించలేదని వారు మండిపడ్డారు. ప్రజల జీవితాలు జీవనోపాధి అంశంపైన కేంద్ర ప్రభుత్వం నిరంతర దాడులను కొనసాగిస్తోందని.. వివిధ చట్టాలు, కార్యనిర్వాహక ఉత్తర్వులు, విధానపరమైన డ్రైవ్ ద్వారా కార్మిక, రైతు వ్యతిరేక ప్రజా వ్యతిరేక చర్యలను దూకుడుగా కొనసాగిస్తోందని తెలిపారు.

రానున్న లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఇండియా కూటమిలో సీట్ల సర్దుబాటు అంశంపై చర్చలు జరిపేందుకు ముగ్గురు సభ్యులతో కమిటీని జాతీయ సమితి సమావేశాల్లో నియమించినట్టు తెలిపారు. కమిటీలో సభ్యులుగా డి రాజా, డాక్టర్ కె నారాయణ, రామకృష్ణ పాండా ఉన్నారు. కేంద్ర కార్మిక, కిసాన్ మోర్చా సంయుక్తంగా ఈ నెల 16న చేపట్టనున్న సమ్మె, గ్రామీణబంద్‌కి మద్దతు ఇవ్వాలని తీర్మానం చేసినట్టు తెలిపారు. బీజేపీదే తుక్ తుక్ గ్యాంగ్ అని కౌర్ మండిపడ్డారు. కేంద్ర సంస్థలైన సీబీఐ, ఈడీ వంటి సంస్థలను బీజేపీ దుర్వినియోగం చేస్తోందని మండిపడ్డారు. దేశంలో నిరుద్యోగ సంఖ్య పెరుగుతోందన్నారు. కేంద్ర బడ్జెట్ ఉద్యోగ కల్పనకు సంబంధించిన కార్యాచరణన, సంక్షేమ పథకాలు లేకపోవడం సిగ్గు చేటన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలకు పెంచాలని డిమాండ్ చేశారు.

# పబ్‌లకు వచ్చే వారే లక్ష్యంగా వలవేస్తున్న డ్రగ్స్ ముఠా

## గచ్చిబౌలిలో డ్రగ్స్ ముఠాను వలపన్ని పట్టుకున్న పోలీసులు

### నలుగురు అరెస్టు.. 10 గ్రాముల కొకైన్, 13 గ్రాముల ఎండిఎంఎ స్వాధీనం


పోలీసులు అరెస్టు చేసిన నిందితులు

హైదరాబాద్ (గచ్చిబౌలి), ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: హైటెక్‌సిటీ పరిధిలో డ్రగ్స్ దందా జోరుగా సాగుతుంది. పబ్‌లకు వచ్చే వారిని లక్ష్యంగా చేసుకుంటున్న డ్రగ్స్ ముఠా మత్తు మందులకు అలవాటు చేస్తున్నారు. విచ్చలవిడిగా దొరుకు తున్న డ్రగ్స్‌ను విద్యార్థులు, యువత, మహిళలతో పాటు గృహిణీలు సైతం అలవాటు చేసుకొని బానిసలుగా మారుతున్నారు. డ్రగ్స్ ముఠా వలలో చిక్కి డ్రగ్స్ అలవాటు చేసుకున్న ఓ మహిళ వారి వేదింపులు తాళలేక మహిళా పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించడంతో ఓ డ్రగ్స్ ముఠా గుట్టురట్టయ్యింది. నిషేదిత డ్రగ్స్ సరఫరా చేస్తున్న ముగ్గురు వ్యక్తులతో పాటు డ్రగ్స్‌కు బానిసగా మారిన మహిళను పోలీసులు అరెస్టు చేశారు. ఈకేసుతో సంబంధం ఉన్న మరో ఇద్దరికి నోటీసులు అందజేశారు. డ్రగ్స్ పరఫరా ముఠాలో మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.

నిజాంపేటలో నివాసం ఉండే మిథున(37)కు పబ్‌లకు వెళ్లే అలవాటు ఉంది. తరచూ హైటెక్‌సిటీ పరిధిలోని అర్బిట్రీ, ఎయిర్ లైవ్, క్లబ్ రోగ్ పబ్‌లకు వెళ్తుండేది. అక్కడ యూసుఫ్‌గూడ శ్రీరాంనగర్ కాలనీలో నివాసం ఉండే సులేమాన్ బిన్ అబుబాకర్(31)తో పరిచయం అయ్యింది. మోహదీపట్నం హుమయూన్‌నగర్‌లో నివాసం ఉండే షేక్ అర్మాన్(34), బంజారాహిల్స్ జహేరానగర్‌లో నివాసం ఉండే అర్కామ్ హుస్సేన్‌లతో కలిసి సులేమాన్ పబ్‌లకు వచ్చే వారికి డ్రగ్స్ విక్రయిస్తుంటాడు. వీరికి నగరంలోని ముషీరాబాద్‌కు చెందిన అబ్దుల్లా(30) నిషేదిత కొకైన్, ఎండిఎంఎ డ్రగ్స్‌ను సరఫరా చేసేవాడు. అబ్దుల్లా గోవాలోని ఉస్మాన్, బెంగళూరుకు చెందిన అజీమ్(38)ల వద్ద డ్రగ్స్ కొనుగోలు చేసి అబుబాకర్ ముఠాకు విక్రయించేవాడు. అబుబాకర్‌కు మిథునతో పరిచయం తరువాత అతని వద్ద నుంచి డ్రగ్స్ కొనుగోలు చేసి సేవించడం ప్రారంభించింది. మిథునతో పాటు ఆమె స్నేహితులు కెపిహెచ్‌బికి చెందిన గృహిణి కొనగళ్ల ప్రియ(36), రతన్, సాహిల్ తదితరులకు సైతం అబుబాకర్ డ్రగ్స్ విక్రయించేవాడు. కొకైన్ ఒక గ్రాముకు 15వేల రూపాయలు, ఎండిఎంఎ గ్రాముకు 8వేల రూపాయల చొప్పున విక్రయించేవాడు. మిథునకు మొదట ఉచితంగా డ్రగ్స్ అందజేయగా, అబుబాకర్‌తో మిథునకు స్నేహం ఏర్పడింది. కాగా డ్రగ్స్‌కు బానిసగా మారిన మిథునను అబుబాకర్ వేదింపులకు గురి చేశాడు. దీంతో డ్రగ్స్ సరఫరాదారుల వేదింపులు తాళలేకపోయిన మిథున కొన్నిరోజుల క్రితం బాచుపల్లి మహిళా పోలీసులను ఆశ్రయించింది. దీంతో గచ్చిబౌలి పోలీసులు, ఎస్‌ఓటీ పోలీసులు, టిఎస్‌నాబ్ అధికారులు రెండు టీమ్‌లుగా ఏర్పడి డ్రగ్స్ ముఠా మీద నిఘా పెట్టారు. మిథునతో కలిసి ఓ టీమ్ అబుబాకర్ కోసం, మరో టీమ్ ఉస్మాన్ కోసం గాలింపు చేపట్టారు.

ఈమేరకు గచ్చిబౌలి టిఎన్‌జిఓ కాలనీలోని మైహోం వద్ద మిథునకు డ్రగ్స్ విక్రయించేందుకు వచ్చిన అబుబాకర్, అర్మాన్, హుస్సేన్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు నిందితుల వద్ద నుంచి 10 గ్రాముల కొకైన్, 13 గ్రాముల ఎండిఎంఎను స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు నిందితులతో పాటు డ్రగ్స్‌ను వినియోగిస్తున్న మిథునను పోలీసులు అరెస్టు చేశారు. వీరితో పాటు డ్రగ్స్ వినియోగిస్తున్న ప్రియ, చైతన్యలకు నోటీసులు జారీ చేశారు. డ్రగ్స్ విక్రయిస్తున్న మరో ముగ్గురు నిందితులు ఉస్మాన్, అజీమ్, అబ్దుల్‌లు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుల కారు స్కోడా కుషాక్ వాహనాన్ని సైతం పోలీసులు సీజ్ చేశారు.

# నాలుగో రోజుకు చేరిన శివబాలకృష్ణ కస్టడీ విచారణ

హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: ఆదాయానికి మించి ఆస్తులు కలిగిన కేసులో అరెస్టయిన హెచ్‌ఎండిఎ మాజీ అధికారి శివబాలకృష్ణ నాలు గవ రోజు ఎసిబి కస్టడీ శనివారం నాడు ముగిసింది. పది రోజుల క్రితం శివబాలకృష్ణను ఎసిబి అధికా రులు ఆదాయానికి మించి ఆస్తులు కలిగిన నేరంపై అరెస్టు చేయడంతో పాటు వంద కోట్ల రూపాయలకు పైగా అక్రమాస్తులను గుర్తించడం తెలిసిందే. ఇందులో భారీగా నగదుతో పాటు అంతే మొత్తంలో బంగారు, వెండి వజ్రాల నగలు, భూ దస్తావేజులు, ఎక కాల కొద్ది భూములకు సంబంధించిన పత్రాలను జప్తు చేయడం విదితమే. హెచ్‌ఎండిఎ విభాగంలో ఓ అధికారి ఇంత భారీ స్థాయిలో అక్రమాస్తులను కూడా బెట్టడం ఇ దే తొలిసారిగా ఎసిబి అధికారులు చెబుతున్నారు. ఈ కేసులో శివబాకృష్ణను అరెస్టు చేసి చంచల్‌గూడ జైలుకు తరలించారు. కాగా శివబాలకృష్ణను మరింత విచారించేం దుకుగానూ ఎసిబి అధికారులు కోర్టు నుంచి అనుమతి పొందారు. మొత్తం ఎనిమిది రోజుల పాటు శివబాలకృష్ణను కస్టడీలోకి తీసుకుని విచారించేందుకు ఎసిబి కోర్టు అ నుమతి ఇవ్వగా ఈ విచారణ బుధవారం నుంచి మొదలు కాగా శనివారం నాలుగవ రోజుకు చేరింది. జైలు నిబంధనల మేరకు ఉదయం పది గంటలకు ఎసిబి అధికా రులు చంచల్‌గూడ జైలుకు వెళ్లి అక్కడ శివబాలకృష్ణను అదుపులోకి తీసుకుని ఉస్మానియా ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి అనంతరం నేరుగా బంజారాహిల్స్ లోని ఎసిబి ప్రధాన కార్యాలయానికి తరలించారు. అక్కడ ఎసిబి అధికారులు అతని న్యాయవాది సమక్షంలో సుమారు ఏడు గంటల పాటు విచారించారు. నాలుగవ రోజు విచారణలో శివబాలకృష్ణ బ్యాంకు లావాదేవీలు, అతని సన్నిహితులు, కుటుంబీకుల బ్యాంకుల లావా దేవీలపై ప్రశ్నించి నట్లు తెలిసింది. కాగా శివ బాలకృష్ణను కస్టడీ విచారణ తరు వాత తిరిగి వైద్య పరీక్షల అనంత ంరం తిరిగి జైలుకు తరలించారు. ఆదివారం నాడు శివ బాలకృష్ణను విచారించేది లేనిది తెలియరాలేదు. దీనిపై ఆదివారం ఉదయమే స్పష్టత వచ్చే వీలుంది.

# డిఎస్సీ అనుబంధ నోటిఫికేషన్‌పై నిర్ణయం తీసుకోవాలి

## ప్రభుత్వానికి రాష్ట్ర డిఎడ్, బిఎడ్ అభ్యర్థుల సంఘం విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: నేడు(ఆదివారం) జరిగే మంత్రివర్గ సమావేశంలో ఉపాధ్యాయ ఖాళీల భర్తీ కోసం నిర్వహించే డీఎస్సీ అనుబంధ నోటిఫికేషన్ జారీపై నిర్ణయం ప్రకటించాలని తెలంగాణ రాష్ట్ర డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. గత ప్రభుత్వం జారీ చేసిన డీఎస్సీకి అనుబంధ నోటిఫికేషన్‌ను జారీచేసే విధంగా నిర్ణయం తీసుకోవాలని, పరీక్ష షెడ్యూల్ అసెంబ్లీ ఎన్నికల వల్ల వాయిదా పడిన తరువాత నేటి వరకు కూడా నిర్ణయం తీసుకోక పోవడంతో లక్షలాది మంది అభ్యర్థులు ఆందోళనగా ఉన్నారని సంఘం రాష్ట్ర అధ్యక్షులు రావుల రాంమోహన్‌రెడ్డి తెలిపారు.

# సమక్క, సారక్క 'వర్సిటీలో త్వరలో క్లాస్‌లు ప్రారంభం

హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఇటీవల మంజూరు చేసిన సమక్క, సారక్క గిరిజన విశ్వవిద్యాల యంలో త్వరలో క్లాసులు ప్రారంభించేందుకు గిరిజన సంక్షేమ శాఖ ఏర్పాట్లు చేస్తోంది. ఈ నేపథ్యంలో వచ్చే 2024-25 విద్యా సంవత్సరం నుండి క్లాస్‌లు ప్రారం భం కానున్నాయి. వివరాలను గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్ గిరిజన విశ్వవిద్యా లయంలో క్లాసులు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.


IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE : CITY CIVIL COURT, AT HYDERABAD
O.S. NO. 2706 OF 2023

Between:-
M/s. ICICI BANK LIMITED
Having its Regional Processing Center 6-2-1012, TGV Mansions, Opp. Institution of Engineers, Khairtabad Rd, Taj Enclave, Khairtabad, Hyderabad, Telangana- 500004. ...Plaintiff
And
MAK CORPORATE CONSULTANCY INDIA PVT. LTD.
R/O. H. NO. 40-4, P.NO. 23, GOPAL NAGAR, MOULAALI, HYDERABAD- 500 040 ...Defendant

To,
MAK CORPORATE CONSULTANCY INDIA PVT. LTD.
R/O. H NO. 40-4, P. NO. 23, GOPAL NAGAR, MOULAALI, HYDERABAD- 500 040

Take Notice that the above suit is filed against you for recovery of money. Take notice that the matter is posted on **21.02.2024** for your appearance. You are hereby informed to appear in the Court at **10:30 AM** on that day either in person or through your counsel. Failing which the matter would be decided in your absence and will be heard ex-parte.

(By order of the Court)
C. V. Srinath, Advocate
Office No. 403 & 404, Legend Commercial Complex, Barkatpura, Hyde-27.



IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT : HYDERABAD
OS/3698/2023

Between :
M/s. ICICI Bank Ltd.
Having Registered Office at : ICICI Towers, Near Chakli Circle, Old Padra Road, Vadodara - 390 007 and having its Corporate Office at ICICI Bank Towers, Bandra Kurla Complex, Bandra (East), Mumbai - 400 051. And amongst others
**Having its branch office at H. No. 6-2-1012, TGV Mansions, Opp. Institution of Engineers, Khairatabad Road, Taj Enclave, Khairtabad, Hyderabad, Telangana- 500 004.** Rep. by its Authorised Signatory POA Holder Sri Baylupati Gopal Krishna S/o Mr. Baylupati Chintalaiah, Age : 32 Years, Occ: Manager, R/o Hyderabad. ...Plaintiff
And
SATELIWAR RAHUL S/o. NARSINGH RAO SATELIWAR, Age : 29 Years; Occ : PRIVATE SERVICE HO.NO. 3/P SERIAL NO. 52, ROAD NO. 07 MALLIKARJUNA NAGAR BANDLAGUDA, RANGAREDDY- 500 086, PH.NO. 9666959860
Also at
SATELIWAR RAHUL S/o. NARSINGH RAO SATELIWAR, Age : 29 Years; Occ : PRIVATE SERVICE H.NO. 3-122, SANGAM, BODHAN MANDAL, SANGAM, NIZAMABAD TS-500 086, PH.NO. 9603416519 ...Defendant/s

The Plaintiff has filed the above original suit for recovery of money against you and the said matter was posted to **22-02-2024** your appearance. You are therefore hereby directed to appear before this Hon'ble court on the above said date at **10:30 A.M.** either in person or through your counsel, failing which the matter will be decided in your absence as per law.

By order of the Hon'ble Court
Sd/-
N. SUDARSHAN
ADCOVATE
Plot No. 13/A, PS NAGAR MASABTANK
HYDERBAD- 500 057



BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL- II, 1ST FLOOR, TRIVENI COMPLEX, ABIDS, AT: HYDERABAD
O.A. No. 872 of 2023

ICICI BANK ...Applicant
AND
MR. VELECHETTI PRASAD AND ANOTHER ...Defendant(s)

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

To,
1. Mr. Velechetti Prasad, S/o Velechetti Subba Rao, Age: 40 Years, Occ: Self Employee, H. No. 4-81/9/G3, Bhagyanagar Colony, (Hydersha kote) Back Side Ganesh Temple, Village Rajendranagar, Hyderabad- 500 091. Email: velechettiprasad491@gmail.com ...Defendant No.1
2. Mrs. G. Ramyakrishna, W/o Velechetti Subba Rao, Age: 32 Years, Occ: Self Employee, H. No. 4-81/9/G3, Bhagyanagar Colony, (Hydersha kote) Back Side Ganesh Temple, Village Rajendranagar, Hyderabad- 500 091 ...Defendant No.2

Please take the summons in the above **O.A.No.872 of 2023** filed by the Applicant for Recovery of money of **Rs. 22,77,024/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"VAARTHA", Telugu Daily, Hyderabad District** Edition newspaper and posted the matter to **12.03.2024.**

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **12.03.2024 at 10:30 A.M** at Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad- 500 001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take notice that in case of default the Application will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this day 22nd day of Jan, 2024.

(By order of the Court)
Asst. Registrar
Debts Recovery Tribunal- II
Hyderabad.



తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
నిట్ సం.76/EE/R&B/ABD/2023-24/1070, తేది: 03.02.2024, పని పేరు: తెలంగాణ రాష్ట్ర లెజిస్లేటివ్ అసెంబ్లీ హైదరాబాద్ ప్రాంగణంలో పాత అసెంబ్లీ భవనం యొక్క పునరావాస సంబంధితంగా అవసరమైన పరిశీలనల ఏర్పాటు మరియు పారిశుధ్య మరమ్మతు పనులు మరియు నిర్దిష్ట ఫైర, నీటి సరఫరా పనులు నిర్వహించడానికి ప్రత్యేక నిర్వహణ. పనుల సం.ల-1. 1 పనికి మొత్తం ధర: రూ.2,80,875/-. బిడ్ దాఖలు ప్రారంభ తేది: 03.02.2024 మ.12.30 గం. వద్ద మరియు బిడ్ దాఖలు ముగింపు తేది: 07.02.2024 మ.12.30 గం. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ https://www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును. ఫోన్ సం: 9440818113.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B), అసెంబ్లీ బిల్డింగ్స్ డివిజన్, హైదరాబాద్
DIPR.No.2619-DP/CL/Advt/1/2023-24, తేది: 03.02.2024

# భయపెడుతున్న బియ్యం ధరలు

దేశంలో బియ్యం ధరలు పెరగడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. సామాన్యులకు అందుబాటులో లేనంతగా బియ్యం ధరలు రోజు రోజుకూ ఆకాశాన్నంటుతున్నాయి. 15నుండి 20 శాతం వరకూ బియ్యం ధరలు పెరగడంతో సామాన్యులు తీవ్రఅవస్థలు పడుతున్నారు. గత సంవత్సరంతో పోలిస్తే26 శాతం వరకూ బియ్యం ధరలు పెరిగినట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఈ ఏడాదిఅనూహ్యంగా బియ్యం ధరలు పెరగడంతో కొత్త బియ్యం తినలేక, పాత బియ్యాన్ని కొనలేక వినియోగదారులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. గత కొన్ని నెలలుగా దేశంలో నిత్యావసరాల ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. దేశవ్యాప్తంగా నెలకొన్న వర్షాభావ పరిస్థితుల కారణంగానే పంటల ఉత్పత్తుల దిగుబడి బాగా తగ్గిపోవడంతో బియ్యం కొరత ఏర్పడుతోంది. అయితే దేశంలో నెలకొన్న వాతావరణ పరిస్థితుల కారణంగానే పంట ఉత్పత్తి దెబ్బతిని బియ్యం ధరలు పెరుగుతున్నాయనేది మార్కెట్ వర్గాలవిశ్లేషణ. కొన్ని ప్రాంతాల్లో వర్షాలు పడకపోవడం, ఇంకొన్నిప్రాంతాల్లో పంటచేతికి వచ్చే సమయానికి భారీ వర్షాలు, వరదలు రావడంతో ఇలాంటి పరిస్థితి నెలకొంది. దీంతో పంటదిగుబడులు తగ్గి డిమాండ్ పెరగడంతో బియ్యంధరలు పెరుగుతున్నాయి. దీనికి తగినట్లుగా ఖరీఫ్ సీజనులో అత్యధిక శాతంమంది రైతులు అధిగదిగుబడి కోసం సన్నరాకాలకు బదులుగా వాటి స్థానంలో దొడ్డు రకం ధాన్యాన్ని పండించారు. ఫలితంగా సన్న రకం ధాన్యంసాగు బాగాతగ్గి దిగుబడి పడిపోవడం వల్లే సన్నబియ్యం ధరలు పెరుగుదలకు కారణమయ్యాయి. తెలుగు రాష్ట్రాలతో పాటు, దేశవ్యాప్తంగా ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ఆలస్యంగా వచ్చాయి. వివిధరాష్ట్రాల్లో ఖరీఫ్ లో సాగు ప్రధానంగా వర్షాధారంగా పండించే పంటలసాగు ఆలస్యమైంది. కొన్నిచోట్ల అదునులో ఏ పంటలూ విత్తుకోలేకపోయారు. మరో పక్క వివిధరాష్ట్రాల్లో కురిసిన కుండపోత వర్షాలతో పలు పంటలు వరద ముంపు, ఇసుక మేటలకు వరి దెబ్బతింది.

దేశంలో గత కొంత కాలంగా వంట నూనెలు, కూరగాయలు, పప్పులు తదితర వాటి ధరలు సామాన్యులను బెంబేలెత్తించగా, ఇటీవల కాలంలో బియ్యం ధరలు కూడా భయపెడుతున్నాయి. ఖరీఫ్ సీజనులో దేశవ్యాప్తంగా ధాన్యం ఉత్పత్తి తగ్గడంతో గతంలో ఎన్నడూ లేనంతగా బియ్యం ధరలు పెరుగుతూ సామాన్యులను కలవరపెడుతున్నాయి. బియ్యానికి ఉన్న డిమాండ్‌ను అవకాశంగా చేసుకుని పలువురు మిల్లర్లు, వ్యాపారులు బ్లాక్ చేస్తూ కృత్రిమకొరతను సృష్టిస్తున్నారు. దీంతో నిన్నమొన్నటి వరకూ కిలోబియ్యం 45 రూపాయల నుండి 50 రూపాయల మధ్య లభించగా, ఇప్పుడు ఏకంగా 65 రూపాయల నుండి 75రూపాయల పెరిగాయి. కొన్నిచోట్ల అయితే 80 రూపాయలకు కూడా ధర పలుకుతోంది. ప్రధానంగా సన్న బియ్యం రకాల ధరలు చుక్కలు చూపుతున్నాయి. ఇప్పటికే వీటి ధరలు పెరిగిన నేపథ్యంలో కేవలం వారంరోజుల్లో మళ్లీ ఇప్పుడు క్వింటాల్‌కు 600రూపాయల నుండి 1,000రూపాయల వరకూ పెరిగాయి. సోనామసూరి, బీపీటీ తదతర రకాలు 6,600 రూపాయలు పలుకుతుంటే, హెచ్ఎంటీ, జైశ్రీరం వంటి రకాలు 7,000రూపాయల నుండి 7,200 రూపాయల వరకూ పెరుగుదల చోటు చేసుకుంది. హైదరాబాద్‌లో జైశ్రీరాం రకం పాత బియ్యం 25కిలోల బ్యాగ్‌ను 2 వేలరూపాయల చొప్పున వ్యాపారులు అమ్ముతున్నారు. ఈలెక్కన క్వింటాల్ 8వేల రూపాయలు చొప్పున అమ్మకాలు జరిగడం విశేషం. కాగా వర్షాభావం, అతివృష్టి వంటి ప్రకృతి వైపరీత్యాల దేశంలో 2023-24పంట సంవత్సరం ఖరీఫ్ సీజనులో వరి ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం చూపాయి. ఖరీఫ్ సీజనులో దేశ వ్యాప్తంగా వరి సాగు పెరిగినప్పటికీ కొన్ని రాష్ట్రాల్లో మాత్రం వర్షాభావ పరిస్థితులకు తోడు, మరికొన్ని రాష్ట్రాల్లో వరదల కారణంగా భారీగా పంటనష్టం సంభవించింది. ప్రధాన పంట అయిన వరిసాగు విస్తీర్ణం అంతకు ముందు ఏడాదితో పోలిస్తే 24 శాతం తగ్గింది. వర్షాభావ పరిస్థితుల వల్ల అస్సాం, ఛత్తీస్‌ఘడ్, ఒడిశా, తెలంగాణ, దిగుబడి తగ్గడంతో బియాన్నికి డిమాండ్ పెరిగింది. అలాగే కర్ణాటక తదితర రాష్ట్రాల్లో వరి విస్తీర్ణం పడిపోవడం, ఇదే సీజనులో తుఫాను ప్రభావంతో వరదలు కారణంగా ఆంధ్రప్రదేశ్, తమిళనాడు

**సిహెచ్ వి వి రఘుబాబు**

రాష్ట్రాల్లోవరి పంట దెబ్బతినడంతో ధాన్యం ఉత్పత్తితగ్గి డిమాండ్ పెరిగింది. ఖరీఫ్‌లో దేశంలో బియ్యం ఉత్పత్తి 3.79 శాతం తగ్గి 106.31మిలియన్ టన్నులకు పడిపోయింది. అంతకు ముందు 2022-23 ఖరీఫ్‌లో వరి ఉత్పత్తి 110.15 మిలియన్ టన్నులుగా ఉంది. మరోపక్క ఖరీఫ్ వరిధాన్యానికి సంబంధించి బియ్యం సేకరణ ఇంకా పూర్తి కాలేదు. దేశ వ్యాప్తంగా సాగైన వరిపంట నుండి మొత్తంగా 521.27 లక్షల టన్నుల బియ్యం



సేకరించాలని భారత ఆహారసంస్థ నిర్ణయించింది. ఈ లక్ష్యంలో పంజాబ్ రాష్ట్రం నుండి 122లక్షల టన్నులు, ఛత్తీస్‌గడ్ నుండి 61లక్షల టన్నులు, తెలంగాణ నుండి 50లక్షల టన్నులు, ఒడిశాలో 44.28లక్షల టన్నులు, ఉత్తరప్రదేశ్‌లో 44లక్షల టన్నులు, హర్యానాలో 40 లక్షల టన్నులు, మధ్యప్రదేశ్‌లో 34 లక్షల టన్నులు, బీహార్‌లో 30 లక్షల టన్నులు, ఆంధ్రప్రదేశ్‌లో 25 లక్షల టన్నులు, పశ్చిమబెంగాల్‌లో 24 లక్షలటన్నులు, తమిళనాడు నుండి 15లక్షల టన్నులమేర బియ్యాన్ని భారత ఆహార సంస్థ సేకరిస్తోంది. అంతకుముందు ఖరీఫ్‌లో 518లక్షల టన్నుల మేర బియ్యాన్ని సేకరించాలని నిర్ణయించగా, ప్రకృతి వైపరీత్యాల కారణంగా రాష్ట్రాలనుండి 496లక్షల టన్నులుమాత్రమే సరఫరా అయింది. ఈవిధంగా దేశవ్యాప్తంగా ధాన్యం ఉత్పత్తి తగ్గడంతో బియ్యం ధరలకు రెక్కలొచ్చాయి. దీనికితగినట్లుగాదేశానికి ధాన్యాగారంగా పేరొందిన తెలంగాణలో సన్నరకం వరి పట్ల రైతులు ఆసక్తి చూపడం లేదు. రాష్ట్రంలో గతఖరీఫ్‌లో వరి సాధారణ విస్తీర్ణం 49.98లక్షల ఎకరాలకుగాను 65లక్షల ఎకరాల్లో సాగు చేశారు. ఇందులో దాదాపు 25లక్షల ఎకరాల్లో సన్నాలు వేయగా మిగిలిన 40 లక్షల ఎకరాల్లో దొడ్డురకాలను సాగు చేశారు. ఇక దేశ, విదేశాల్లో అత్యధికంగా సన్నరకం వరినే వినియోగిస్తుండడంతో వీటికి పెద్ద ఎత్తున డిమాండ్ ఉంది. అయితే రాష్ట్రంలో మాత్రం సన్నరకాల సాగు రైతాంగానికి భారంగా తయారైంది. ప్రధానంగా సన్న రకాలకు విత్తనరాయితీని రద్దుచేయడం, అధిక ధరలకు ప్రైవేటు సంస్థలు అమ్మడం, మద్దతు ధరలకు కొనుగోలు చేయకపోవడం, వ్యవసాయ శాఖ విత్తన సబ్సిడీలు ఎత్తేయడం వంటి వాటితో రైతులు ఖరీఫ్‌లో సన్నరకాల ఆసక్తి చూపడం లేదు. దీనికి తగినట్లుగా సన్నాల కన్నా దొడ్డురకాల సాగుకు పెట్టుబడి తక్కువ కావడంతో సన్నాలను అంతంత మాత్రంగానే చేపట్టారు. అంతేకాకుండా రెండేళ్ల క్రితం వానాకాలం సీజనులో సన్నరకం వరిధాన్యాం కొనుగోలు చేయడంలో పౌరసరఫరాలు, మార్కెటింగ్ అధికారులు రైతాంగాన్ని ముప్పుతిప్పులు పెట్టడంతో వాటితో విసుగెత్తిన రైతులు తదుపరి వానాకాలం సీజనులో సన్నాలు సాగుచేసేందుకు ముందుకు రాలేదు. వీటితో పాటు ధాన్యం మద్దతుధర దొడ్డురకాలకు, సన్నాలకు మధ్య పెద్ద తేడా లేకుండా ఉంది. సాధారణ రకానికి క్వింటాలు 2,183 రూపాయలు కాగా, ఏ గ్రేడ్‌కు 2,203 రూపాయలుగా ఉంది. ఈ లెక్కన దొడ్డు, సన్నరకాలకు మధ్య ధరలో కేవలం 20 రూపాయలు మాత్రమే తేడాఉండటం వంటి కారణాలతో ఈ ఏడాది వానాకాలం సీజనులో రైతులు దొడ్డురకం వరినే సాగుచేశారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకునితెలంగాణలో అత్యధికమంది వ్యాపారులు రైతుల నుండి సన్నరకం వడ్లను కొనుగోలు చేసి నిల్వలు పెట్టుకున్నారు. ఇప్పుడు అదను చూసి వారం వ్యవధిలో సన్న బియ్యం ధరలను అడ్డగోలుగా పెంచేశారు. దీంతో కేంద్రం అప్రమత్తమైంది. దేశంలో పెరుగుతున్న బియ్యం ధరలపై కేంద్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోంది. ధరలను నియంత్రించాలని ప్రభుత్వం బియ్యం పరిశ్రమకు ఆదేశాలు జారీ చేసింది. అలాగే లాభాపేక్షకు పాల్పడితే ప్రభుత్వం కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. గత కొంత కాలంగా దేశంలో బాస్మతియేతర బియ్యం ధరలు వేగంగా పెరుగుతుండటంతో సమాన్యులకు భారంగా పరిణమించాయి. దేశంలో నాణ్యమైన బియ్యం నిల్వలు ఉన్నాయని ప్రభుత్వం చెబుతోంది. దీనికి తగినట్లుగా బాస్మతియేతర బియ్యం ఎగుమతిపై ప్రభుత్వం నిషేధం విధించింది. అంతేకాకుండా ఎగుమతి సుంకాన్ని కూడా 20శాతం పెంచింది. దేశీయ మార్కెట్‌లో బియ్యంకొరత లేకుండా చూడాలని ప్రయత్నం చేస్తోంది. అయినప్పటికీ మార్కెట్లో బియ్యంధరలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో బియ్యం కనీస ఎగుమతిధర టన్నుకు 950 డాలర్లు పెరిగింది. ఖరీఫ్‌లో మంచి పంట, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సిఐ)వద్ద తగినంత నిల్వలు, బియ్యం ఎగుమతిపై నిషేధం ఉన్నప్పటికీ బాస్మతీయేతర బియ్యంధరలు పెరుగుతున్నాయి. బియ్యం వార్షికద్రవ్యోల్బణం రెండేళ్లగా దాదాపు 12శాతంనడుస్తోంది. ఇదికాకుండా ఎమ్మార్పీ, రిటైల్‌ధర మధ్య చాలా వ్యత్యాసం ఉంది. వినియోగదారులు దీన్ని తగ్గించుకోవడం చాలా ముఖ్యం. స్టాకిష్టులు, రిటైలర్లు ధరలు పెంచుతున్నారు. ఈ నేపథ్యంలో దేశంలో ధరలుదిగి వచ్చేంత వరకూ ఆంక్షలు కొనసాగుతాయని కేంద్రం తాజాగా మరోసారి స్పష్టం చేసింది. ఆంక్షలను సమీక్షించే ప్రతిపాదన కూడా ఏదీప్రస్తుతం తమవద్ద లేవని తేల్చిచెప్పింది. బియ్యం ధరలతగ్గింపు లక్ష్యంగా పనిచేస్తోంది. ఇదేసమయంలో మరోవైపు బహి రంగ మార్కెట్లోభారీగా పెరిగిన బియ్యం ధరలకుకళ్లెం వేసేం దుకు మోడీప్రభుత్వం మరోనిర్ణయం తీసుకుంది. పేద, సామాన్య ప్రజలకు తక్కువ ధరలకే బియ్యం అందించేందుకు భారత్ బ్రాండ్ పేరిటబియ్యాన్ని తీసుకొస్తోంది. నాణ్యమైన సన్న బియ్యాన్నికిలో 29రూపాయలకే అందించబోతోంది. వచ్చేవారం నుంచే భారత్ రైస్ విక్రయాలను ప్రారంభించనుంది. అంతేకాకుండా ఈ కామర్స్‌లో కూడా భారత్ బ్రాండ్ బియ్యాన్ని విక్రయిస్తారు. ఫ్లిప్‌కార్ట్, జియోమార్ట్ వంటి ఈకామర్స్ సైట్లలోనూ భారత్ రైస్‌ను ఆర్డరు చేయవచ్చు? ఈ రైస్ 5 కేజీలు, 10 కేజీల బ్యాగుల్లో అందుబాటులో ఉంటుంది. తొలి దశలో రిటైల్ మార్కెట్లో 5 లక్షల టన్నుల బియ్యాన్ని విక్రయించాలని కేంద్రంనిర్ణయించింది. ప్రస్తుతం మార్కెట్‌లో కిలో సన్న బియ్యం 60నుండి 80 రూపాయల వరకూ ధర పలుకుతోంది. పెరుగుతున్న బియ్యం ధరలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్రంచేస్తున్న ప్రయత్నాలు సామాన్యులకు ఎంత వరకూ ఉరట నిస్తాయనేది వేచి చూడాల్సిందే. ●

# అన్నీ 'యు-టర్న్'లే!

బీహార్

ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి, మళ్లీ కొద్ది గంటలలోనే ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయడం ఎందరికి సాధ్యమవుతుంది? బీహార్‌లో నితీశ్ కుమార్‌ను చూస్తే ఇదే ప్రశ్న ఎవరికైనా కలుగుతుంది. ఆయన చేసే రాజకీయ ప్రయోగాలకు ఇది పరాకాష్ఠ. ప్రయోగశాలల్లో రకరకాల రసాయనిక ప్రయోగాలు చేసి కొత్త కొత్త ఔషధాలను కొనుగొంటూ ఉంటారు. దానివల్ల సమాజానికి ఎంతోకొంత ప్రయోజనం చేకూరుతుంది. అయితే నితీశ్ లాంటి రాజకీయ నిపుణులు చేసే ప్రయోగాల వల్ల ప్రయోజనం వారికి మాత్రమే కలుగుతూంటుంది. స్వలాభం ఒక్కటే పరమార్థంగా కనిపిస్తుంది. జనతాదళ్ (యు) అధినేతగా ఉన్న నితీశ్ రాజకీయాలలో ఆరితేరిన వారే. అందుకేనేమో! అధికారం లేకుండా ఒక్క రోజయినా ఖాళీగా ఉండలేరు. అసెంబ్లీ ప్రస్తుత అధికార కాలంలో ముఖ్యమంత్రిగా కొనసాగడం కోసం ఆయన కూటమిని మార్చింది ఇలా మూడోసారి. ఇప్పటికి అనేక పర్యాయాలు సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా ఉన్నా, ఆయన ఆ పదవిని మాత్రం వదులుకోలేరు. తన జెడియుకు అసెంబ్లీలో పూర్తి మెజారిటీ లేకపోయినా, ఒకసారి ఆర్‌జెడి, కాంగ్రెస్‌తో, మరోసారి బిజెపితో జతకట్టి మళ్లీ ముఖ్యమంత్రిగా తానే సింహాసనం అధిష్ఠించడం ఆయనకు పదవితో పట్టిన విద్య. అందుకేనేమో!18 నెలల క్రితం వదిలేసిన కూటమిలోకి మళ్లీ వచ్చి, మళ్లీ అదే పీఠంపై కొనసాగుతున్నారు. ఇంకా విచిత్రం ఏమంటే 'నాలో ఊపిరి ఉండగా తిరిగి బిజెపితో చేతులు కలపను' అని ఓ ఆరేడు నెలల క్రితం ప్రకటన చేసిన ఆయన తిరిగి అదే పార్టీతో చేతులు కలిపి ఆ కూటమి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయడం. పదవి నాటి ప్రమాణాలకు ఏదైనా అర్థం ఉంటుందని దీనిని బట్టి ఎవరైనా అనుకోగలరా! గత ఆదివారం (28 జనవరి) ఆయన ఇలా కొత్త అంకానికి తెరలేపారు. నితీశ్‌కు ఇప్పుడు ఏడు పదులు దాటాయి. అయినా పదవీ ప్రయోగాలు చేయడంలో తనకెవరూ సాటిలేరని మరోసారి నిరూపించుకొన్నారు. ఆర్‌జెడి, కాంగ్రెస్, వామపక్షాలతో కూడిన బీహార్‌లోని 'మహాఘట్‌బంధన్'కు గుడ్‌బై చెప్పి మరోసారి బిజెపి సారథ్యంలోని ఎన్డీయె గూటికి చేరారు.

**ఎ.వి.వి ప్రసాద్**

కొద్ది నెలల క్రితం ఏర్పడిన జాతీయ స్థాయి 'ఇండియా' కూటమిలో కూడా నితీశ్‌ది ప్రధాన పాత్ర. ఆ కూటమి ఏర్పాటులో కూడా ముందు నిలిచింది ఆయనే. కేంద్రంలోని ఎన్డీయె ప్రభుత్వాన్ని సాగనంపి, విపక్ష కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో 'ఇండియా' కూటమి ఏర్పడింది. దాదాపు 18 రాజకీయ పక్షాలను ఒక్కతాటిపైకి తేవడంతో కీలక పాత్ర వహించింది కూడా ఆయనే. ఏ బిజెపికి వ్యతిరేకంగా ఆయన 'ఇండియా' కూటమి కోసం నడుం కట్టారో, అదే బిజెపితో కలిసి రాష్ట్రంలో తిరిగి అధికారం మొదలుపెట్టారు. ఎంత రాజకీయమైనా ఇంత కంటె చోద్యం ఏముంటుంది! లాలూ యాదవ్‌తో మొదటి నుంచిస్నేహం చేస్తున్న నితీశ్ తర్వాత తేజస్వియాదవ్‌తో కూడా



నితీశ్‌కుమార్

అదే సంబంధాన్ని కొనసాగిస్తూ జెడి(యు) ఆర్‌జెడి బంధం అవిభాజ్యమని ప్రకటించారు. లాలూ కుమారుడైన తేజస్విని సిఎం చేయాలని, ఇంకా వీలైతే ప్రధానిని చేయాలని కూడా నితీశ్ తలపోశారు. కానీ అదే ఆర్జేడితో సంబంధాలు బెడిసికొట్టే పరిస్థితి వచ్చేసరికి, అన్ని 'విలువ'లను పక్కన పెట్టి తిరిగి బిజెపితో చేతులు కలిపి సిఎం పీఠం చేజారిపోకుండా కొత్త ప్రయోగం చేశారు. 'ఇండియా' కూటమిలోని ఇతర పార్టీలేగాక, దేశంలో ఎవరేమనుకున్నా తన పదవే తనకు ముఖ్యమనుకొన్నారు. అందుకే తొమ్మిదోసారి ముఖ్యమంత్రి సింహాసనం అధిష్ఠించగలిగారు. ఆయన తొలిసారి 2000లో బీహార్ సిఎం పదవి చేపట్టారు. 2013లో ఎన్డీయెతో ప్రభుత్వాన్ని నిలబెట్టుకొన్నారు. 2014 లోక్‌సభ ఎన్నికల్లో జెడి(యు) ఓటమి పాలవడంతో అందుకు బాధ్యత వహిస్తూ సిఎం పదవి నుంచి నితీశ్ తప్పుకొన్నారు. తర్వాత 2015లో ఆర్జేడి, కాంగ్రెస్‌తో కలిసి మహాఘటబంధన్‌ను ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి అయ్యారు. 2017 లో తిరిగి ఎన్డీయె గూటికి చేరి 2022 దాకా దానిలో కొనసాగారు. ఇలా మొత్తం మీద కూటములు మారడం కూడా ఇది ఐదోసారి. ఇష్టం లేకపోతే ఎవరైనా పార్టీని మారుతారు. కానీ నితీశ్‌కు ఇష్టం లేకపోతే కూటమినే మార్చేస్తారు. ఆయన రాజకీయ ప్రయోగశాలలో అసాధ్యం కానిదే లేదు. జెడి(యు)లో చీలికకు బిజెపి కుట్ర చేస్తోందని ఆరోపిస్తూ 2022లో ఎన్డీయె కూటమి ప్రభుత్వాన్ని కూల్చివేసి ఆర్జేడీతో కలిసి కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పుడు బిజెపి కూడా నితీశ్‌ను నీతిలేని నేత అంటూ తీవ్రస్థాయిలో నిందించింది. ఇక ఆయనతో ఎప్పుడూ చేతులు కలపబోమని భీష్మప్రతిజ్ఞలు కూడా చేసింది. కానీ ఎప్పుడూ ఏదో విధంగా అధికారం చెలాయించాలనుకునే ఆపార్టీ కూడా అటువంటి అభిప్రాయాలతోనే ఉండే నితీశ్ కనిపించే సరికి తన అభిప్రాయాలను కూడా మార్చుకొని మళ్లీ అధికారంలోకి వచ్చేసింది. ఇది కూడా విచిత్రమే. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బీహార్‌లో సంభవించిన ఈ పరిణామాలపైనే ప్రస్తుతం అందరి దృష్టి పడుతోంది. 'ఇండియా' కూటమి ఆప్, టిఎంసి వంటి పార్టీల వల్ల ఇప్పటికే కొన్ని ఎదురుదెబ్బలు తింది. ఇప్పుడు జెడి(యు) కూడా వైదొలగడంతో మరింత బలహీనపడింది. అలాగే బిజెపి నాయకత్వంలోని ఎన్డీయె కూటమిలోకి జెడి(యు) తిరిగివచ్చినా, బిజెపికి కూడా తగిన ప్రయోజనమేదీ ఉండదనే భావిస్తున్నారు. బీహార్ వరకు ప్రయోజనం కనిపించినా, లోక్‌సభ ఎన్నికల్లో జెడియు వంటి పార్టీలవల్ల ఎన్డీయేకునష్టం వాటిల్లుతుందనే భావిస్తున్నారు. ఈపరిస్థితిలో ఎన్డీయె కూటమిలో మాత్రం జెడి(యు) కొనసాగగలదా? చూడాలి. ఇన్నిసార్లు కూటములు మార్చిన చరిత్ర ఉన్న నితీశ్‌కు మరోసారి మార్చబోరనే గ్యారంటీ ఏం ఉంటుంది. రాజకీయాలలో శాశ్వత శత్రువులు ఉండరు కదా! ●

# బుకేలేకే ఎల్‌సాల్వడార్ పట్టం..?

ప్రపంచం

ఎల్‌సాల్వడార్

గ్యాంగ్‌వార్‌లు, ముఠాలమధ్య పోరు, నిత్యం ఎక్కడో ఒకచోట హత్య నిరాఘాటంగా కొనసాగుతూ హింసకు ఆలవాలంగా పేరుపడిపోయిన చిన్న సెంట్రల్ అమెరికా దేశంలో ఇప్పుడు అధ్యక్ష ఎన్నికలు జరగబోతున్నాయి. గత ఐదేళ్లకాలంలో అధ్యక్షుడుగా వ్యవహరించిన నయీబ్ బుకేలేకే మళ్లీపట్టం కట్టేందుకు అనువుగా ఆయన తన ప్రచారాస్త్రాలను సిద్ధంచేసుకుంటున్నారు. గ్యాంగ్ వార్‌లను కట్టడిచేయడం, ప్రభుత్వహింసను నివారించి ప్రైవేటు మాఫియాలకు కళ్లెంవేసి దేశంలో శాంతిభద్రతలను నెలకొల్పారన్న భావన ఎల్ సాల్వడార్ ప్రజల్లో బలంగా నాటుకునిపోయింది. 42ఏళ్ల బుకేలే తన పాలనలో నరహత్యలను సాధ్యమైనంతగా కట్టడిచేసాడు. అయితే మానవ హక్కుల ఉల్లంఘన జరిగిందని, ఆధిపత్యంతో ఏకపక్షపాలన కొనసాగించారన్న విమర్శలు ఉన్నప్పటికీ ప్రజలు మాత్రం బుకేలేవైపే మొగ్గుచూపిస్తున్నారు. అదేజరిగితే ఈసారి ఎన్నికల్లో ప్రస్తుత అధ్యక్షుడికి 90శాతం వరకూ ఓట్లు పోల్ అవుతాయన్న భావన వ్యక్తమవుతోంది. దేశంలో ఎక్కడచూసినా ప్రమాదం పొంచిఉందని, అభద్రతా భావం అడుగడుగునా నిండిపోయిందని, రోడ్డుపైనే గ్యాంగ్‌ల కొట్లాట, హత్యలు నిరాఘాటంగా సాగే ఎల్‌సాల్వడార్‌లో బుకేలే అధ్యక్షపదవి చేపట్టిన తర్వాత సాధ్యమైనంతవరకూ కట్టడిచేసారు. మొత్తం 75 వేలమందికిపైగా గ్యాంగ్‌స్టర్లను అదుపులోకి తీసుకున్నారు. అయితే హక్కుల కార్యకర్తలు, అమాయకులు, మైనర్లు కూడా ఎక్కువ మంది ఉన్నారన్నారు. వీరంతా ఇప్పటికీ అమానవీయ స్థితిలో హింసకు గురవుతున్నట్లు హక్కులసంఘాలు వాపోతున్నాయి. ఎన్ని ఎలా ఉన్నా గత ఏడాది నిర్వహించిన సర్వేలో ఈ లాటిన్ అమెరికా దేశంలో బుకేలేకే పట్టం కట్టేందుకు ప్రజలు మరింత ధృఢసంకల్పంతో ఉన్నట్లు తేలింది. 1992వరకూ కొనసాగిన అంతర్యుద్ధంలో1.20లక్షలమంది అమాయక పౌరులు మరణించారని, గ్యాంగ్‌స్టర్లే ఇందుకు కారణమన్నవాదనను బుకేలే తెరపైకి తెచ్చారు. గత ఏడాది కూడా 154 మంది హత్యకు గురయ్యారు. లక్షమందిలో 2.4శాతం మంది హత్యలకు లోనవుతున్నట్లు సర్వేల్లో చెపుతున్నారు. 2015లో అయితే 106.3 మందిచనిపోయినట్లు

**గన్ని మోహన్**

తేలింది. నాలుగేళ్ల తర్వాత బుకేలే పదవీ పగ్గాలు చేపట్టిన తర్వాత 80శాతంవరకూ నియంత్రించగలిగారు. అంతర్జాతీయ సంక్షోభసర్వేగ్రూప్ (ఐసిజి) నివేదికల్లోనే బుకేలే వచ్చినతర్వాత నరహత్యలు తగ్గాయని చెప్పింది. ఆతర్వాత 2021 అసెంబ్లీ ఎన్నికల్లో బుకేలే మిత్రపక్షం గానాతో కలిసి 63 శాతం ఓట్లుసాధించారు. మొత్తం 61 స్థానాలు గెలిచాయి. 84సీట్ల పార్లమెంట్‌లో 56స్థానాల్లో గెలిచి ఏకైక మెజార్టీగా అవతరించింది. దీనితో బుకేలే పార్టీకి అడ్డేలేకుండాపోయింది. వ్యతిరేకత లేని చట్టాలను ఆమోదించే విధంగా బుకేలే పాలన కొనసాగించారు. ఒకదశలో దేశ కరెన్సీని అమెరికా డాలర్‌తోపాటు బిట్‌కాయిన్‌ను కూడా తీసుకురావాలనిచూసారు. అయితే ఐఎంఎఫ్‌తీవ్రంగా



నయీబ్ బుకేలే


వ్యతిరేకించడంతోప్రస్తుతం పెండింగ్‌లో ఉంది. ఆరోగ్యరంగంలో కొంతవెనుకబడే ఉందని చెప్పాలి. మలేరియా విజృంభణతో దేశ ప్రజానీకం అల్లాడుతోంది. మొత్తం పాలనలో క్రిమినల్ ముఠాలను నిర్మూలించే లక్ష్యంతోనే ఉన్న బుకేలే గత ఏడాది అత్యవసర పరిస్థితిని పొడిగించారు. అధ్యక్ష ఎన్నికలకు వస్తున్న ఎల్‌సాల్వడార్‌లో ఇప్పుడు తాత్కాలిక అధ్యక్షురాలు క్లాడియా రోడ్రిగ్స్‌డి గువేరా తాత్కాలిక అధ్యక్షురాలిగా కొనసాగుతున్నారు. పదవి తాత్కాలికమే అయినా సాల్వడార్ చరిత్రలో మొట్టమొదటి మహిళా అధ్యక్షురాలే అని ఈమెను పేర్కొనాలి. సెంట్రల్ అమెరికాలోని అతిచిన్న దేశంలో ఇన్ని ముఠాలున్నాయా అంటే అందరికీ ఆశ్చర్యం కలుగక మానదు. అత్యధికశాతం క్రైస్తవ జనాభా ఉన్న ఈ దేశంలో అధ్యక్షతరహా పాలన కొనసాగుతుంది. 1521నుంచి వలసరాజ్యాల గుప్పెట్లో కొనసాగిన ఈ ప్రాంతం స్పెయిన్ నుండి 1821 లోనే స్వాతంత్ర్యం పొందింది. అంతేకాకుండా చిన్నదేశం రాజరికపాలనను సైతం చవిచూసిందని చెప్పవచ్చు. తదనంతరం వామపక్ష భావజాలం పెరిగిన ప్రభుత్వాలు ఏర్పాటయ్యాయి. ప్రజల్లో చైతన్యం రావడంతో పలుపార్టీలు కూడా అవతరించాయి. మత్తుపదార్థాల వ్యాపారాలు, ముఠాలు పెచ్చుమీరడంతో నిత్యం హత్యల కూపంగా మారింది. ముఖ్యంగా మెక్సికో, స్పెయిన్‌లలో ఉన్న ముఠా గ్యాంగ్‌ల వాతా వరణం ఈ దేశాన్ని కూడా పట్టిపీడించింది. అందువల్లనే నయీబ్ బుకేలే తనపాలనలో ఎక్కువశాతం క్రిమినల్ గ్యాంగ్‌లను కట్టడిచేసేందుకే కేటాయించారు. ఆశించిన ఫలితాలను రాబట్టిన బుకేలే ఇప్పుడు ఆర్థికసంక్షోభం నివారించి ఆర్థికవృద్ధి వైపు నడిపించే దిశగా పాలనను గాడిలోకి తెస్తానని చెపుతున్నారు. సుస్థిరప్రభుత్వంతోనే సంస్కరణలు అమలుచేయడం ద్వారా ఎల్ సాల్వడార్‌ను సెంట్రల్ అమెరికాలోనే సుసంపన్న దేశంగా మారుస్తానని వాగ్దానాలు చేస్తున్నారు. గ్వాటెమాలా, హోండురాస్ దేశాల సరిహద్దుగా ఉన్నఈ చిన్న దేశంలో కేవలం 66.02 లక్షల జనాభా మాత్రమే ఉంది. ప్రతిచదరపుమైలుకు 840 మంది జీవిస్తున్నారు. గత ఏడాది జిడిపి 35,339డాలర్లుగా ఉంది. తలసరి ఆదాయం కూడా 5557 డాలర్లు అని అంచనావేసారు. అతి చిన్న సెంట్రల్ అమెరికా దేశంలో ముఠాలను, ముఠాతత్వాన్ని అంతమొందిస్తే ఆదేశంలో సుస్థిరత నెలకొంటుందన్న బలమైన వాదన వినిపిస్తోంది. ఆ దిశగా పాలన కొనసాగించేందుకే ఇప్పుడు నాయిబ్ బుకేలే తనవంతు కృషి కార్యాచరణ అమలు చేస్తున్నారు. హింస తగ్గితే దేశంలో శాంతిభద్రతలు వాటంతట అవే అమలవుతాయనేందుకు ఎల్‌సాల్వడార్‌ను ఉదాహరణగా తీసుకోవచ్చు. తన అప్రతిహత ఆధిపత్యపు పాలనతో ముఠా నిర్మూలన ఏకైక అజండాగా కొనసాగిస్తున్న బుకేలే తీరుకు జనం జేజేలు పలుకుతున్నారంటే ఎంతగా నరకం చూసారో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ●

# ఆచరణలో దూరమవుతున్న 'బేటీ బచావో'..!



మన్నారం నాగరాజు

మొన్న జాతీయ బాలికా దినోత్సంలో 'భేటీ బచావో..బేటీ పడావో' మన ప్రధాని నినాదం. పేరు గొప్ప, ఊరు దిబ్బకు ఇంతకు మించిన ఉదాహరణ మరేదీ ఉండదు. ప్రభుత్వ లెక్కలే దీనికిరుజువు. అభివృద్ధిలో ఎంతో ముందంజలో ఉన్నామని ఢంకాబజాయించి చెప్పుకుంటున్నా అమ్మాయిల పరిస్థితిలో మాత్రం ఏలాంటి మార్పులేదు. నేడు దేశంలో అమ్మాయిల బతుకే ప్రశ్నార్థకమైంది. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 7దశాబ్దాలు కావచ్చినా పిల్లలు పోషకాహార లోపంతో పిట్టల్లా రాలిపోతున్నారు. దేశంలో అధికార, ప్రతిపక్ష నాయకుల మధ్య ఒక అరుదైన సామీప్యత ఉండి వారి, వారిపిల్లలను కంటికి రెప్పలా కాపాడుకుంటారు. వారిక్షేమం, భవిష్యత్తు గురించి అవసరాలకి మించి జాగ్రత్తలు తీసుకుంటారు. అభం శుభం తెలియని ముక్కుపచ్చలారని పసిప్రాయాన్ని పసిమొగ్గ దశలోనే చిదిమేస్తున్నారు. పౌష్టికాహారలోపంతో చిన్నారుల జీవితాలకు అప్పుడే నిండు నూరేళ్లు నిండుతున్నాయి. ఈ సమస్య మన దేశంతోపాటు వర్ధమాన దేశాల్లో అధికమైంది. మనదేశంలో ఏటా 34 లక్షల మంది పిల్లలు పోషకాహార లోపంతో చనిపోతున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆహార కొరత తాండవిస్తోంది. జానెడు పొట్టను నింపుకోవడానికి పీడిత, తాడిత ప్రజలు వేస్తున్న ఆకలికేకలు ప్రభుత్వాలకు వినిపిస్తున్నాయా? ఆకలి దప్పులతో కోట్లాదిమంది తనువు చాలిస్తున్నారు. భారతేదేశంలో ఏటా సుమారు కోటి ఇరవై లక్షల మంది బాలికలు జన్మిస్తున్నారని లెక్కలు చెబుతున్నాయి. కానీ వారిలో పదిహేనేండ్లు వచ్చే సరికి సుమారు ముప్పై లక్షల మంది చనిపోతున్నారు. దీనికి బాలికల మీద ఉన్న చిన్నచూపే ప్రధాన కారణం. లింగసమానత్వం లేని దేశంలో అభివృద్ధి, సామాజిక మార్పు సాధ్యం కాదంటూ ఓవైపు ప్రచారం చేస్తూనే అమ్మాయిలపై వివక్ష చూపిస్తున్నారు. ఒక ప్రక్కన బేటీ బచావో..బేటీపడావో అంటున్న ప్రధాని మోడీ పాలనలో చిన్నారులు మాయమైపోతున్నారు. కనీసం వారు ఎక్కడ ఉన్నారు ?ఎలా ఉన్నారు?అసలు ప్రాణాలతో బతికి ఉన్నారా లేక తెలియక తల్లిదండ్రులు లోలోన కుమిలిపోతున్నారు. తాజాగా ఎన్సీ ఈ ఆర్బీ విడుదలచేసిన నివేదికల్ని పరిశీలిస్తే ఆ కుటుంబాలు ఎంతగా ఆవేదన చెందుతున్నాయో స్పష్టంమవుతోంది. దేశంలో 2018తర్వాత అదృశ్యమైపోతున్న చిన్నారుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. జాతీయ నేర రికార్డుల బ్యూరోతాజా నివేదిక ప్రకారం 47వేలమంది చిన్నారుల ఆచూకీ తెలియలేదు. వారికి 71.4శాతం మంది మైనర్ బాలికలేనని ఆ నివేదికల తెలిపింది. కనిపించకుండా పోయిన బాలబాలికల సంఖ్య 2022తో కలిపి ఐదు సంవత్సరాల కాలంలో బాగాపెరిగింది. 2021తో పోలిస్తే 2022లో వీరిసంఖ్య 7.5శాతం పెరిగింది. 2020లో కంటే 2021లో 30.8శాతం పెరిగింది. అయితే 2019తో పోలిస్తే 2020లో 19.8శాతం తగ్గింది. కానీ2018లో కంటే 2019లో 8.9 శాతం 2017లో పోలిస్తే 2018లో 5.6శాతం పెరిగింది. ఆచూకీ తెలియకుండా పోయిన చిన్నారులతో ఆయారాష్ట్రాల అధికారులు కొందరి ఆచూకీ తెలుసుకున్నప్పటికీ గణాంకాలలో తేడామాత్రం అధికంగానే ఉంది. భారత్‌లో జరిగిన నేరాలపై ఎన్సీఆర్బీ ఈనెల 3న తన వార్షిక నివేదికను విడుదల చేసింది. దీని ప్రకారం గత సంవత్సరంలో 20,380 మంది బాలురు, 62,946 మంది బాలికలు, 24 మంది ట్రాన్స్‌జెండర్లు(మొత్తం 83,350 మంది కనిపించకుండా పోయారు. మొత్తం మీద 20,254మంది బాలురు 60,281 మందిబాలికలు, 26 మంది ట్రాన్స్‌జెండర్ల (మొత్తంలో 80,561 మంది) ఆచూకీ లభించింది. ఆచూకీ తెలియకుండా పోయినా చిన్నారులకు సంబంధించి పాటిస్తున్నా ప్రామాణిక నిబంధనల ప్రకారంమైనర్ బాలుడు లేదా బాలిక కన్పించడం లేదన్న సమాచారం అందుకున్న తర్వాత పోలీసులు ప్రాథమిక విచారణ జరిపి, నిర్ధారించుకుంటారు. ఐపీసీసెక్షన్ 363 కింద కేసునమోదు చేస్తారు.



2022లో కిడ్నాపుకు గురైన 76,069 మంది పిల్లల్లో 62,099 మంది బాలికలే. కిడ్నాపుకు గురైన వారిలో (ఐదు సంవత్సరాలలోకలిపి) 51,100 మంది మైనర్ల ఆచూకీ తెలియలేదు. వీరిలో 40,219 మంది అంటే 78.7శాతం మంది బాలికలు కనిపించకుండా పోయిన పిల్లల కేసుల్ని కిడ్నాపింగ్ కేసులు కేటగిరిలో చేరుస్తారు. ఈ కేటగిరి కింద 2020లో 29,364, 2019-529,243, 2018-24,429 నమోదయ్యాయి. అదృశ్యమైపోయిన చిన్నారుల విషయంలో మరింత దృష్టిసారించాలని ఢిల్లీ మాజీ పోలీసు కమిషనర్ ఎస్ఎన్ శ్రీవాత్సవచెప్పారు. వీధుల్లో తిరిగే చిన్నారులు కిడ్నాపర్లకు లక్ష్యంగా మారుతున్నారని, వారిని అపహరించి విక్రయించడమో, వ్యభిచారంలోకి దించడమో లేదా ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాలకు వాడుకోవడమో జరుగుతోందని తెలిపారు. ఆచూకీ తెలియని చిన్నారులను వెతికిపట్టుకోవడానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కన్పించకుండా పోయినా చిన్నారుల ఆచూకీని కనిపెట్టడంలో విజయం సాధించిన పోలీస్‌సిబ్బందికి ప్రోత్సహకాలు అందించాలని అన్నారు. కాగా ఇలాంటి కేసుల విచారణలో తొలి 24 గంటలే కీలకమని స్వచ్ఛంద సంస్థ శక్తివాహినిలో పనిచేస్తున్నా సామాజిక కార్యకర్త రిషికాంత్ చెప్పారు. అదృశ్యమవుతున్న చిన్నారుల సంఖ్య పశ్చిమబెంగాల్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో అధికంగా ఉంది. గతసంవత్సరం బెంగాల్‌లో అత్యధికంగా 12,455 మంది ఆచూకీ తెలియకుండా పోగా 11,352 మంది చిన్నారులతో మధ్యప్రదేశ్ రెండోస్థానంలో నిలిచింది. 2021, 2020, 2019, 2018 సంవత్సరాలలో మాత్రం మధ్యప్రదేశ్ మొదటి స్థానంలో ఉండగా బెంగాల్ ఆ తర్వాతిస్థానంలో నిలిచింది. 2021, 2020, 2019, 2018 సంవత్సరాలలో మాత్రం మధ్యప్రదేశ్ మొదటి స్థానంలో ఉండగా బెంగాల్ ఆ తర్వాతిస్థానంలో నిలిచింది. 2022లో కనిపించకుండా పోయిన వారిలో ఇప్పటి వరకూ ఆచూకీ దొరకని చిన్నారులసంఖ్య ఎక్కువగానేఉంది. అత్యధిక మంది మహిళలైన వారి చేతుల్లోనే లైంగిక దాడికి గురవుతున్నారు. కంటికి రెప్పలా కాపాడాల్సిన వారే కాటేస్తుంటే బయటకు చెప్పుకుంటే పరువుపోతుందని నొళ్లునొక్కేస్తున్నారు. ఇంకొందరు ఇల్లు మొదలు ఆఫీసు వరకు మహిళలకు ఎక్కడా రక్షణ లేకుండా పోతున్నదని నేషనల్ క్రైం రికార్ట్స్ బ్యూరో (ఎన్సీ ఆర్బీ)నివేదిక వెల్లడించింది. 2022లో దేశవ్యాప్తంగా అత్యాచార కేసులు 96.6శాతం నమోదయ్యాయి. 18-30 ఏళ్ల వారిపై అత్యధికంగా 21,063 కేసులు నమోదుకావడం ఆందోళన కలిగిస్తున్నది. మొత్తం 31,516- 31,982 మంది బాధితులు ఉన్నట్టు ఎన్సీఆర్బీ తెలిపింది. మహిళలపై జరుగుతున్న లైంగికదాడి కేసులను పరిశీలిస్తే.. ఎక్కువగా తెలిసినవారు, సహోద్యోగులు, యజమానులు, కుటుంబ సభ్యులు, బంధువులే అధికం! 2,324 మంది కుటుంబ సభ్యుల చేతుల్లో లైంగిక దాడికి గురయ్యారంటే ఆవేదన కలుగక మానదు. వీరందరూ తమంతట తాము బయటకు వచ్చి ఫిర్యాదు చేసినవారు. ఫిర్యాదు చేయనివారి సంఖ్య ఇంతకు మించి ఉండే అవకాశంఉంది. దేశవ్యాప్తంగా గుర్తు తెలియని వ్యక్తుల చేతుల్లో 1,062 మంది లైంగిక దాడికి గురయ్యారు. 2022లో నమోదైన 31,516 అత్యాచార కేసుల్లో 14,582 కేసులు స్నేహం, ప్రేమ, పెండ్లి పేరిట జరిగాయి. 248 లైంగిక దాడి, హత్యా/ సామూహిక లైంగిక దాడికేసులు నమోదైనట్లు ఎన్సీఆర్బీ తెలిపింది. ఇదే కేటగిరిలో పెండింగ్ కేసులు కలిపి మొత్తం 464 కేసులు నమోదయ్యాయి. మొత్తంగా దేశంలో 2022 తెలంగాణాలో 523 మంది అరెస్టు అయ్యారు. 2022లో తెలంగాణ 814 లైంగికదాడి కేసులు నమోదుకాగా, 523మంది అరెస్టయ్యారు. రాష్ట్రంలో నమోదైన మొత్తం కేసుల్లో 812మంది తెలిసిన వారిచేతుల్లో అఘాయిత్యానికి గురయ్యారు. మిగతా రెండు కేసుల్లో నిందితులు గుర్తుతెలియనివారే. అత్యాచార బాధితులను గుర్తించేందకు వారిలో చైతన్యం కల్పించేందుకు తెలంగాణ పోలీసు 'విమెన్ సేఫ్టీవింగ్'ను ఏర్పాటు చేసింది. మహిళలకోసమే షీటీమ్స్, భరోసా సెంటర్లు, హ్యూమన్ ట్రాఫికింగ్, పని ప్రదేశాల్లో వేధింపులు అరికట్టేందుకు 'సాహస్' వంటి వ్యవస్థలను విజయవంతంగా అమలు చేస్తున్నది. 'సమాజంలో మార్పురావాలి, ఇలాంటి దాడులను అరికట్టేందుకు ప్రజల్లో అవగాహన పెరగాలి. పోక్సో యాక్ట్ కింద బాధితలకు న్యాయం చేసేలాచూడాలి. శిశు సంక్షేమశాఖ షీటీమ్స్ భరోసాసెంటర్ సంయుక్తంగా కేసులు దర్యాప్తు చేయాలి. ●

# బీహార్ కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు

## కీలక శాఖలు ఇంకా సిఎం నితీశ్ వద్దనే..



**పాట్నా, ఫిబ్రవరి 3:** తొమ్మిదోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన జెడియు అధిపతి నితీష కుమార్ కొత్త మంత్రులకు శాఖలను కేటాయించారు. కీలకమైన హోంశాఖను తనవద్దనే ఉంచుకున్నారు. మిత్రపక్షం బిజెపికి ఈసారి ఆర్థిక శాఖను కేటాయించారు. నితీష్‌కుమార్ హోం శాఖతో పాటు కేబినెట్ సెక్రటేరియట్,ఎన్నికలు, విజిలెన్స్, సాధారణపరిపాలన ఇతర మంత్రులకు కేటాయించని అన్ని శాఖలు సిఎం పరిధిలోనే ఉన్నాయి. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు సామ్రాట్‌చౌదరి డిప్యూటి సిఎంగా ఎంపికయిన సంగతి తెలిసిందే. ఆయనకు ఆర్థికశాఖ కేటాయించారు. ఈశాఖను బిజెపి ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రతిసారి దక్కించుకుంటున్న సంగతి తెలిసిందే. అంతకుముందు కుమార్ మహాఘటబంధన్‌తో ప్రభుత్వం నడిపారు. కాంగ్రెస్, ఆర్జెడిలతో కలుపుకుని నడిపిన ప్రభుత్వంలో జెడియువద్దనే ఆర్థిక, ఆరోగ్య శాఖలున్నాయి. ఇపుడు బిజెపి చౌదరికి ఫైనాన్స్ తోపాటు ఆరోగ్య శాఖలు కూడా కేటాయించారు. బీహార్‌లో అధికారం పంచుకున్నపుడల్లా బిజెపికి ఈ రెండు కీలక శాఖలు దక్కుతూ వస్తున్నాయి. వాణిజ్యపన్నులు, పట్టణాభివృద్ధి, హౌసింగ్, క్రీడలు, పంచాయతీరాజ్, పశుసవంర్థకశాఖ, మత్స్యశాఖలోపాటు న్యాయశాఖలు కూడా కేటాయింపులుజరిపారు.

చౌదరి సహచరుడు విజయ్‌కుమార్ సిన్హాకూడా డిప్యూటిసిఎంగా బాధ్యతలుచేపట్టారు. ఆయనకు వ్యవసాయం, రోడ్లనిర్మాణం,రెవెన్యూ భూసంస్కరణలు, గనులు, భూగర్భవనరులశాఖ, చెరకు, కార్మికవనరులు, కళలు సాంస్కృతికవిభాగం, యువజన వ్యవహారాలు, చిన్ననీటినవరులు, ప్రజారోగ్య ఇంజనీరింగ్‌శాఖను కేటాయించారు. ఇక సీనియర్ బిజెపి నాయకుడు ప్రేమ్‌కుమార్ బిజెపిమూడో నేతగా ఒబిసి కేటగిరీలో మంత్రి పదవి దక్కించుకున్నారు. సహకారశాఖ; ఒబిసి, పూర్తిగా వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఉపద్రవ నిర్వహణ, పర్యాటకశాఖ, పర్యావరణం వాతావరణమార్పులుశాఖలు కేటాయించారు. జెడియు నేత విజయ్‌కుమార్ చౌదరికి పార్లమెంటరీ వ్యవహారాలు, జలవనరులు, రవాణా, భవననిర్మాణం, విద్య, సమాచారం, ప్రభుత్వ వనరుల శాఖలు కేటాయించారు. ఇక జెడియు నేత బిజేంద్ర యాదవ్‌కు విద్యుత్‌శాఖను కేటాయించారు. ఆశాఖతోపాటుప్రణాళిక అభివృద్ధి. మద్యనిషేధం, ఎక్సైజ్‌శాఖలు, గ్రామీణ ప్రజా పనులు, మైనార్టీ వ్యవహారాలు కేటాయించారు. జెడియు నాయకుడు శ్రావణ్‌కుమార్ గ్రామీణ సంక్షేమం, సామాజిక సంక్షేమం ఆహారం వినియోగవ్యవహారాలు వంటివి కేటాయించారు. ఇక హిందూస్థానీ ఆవామ్ మోర్చాకు ఎస్సీ ఎస్టీ సంక్షేమం.ఐటిశాఖలు కేటాయించారు. స్వతంత్ర ఎమ్మెల్యే సుమిత్‌కుమార్‌సింగ్‌కు సైన్స్ టెక్నాలజీ, సాంకేతిక విద్యాశాఖలు నిర్వహిస్తారు.

### ఇమ్రాన్, సతీమణి బుష్రాకు
# ఏడేళ్ల జైలు



**పెషావర్, ఫిబ్రవరి 3:** దేశ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌ను కేసులు వెంటాడుతున్నాయి. వరుసగా మూడో కేసులో కూడా ఇమ్రాన్ కుటుంబసభ్యులకుసైతం శిక్షలు పడుతున్నాయి. ఇమ్రాన్‌ఖాన్‌తోపాటు ఆయన భార్య బుష్రా ఖాన్‌కు కూడా ఏడేళ్ల జైలుశిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పు చెప్పింది. చట్టవ్యతిరేకంగా వివాహంచేసుకున్నారని కోర్టు జైలుశిక్షను విధించింది. అంతేకాకుండా ఈనెలలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఇమ్రాన్ పోటీచేయకుండా ఎన్నికల్లో పోటీకి అనర్హత వేటు కూడా వేసింది. 2018లో ఇమ్రాన్ చేసుకున్న వివాహం చట్టాలను ఉల్లంఘించారని కోర్టు అభిప్రాయపడింది. 71 ఏళ్ల ఇమ్రాన్ ఖాన్ ఇటీవలే పదేళ్ల జైలుశిక్షను ఎదుర్కొన్నాడు. సిఫర్‌కేసులో ఆయనకు ఈశిక్ష పడింది. అలాగే ప్రభుత్వ హోదాలో వచ్చిన బహుమతులను అక్రమంగా విన్రకయించారన్న అభియోగాలపై ఆయనభార్యతోపాటు ఇమ్రాన్‌కు కూడా 14 ఏళ్ల జైలుశిక్ష పడింది.బుష్రా ఖాన్ మొదటిభర్తకు విడాకులిచ్చిన తర్వాత ఇస్లామ్ మతం నిర్దేశించిన కాలవ్యవధిని పాటించలేదని, ఇద్దత్‌కులోపే వారు వివాహంచేసుకోవడం చట్ట విరుద్ధంగా కోర్టు పరిగణించింది. ఈలోపే నిఖా చేసుకున్నారని 2018 జనవరిలోనే వీరి వివాహం జరిగిందని, రహస్యంగా పెళ్లిన చేసుకున్నారని కోర్టు విచారణచేసింది. అలాగే మొట్ట మొదటిసారిగా ప్రధాని అయ్యే ఏడునెలల ముందే వీరికివివాహంజరిగింది. ఇద్దత్‌కు ముందే వీరి వివాహం జరిగిందా లేక వ్యవధిముగిసాకా చేసుకున్నారా అన్నది అప్పట్లో నిర్ధారణ కాలేదు. ముందు ఇమ్రాన్ పార్టీ ఆరోపణలు తిరస్కరించినా తర్వాత కొన్ని వారాలకు నిర్ధారించింది. అయితే ఖాన్ దంపతులు మాత్రం తామెలాంటి అవకతవకలకు పాల్పడలేదని ప్రకటించారు. రావల్పిండిలోని గ్యారిసన్ సిటీ జైలులో ఇమ్రాన్ శిక్ష అనుభవిస్తుంటే ఇపుడు ఆయన భార్యను ఇస్లామాబాద్‌లోని వారికున్న కొండపైనున్న భవనంలోనే శిక్షను అనుభవించేందుకు అనుమతించారు.

## ఇంట్లోనే ఆత్మహత్య చేసుకున్న మహిళా జడ్జి



**బదయూన్(యూపి), ఫిబ్రవరి 3:** ఉత్తరప్రదేశ్‌లోని ఒక సివిల్‌కోర్టు న్యాయమూర్తి తన ఇంట్లోనే ఆత్మహత్యచేసుకున్న ఉదంతం వెలుగులోకి వచ్చింది. బదయూన్‌లోని ఆమెకు ప్రభుత్వం కేటాయించిన నివాసంలోనే ఆత్మహత్యకు పాల్పడింది.జస్టిస్ జ్యోత్స్న రాయ్ వాస్తవానికి మావు ప్రాంత నివాసి. అయితే ఆమెకు ఏడాది క్రితమే బదయూన్‌లో పోస్టింగ్ ఇచ్చారు. శనివారం ఉదయం తలుపు తట్టిన ఆమె సన్నిహితులు, సిబ్బంది ఎంతకూ జవాబు రాకపోవడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఆత్మహతకకు పాల్పడినట్లు సమాచారంఅందడంతో జిల్లా జడ్జి, సీనియర్ పోలీస్ సూపరింటెండెంట్, ఇతర న్యాయ అధికారులు జడ్జి నివాసానికి చేరుకున్నారు. అలాగే ఒక ఫోరెన్సిక్‌బృందాన్ని కూడా రప్పించారు. నమూనాలను సేకరించి ప్రయోగ శాలకు పంపించారు. ఏడాదిక్రితమే అయోధ్య నుంచి బదయూన్‌కు బదలీపై జస్టిస్ రాయ్ వచ్చారు. ఆమెకు ఇది రెండోపోస్టింగ్ కావడం గమనార్హం. జడ్జి ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం గుప్పుమనడంతో భారీఎత్తున సిబ్బంది, న్యాయవాదులు ఆమె నివాసం వద్దకు చేరుకున్నారు. ఆత్మహత్యకు గల కారణాలపై దర్యాప్తుచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు ఆమె బంధువులను పిలిపించి ఆరాతీస్తున్నారు.

### రాహుల్ పోరాటం ఫలించకపోతే
# ప్రజలకు కష్టాలే: ఖర్గే



**న్యూఢిల్లీ:** మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడేందుకే రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారని కాంగ్రెష్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. ఒకవేళ ఈ పోరాటం విఫలమైతే మోడీ ప్రభుత్వ హయాంలో ప్రజలకు కష్టాలు తప్పవన్నారు. పార్టీలో ఏ ఒక్కరూ తీసుకోని సాహసోపేత నిర్ణయం రాహుల్ తీసుకున్నారని కొనియాడారు. ఈ మేరకు తూర్పు ఢిల్లీలో జరిగిన 'న్యాయ్ సంకల్ప్ సమ్మేళన్'ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. యువత, మహిళలు, రైతులు, పేదలకు న్యాయం జరగాలన్న ఉద్దేశంతో రాహుల్ భారత్‌జోడో న్యాయ్ యాత్ర చేపట్టారని ఖర్గే అన్నారు. ప్రతికూల,శీతల వాతావరణంలో ఈ యాత్ర కొనసాగుతోందన్నారు. బిజెపి అన్యాయాలకు వ్యతిరేకంగా ఈపోరాటం అని చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని, దేశ రాజ్యాంగాన్ని రక్షించడానికి కాంగ్రెస్ చేస్తున్న ఈ పోరాటానికి మద్దతు ఇవ్వకపోతే మోడీకి బానిసలుగా మిగిలిపోవల్సి ఉంటుంది' అని ఖర్గే అన్నారు.యువత ఉద్యోగాలు, నల్లధనం వెనక్కి రప్పిస్తామంటూ బూటకపు హామీలతో మోడీ గద్దెనెక్కారని ఖర్గే విమర్శించారు.

ఇచ్చినహామీలను అమలు చేయక పోవడమే మోడీ గ్యారెంటీ అని ఎద్దేవా చేశారు. ఆపార్టీకి వ్యతిరేకంగా ఎవరైనామాట్లాడితే కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆరోపించారు. ప్రతిపక్షానికి చెందిన 411 మంది శాసనకర్తలపై కేసులు పెట్టి బిజెపి జైలుకు పంపిందన్నారు. విపక్షపార్టీ చేస్తున్న కుటిలయత్నాలు ఎంతమాత్రం ఫలించవన్నారు. ఢిల్లీలో బూత్ స్థాయిలో పార్టీ బలోపేతానికి నేతలు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపు నిచ్చారు.

## పంజాబ్ గవర్నర్ పురోహిత్ రాజీనామా



**హర్యానా:** పంజాబ్ గవర్నర్ బన్వరీల్ పురోహిత్ తన పదవికి రాజీనామా చేశారు. పంజాబ్ గవర్నర్ పదవికి,కేంద్ర పాలిత ప్రాంతం ఛండీఘర్ అడ్మినిస్ట్రేటర్ పదవికి వ్యక్తిగత కారణాలవల్ల రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముకు పంపిన రాజీనామా పత్రంలో.. తన రాజీనామాను దయచేసి అంగీరించాలని కోరారు. ముఖ్యమంత్రి భగవంత్ మాన్ నేతృత్వంలోని ఆప్ ప్రభుత్వం పంపినట్లు బిల్లులను ఆమోదించటంలో జాప్యం చేస్తున్న నేపథ్యంలో బన్వరీలాల్ పురోహిత్ గవర్నర్ పదవి రాజీనామా చేశారు.

నవంబర్ 10,2023లో పంజాబ్ అసెంబ్లీ పంపిన ఐదు బిల్లులను బన్వరీలాల్ పురోహిత్ ఆమోదం తెలపకుండా జాప్యం చేశారు. దీంతో పంజాబ్ ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు ప్రభుత్వం పంపిన బిల్లులను ఆమోదించకుండా జాప్యం చేయడాన్ని నిలదీసింది. అప్పటి నుంచి పంజాబ్ ప్రభుత్వానికి.. గవర్నర్ బన్వరీలాల్ పురోహిత్ మధ్య ప్రతిష్టంభన కొనసాగుతోంది. బన్వరీలాల్ చండీఘర్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను కలిశారు.మరసటి రోజు నుంచి గవర్నర్ పదవికి రాజీనామా చేయటంపై చర్చజరుగుతోంది.

## కోటాలో విద్యార్థి ఆత్మహత్య.. హాస్టల్ సీజ్

**జైపూర్, ఫిబ్రవరి 3:** రాజస్థాన్ కోటాలో విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు జిల్లా యంత్రాంగం ఆదేశాలు జారీ చేశారు.వివిధ పోటీ పరీక్షల కోచింగ్ సెంటర్లకు ప్రసిద్ధిచెందిన రాజస్థాన్‌లోని కోటా'లో విద్యార్థుల వరుస ఆత్మహత్యలు కలవర పెడుతున్నాయి. వీటిని నివారించేందుకు జిల్లా యంత్రాంగం జారీ చేసిన మార్గదర్శకాలను ఉల్లంఘించిన ఓ హాస్టల్‌ను అధికారులు శనివారం సీజ్‌చేశారు. వారి వివరాల మేరకు ..నీట్‌కు సన్నద్ధమవుతున్న ఓ విద్యార్థి ఇటీవ తన హాస్టల్ గదిలో ఫ్యానుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. రాజీవ్‌గాంధీ నగర్‌లో జరిగిన ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టాల్సిందిగా జిల్లా కలెక్టర్ రవీంద్ర గోస్వామి ఆదేశించారు. రాజీవ్‌గాంధీ నగర్‌లో జరిగిన ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టాల్సిందిగా జిల్లా కలెక్టర్ రవీంద్ర గోస్వామి ఆదేశించారు. విద్యార్థి మరణించిన హాస్టల్‌లో స్ప్రింగ్ ఫ్యాన్లు లేకపోవడంతో అధికారులు దాన్ని సీజ్ చేశారు. ఆ హాస్టల్‌లో 32 గదులు ఉండగా..10 గదుల్లో విద్యార్థులున్నారు. మిగిలిన గదుల్లోని వారిని వేరే చోటుకి తరలించినట్లు అధికారులు తెలిపారు.

## దేశంలో కరోనా తాజా కేసులు 159
## మరో ముగ్గురు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి3:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 159 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ముగ్గురు మృతి. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,25,951కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,91,097 మంది కోలుకోగా 1400 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,454కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,75,256 కి చేరగా,80,26,450మంది వరకు కోలుకున్నారు.1,48,585 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,17,507కి చేరింది.అందులో 68,45,354మంది కోలుకున్నారు. 72,102 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,95,290కి చేరింది. అందులో 40,54, 721మంది కోలుకున్నారు. 40,396మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,11,535కి చేరింది. అందులో 35,73,427మంది కోలుకున్నారు. 38,086మంది మరణించారు.

### సిఎంకు సన్నిహిత నేతను
# పోలీస్ స్టేషన్‌లో కాల్చేసిన ఎమ్మెల్యే!



## మహారాష్ట్రలో సంచలనం

**ముంబయి, ఫిబ్రవరి 3:** మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేకు చెందిన శివసేన అధినేతపై బిజెపి ఎమ్మెల్యే కాల్పులు జరిపిన ఘటన కలకలం రేపింది. భూవివాదానికి సంబంధించి బిజెపి ఎమ్మెల్యే గణపత్ గైక్వాడ్ అర్ధరాత్రి పోలీస్ స్టేషన్‌లోనే సిఎం ఏక్‌నాథ్ షిండే వర్గంలోని శివసేన నాయకుడు మహేశ్ గైక్వాడ్‌పై కాల్పులు జరపడం కలకలం రేపింది. బిజెపి ఎమ్మెల్యే గణపత్ గైక్వాడ్ అరెస్టు అయ్యాడు. మహారాష్ట్రలోని థానే జిల్లా ఉల్లాసబగరలోని హిల్ లైన్ పోలీస్‌స్టేషన్ వద్ద శివసేన నాయకుడు మహేష్‌గైక్వాడ్ మద్దతుదారులపై బిజెపి ఎమ్మెల్యే గణపత్ గైక్వాడ్ మద్దతుదారులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో మహేష్‌గైక్వాడ్ తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చేరాడు. శివసేన నాయకుడు మహేష్ గైక్వాడ్ పరిస్థితి విషమంగా ఉంది. ఈ కాల్పుల్లో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారని పోలీస్ అధికారులు తెలిపారు. ముంబయి నగరానికి 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న కళ్యాణ్ ఈస్ట్ నియోజకవర్గం నుంచి గణపత్ గైక్వాడ్ ఎమ్మెల్యేగా పోటీ చేసి విజయం సాధించాడు. మహారాష్ట్ర ప్రభుత్వంలో బిజెపి, ఏక్‌నాథ్ షిండే శివసేన పార్టీలు పొత్తు పెట్టుకుని అధికారంలో ఉన్నాయి. ఇరువర్గాలు ఉల్లాసనగర్‌లోని హిల్‌లైన్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని భూవివాదానికి సంబంధించి ఒకరి మీద ఒకరు ఫిర్యాదులు చేసుకున్నారు. ఆ సమయంలో ఇరువర్గాల మధ్య వాగ్వాదానికి దారితీసింది. బిజెపి ఎమ్మెల్యే గణపత్ గైక్వాడ్‌తో పాటు అతని అనుచరులు శివసేన నాయకుడు మహేష్‌గైక్వాడ్‌పై కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో గాయపడిన శివసేన నాయకుడు మహేష్‌గైక్వాడ్‌తో పాటు అతని మద్దతుదారులను ఆసుపత్రికి తరలించారు. మహేష్‌గైక్వాడ్ శరీరం నుంచి అయిదు బుల్లెట్లను బయటకు తీశామని, అతని పరిస్థితి విషమంగా ఉందని పోలీస్ అధికారులు అంటున్నారు.

ఈ ఘటన తర్వాత అరెస్టుఅయిన బిజెపి ఎమ్మెల్యే గణపత్ గైక్వాడ్ మీడియాతో మాట్లాడుతూ మహేష్‌గైక్వాడ్ కబ్జా చేసినట్లు చెబుతున్న భూమికి సంబంధించిన సమస్య ఉందని తన కుమారుడితో దురుసుగా ప్రవర్తించడంతో ఆత్మరక్షణ కోసం కాల్పులు జరిపానని చెప్పాడు. మహేష్‌గైక్వాడ్, బిజెపి ఎమ్మెల్యే గణపత్ గైక్వాడ్ మధ్య అనేక వివాదాలున్నాయని, దీంతో ఫిర్యాదు చేసేందుకు హిల్‌లైన్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చారని, కానీ గణపత్ గైక్వాడ్ చర్చల సమయంలో మహేష్ గైక్వాడ్, అతని సహచరులపై కాల్పులు జరిపాడని, ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ సుధాకర్ పఠారే మీడియాకు తెలిపారు.

## మా ఫిషింగ్ బోట్లను ఎందుకు అడ్డుకున్నారు?
### భారత్‌కు మాల్దీవుల విదేశాంగశాఖ లేఖ



**మాలే, ఫిబ్రవరి 3:** భారత్ మాల్దీవులమధ్య సంబంధాలు, సాన్నిహిత్యం మరింతగా క్షీణిస్తోంది. భారత సైనిక బలగాలు తమ దీవులను వదిలి వెళ్లాలని అధ్యక్షుడు మహ్మద్ మొయిజ్జు గడువు విధించిన సంగతి తెలిసిందే. తాజాగా తమ దేశానికి చెందిన ఫిషింగ్ బోట్లను భారత్ బలగాలు అడ్డుకున్నాయని ఎందుకు ఇలా చేయాల్సి వచ్చిందో వివరాలివ్వాలని భారతప్రభుత్వాన్ని కోరింది. ఈమేరకు ఆదేశ విదేశాంగశాఖ అధికారికలేఖరాసింది. తమ ప్రాదేశిక జలాల్లో చేపల వేట కొనసాగిస్తే అడ్డగించాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించింది. గతనెల 31న ప్రత్యేక వాణిజ్యజోన్‌లో మాల్దీవులకు చెందిన మూడు ఫిషింగ్ బోట్లను ఇండియన్ కోస్టుగార్డు అడ్డగించినట్లు లేఖలో పేర్కొంది. మాల్దీవుల ఈ ఈఈజడ్‌పరిధిలో వేటసాగిస్తున్న బోట్లను ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా అంతర్జాతీయ సముద్రజలాల చట్టాలను ఉల్లంఘించి ఎందుకు అడ్డగించాల్సి వచ్చిందో తెలియజేయాలని పట్టుబట్టింది. కోస్టుగార్డుకు చెందిన 246, 253 బృందాలు ఈఘటనకు పాల్పడ్డాయని మాల్దీవులు ప్రభుత్వం ఆరోపించింది. మాల్దీవుల అధ్యక్షుడుగా మహ్మద్ మొయిజ్జు బాధ్యతలు చేపట్టిప్పటి నుంచి భారత్‌తో సంబంధాలు అంతంత మాత్రంగానే ఉంటున్నాయి. గత అధ్యక్షుడు ఇబ్రహీం అహనమద్‌సోలేహ్ భారత్ అనుకూల విదానాలు అవలంభించగా మొయిజ్జుమాత్రం చైనా బాటలో నడుస్తున్నారు. ఈ క్రమంలోనే చైనా పరిశోధక నౌకను కూడా తమ జలాల్లోకి అనుమతించారు. దీనిపై భారత్ అభ్యంతరం వ్యక్తంచేస్తే తమఅనుమతితోనే వచ్చిందని సమర్థించుకుంటూ చైనాను వెనకేసు కుని వచ్చారు.

## బలపరీక్షకు హాజరయ్యేలా హేమంత్ సోరెన్‌కు కోర్టు అనుమతి



**రాంచీ, ఫిబ్రవరి 3:** చంపయి సోరెన్ ముఖ్యమంత్రిగా కొత్తగా కొలువుదీరిన ఝార్ఖండ్ ప్రభుత్వం ఈ నెల 5న బలపరీక్షకు సిద్ధమైంది. సోమవారం నుంచి రెండురోజులపాటు అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నారు. ప్రస్తుతం ఇడి కస్టడీలో ఉన్న మాజీ సిఎం హేమంత్ సోరెన్ ఈ బలనిరూపణలో పాల్గొనేందుకు వీలుగా అసెంబ్లీ సమావేశానికి హాజరయ్యేందుకు రాంచీలోని ప్రత్యేక కోర్టు అనుమతించింది. ఈ మేరకు ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన అక్రమ నగదు చెలామణి చట్టం న్యాయస్థానం శనివారం అనుమతులు జారీ చేసింది.

భూ కుంభకోణానికి సంబంధించి మనీలాండరింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న హేమంత్ సోరెన్‌ను ఇడి అరెస్టు చేసింది. పిఎంఎల్‌ఎ కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయస్థానం ఆయనకు అయిదు రోజుల ఇడి కస్టడీ విధించింది. మరోవైపు అసెంబ్లీ ప్రత్యేక సమావేశాల్లో తొలిరోజే బల నిరూపణకు జెఎంఎం నేతృత్వంలోని సంకీర్ణ కూటమి సిద్ధమైనట్లు మంత్రి అలంగీర్ వెల్లడించారు. శాసనసభలో మొత్తం 81 మంది ఎమ్మెల్యేలు ఉండగా జెఎంఎం నేతృత్వంలోని కూటమికి 48 మంది సభ్యుల బలం ఉంది. వీరిని కాపాడుకునే యత్నంలో భాగంగా 40 మంది ఎమ్మెల్యేలను ఇప్పటికే హైదరాబాద్‌కు తరలించారు.

## అమెరికన్లకు హాని చేస్తే ఇలాగే ఉంటుంది
### ప్రతికార దాడులపై బైడెన్



**వాషింగ్టన్, ఫిబ్రవరి 3:** ఇటీవల జోర్డాన్‌లో అమెరికా సైనిక క్యాంపస్‌పై జరిగిన డ్రోన్ దాడికి అగ్రరాజ్యం ప్రతీకార దాడులు ప్రారంభించింది. ఇరాన్ సిరియాలోని ఇరాన్ మద్దతు గల మిలిటెంట్లు, ఇరాన్ రివల్యూన్ గార్డుల స్థావరాలను లక్ష్యంగా చేసుకుని యుద్ధ విమానాలతో విరుచుకపడింది. ఈ దాడులపై తాజాగా జో బెడెన్ స్పందించారు తాము ఘర్షణలు కోరుకోవడం లేదని కానీ అమెనికన్లకుహాని కలిగిస్తే మాత్రం ప్రతిచర్య ఇలాంటే ఉంటుందని స్పష్టం చేశారు.

'మధ్యప్రాచ్యం లేదా ప్రపంచంలో ఎక్కడైనా సరే ఘర్షణలు జరగాలని మేం కోరుకోవట్లేదు. కానీ, మాకు నష్టం కలిగించాలని చూసే వారు ఒక్క విషయం గుర్తుంచుకోవాలి. అమెరికన్లకు హాని చేస్తే మేం కచ్చితంగాప్రతిస్పందిస్తాం' అని బైడెన్ ఓ ప్రకటనలో వెల్లడించారు. రానున్న రోజుల్లో తమ టార్గెట్లపై మరిన్ని భీకర దాడులుంటాయని హెచ్చరించారు.ఈ దాడులను ఇరాక్ మిలిటరీ తీవ్రంగా ఖండించింది. తమ సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించడమేనని దుయ్య బట్టింది.

అయితే, దీనిపై పెంటగాన్ స్పందిస్తూ, దాడుల గురించి ముందే సమాచారమిచ్చినట్లు తెలిపింది. 'ఇరాన్ ప్రభుత్వానికి సమాచారం అందించిన అనంతరమే వారి భూభాగంలో దాడులు చేపట్టాం' అని వైట్ హౌస్ జాతీయ భద్రతా మండలి అధికార ప్రతినిధి జాన్ కిర్బీ తెలిపారు. జోర్గాన్ ఇటీవల అమెరికా సైనిక క్యాంప్‌పై డ్రోన్ దాడి జరగడంతో ముగ్గురు సైనికులు మృతి చెందారు. దీన్ని అగ్రరాజ్యం తీవ్రంగా పరిగణించింది. ఈ క్రమంలో ఇరాక్,సిరియాల్లోని 85 ప్రాంతాల్లో యూఎస్ దాడులు చేపట్టింది. దీర్ఘశ్రేణి బీ-1 బాంబర్లతో విరుచుకుపడింది. సిరియాలో జరిపిన దాడుల్లో 18 మంది ఇరాన్ మద్దతు మిలిటెంట్లు మరణించినట్లు యూకేలోని సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స్ సంస్థ వెల్లడించింది.ఇరాక్‌లోను పలు మరణాలు సంభవించనట్లు తెలుస్తోంది..

## రాజస్థాన్ మాజీ సిఎం గెహ్లాట్‌కు కరోనా!

**జైపూర్,** ఫిబ్రవరి 3: రాజస్థాన్ మాజీ సిఎం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అశోక్ గెహ్లాట్‌కు కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. కొవిడ్ వైరస్‌తోపాటు స్వైన్‌ఫ్లూ కూడా సోకినట్లు అశోక్ గెహ్లాట్ స్వయంగా సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. అయితే గత కొన్ని రోజులుగా జ్వరం వస్తుండటంతో మెడికల్ టెస్టులు చేయించుకోవాలని డాక్టర్లు సూచించినట్లు తెలిపారు. డాక్టర్ల సలహా మేరకు వైద్య పరీక్షలు నిర్వహించగా కొవిడ్, స్వైన్‌ఫ్లూ సోకినట్లు తేలిందని ఎక్స్ వేదికగా అశోక్ గెహ్లాట్ వివరించారు.

కొన్ని రోజుల నుంచి తాను జ్వరంతో బాధపడుతున్నట్లు అశోక్ గెహ్లాట్ తెలిపారు. అయితే కొవిడ్ టెస్టులు చేయించుకో వాలని డాక్టర్లు సూచించారని, వారి సూచనలతో పరీక్షలు చేయించుకోగా కొవిడ్, స్వైన్‌ఫ్లూ వచ్చినట్లు నిర్ధారణ అయిందని వెల్లడించారు. తనకు కరోనా సోకినందున ప్రస్తుతం హోం ఐసోలేషన్‌లో ఉన్నట్లు అశోక్ గెహ్లాట్ స్పష్టం చేశారు. అందుకే వచ్చే 7 రోజులపాటు తాను ఎవరినీ కలవలేనని వెల్లడించారు. ఈ సందర్భంగానే ప్రజలకు అశోక్ గెహ్లాట్ కీలక సూచనలు చేశారు. ప్రస్తుతం మారుతున్న వాతావరణ పరిస్థితుల్లో చాలా మంది అనారోగ్య సమస్యలతో సతమతం అవుతున్నారని అందుకే అంతా ఆరోగ్యం విషయంలో తగిన శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రస్తుత వాతావరణంలో జరుగుతున్న మార్పుల కారణంగా వివిధ రకాల వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయని ప్రజలు కొంత అప్రమత్తంగా ఉండాలని అశోక్ గెహ్లాట్ హితవు పలికారు.

# హైదరాబాద్ కలెక్టరేట్ భవనం ఐకానిక్‌గా నిర్మిస్తాం

## ఆర్అండ్‌బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** ప్రజల అవసరాలకు సరిపడేటా ఆధునిక సౌకర్యా లతో 13 ఎకరాలలో హైదరాబాద్ కలెక్టరేట్ భవనాన్ని నిర్మిస్తామని రోడ్లు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని అంబేద్కర్ సచివాలయంలో హైదరాబాద్ కలెక్టరేట్ నిర్మాణంపై సమీక్ష జరిపారు. నిర్మాణంకు అనుకూలంగా వున్న స్థలాలను ఆయన అడిగి తెలుసు కున్నారు. దురిశెట్టి అనుదీప్ ఈ సందర్భగా కలెక్టరేట్‌కు అనుకూలంగా ఉన్న స్థలాల వివరాలు అందజేశారు. మంత్రి వేణుగోపాల్ మాట్లాడుతూ కలెక్టరేట్‌లో ప్రస్తుతం ఏడు శాఖలు మాత్రమే ఉన్నాయని మిగితావి 39 శాఖలు అద్దెభవనాల్లో కొనసాగుతున్నాయని వాటివల్ల ప్రభుత్వఆదాయంకు ఇబ్బందిగామారిందని ఆయన అన్నారు. హైదరాబాద్ ప్రజలు వివిధ కార్యాయాలకు ప్రత్యేకంగా తిరగడం ఇక ఆపాలని అందుకే సమీకృత కలెక్టరేట్ భవనం నిర్మాణం అవసరమని మంత్రి వేణుగోపాల్ అభిప్రాయం వ్యకం చేశారు. నాంపెల్లి కలెక్టరేట్ శిథిలావస్థలో వుండటంతో లక్డికాపూల్‌లోని రంగారెడ్డి పాత కలెక్టరేట్‌కు తరలించారు. ఇక్కడ పార్కింగ్ స్థలం కూడా లేకపోవడంతో సందర్శకులకు ఇబ్బందిగా మారింది. పాటిగడ్డ స్థలం కూడా అనుకూలంగా ఉందని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పరిశీలించి కలెక్టరేట్‌లో అన్ని శాఖలు ఉండేలా 11 అంతస్తులు 10 అంత`స్తుల భవనం నిర్మాణం చేసుకొనేలా నిర్ణయాలు తీసుకుంటామని అన్నారు. పదిలక్షలు జనాభలేని జిల్లాలకు కోట్లకు కోట్లు ఖర్చుచేసి కలెక్టరేట్‌లను గత ప్రభుత్వంనిర్మించిందని ఇప్పుడు హైదరాబాద్‌లాంటి నగరంలో నిర్మిచంలేదని మంత్రి కొమటిరెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు . ఈ సమావేవంలో ఈఎన్‌సి గణపతిరెడ్డి, ఆర్అండ్‌బి ఎఇఇ మనోహర్‌బాబు, ఖైరాతాబాద్ షేక్‌పేటతహసిల్దార్‌లునయిమొద్దిన్అనితారెడ్డిలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సలహాదారుగా షబ్బీర్ అలీ బాధ్యతలు స్వీకరణ

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** మహ్మద్ షబ్బీర్ అలీ శనివారం ప్రభుత్వ సలహాదారుగా సెక్రటేరియట్‌లో పదవీబాధ్యతలు స్వీకరించారు. ఎస్సీ,ఎస్టీ ఓబిసి మైనార్టీ వెల్ఫేర్ ప్రభుత్వ సలహా దారుగా ఆయన ముఖ్యమంత్రికి వ్యవహరిస్తారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ రాబోయే బడ్జెట్‌లో ఆయావర్గాల సంక్షేమం కోసం అధిక నిధులు కేటాయించేలా కృషిచేస్తామని తెలిపారు. వచ్చే 60రోజుల్లో భారతదేశంలో లౌకికశక్తులను బలోపేతం చేయడానికి



శనివారం సచివాలయంలో పదవీబాధ్యతలు చేపడుతున్న మహమ్మద్ షబ్బీర్ అలీ

రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిగా చేసేందుకు మనమీద బాధ్యత వుందని తెలిపారు. ఆయన ప్రమాణ స్వీకారానికి అనేకమంది ప్రము ఖులు హాజరయ్యారు.

# రోజురోజుకు దిగజారిపోతున్న ఎపి రాజకీయాలు

## జగన్‌కు నీతి లేదు : మాజీ పిసిసి చీఫ్ విహెచ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు రోజు రోజుకు దిగజారి పోతున్నా యని షర్మిలను ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా చేసిన నాటి నుంచి వైఎస్ఆర్ సిపి నాయకులు మతిలేకుండా మాట్లాడు తున్నారని మాజి పిసిసి అధ్యక్షుడు మాజీ ఎంపి హనుమంతారవు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం గాంధీ భవన్‌లో విలేఖరులతో మాట్లా డుతూ ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పుంజు కోవడం తో వైసిసి జీర్ణించుకోలేకపోతన్నది అందుకే ఆమె ను వైఎస్ఆర్ కూతురుకాదనే స్థాయికి వ్యాఖలు చేయడం దారుణమని ఇది విజయమ్మను అవమాన పరచడమే అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

జగన్‌కు నీతిలేదు ఆమె మీద పోస్టర్‌లు వేయిస్తున్నాడు సొంత చెల్లలమీద కామెంట్ చేస్తుంటే ఆయన నోరు కూడా మెదపడంలేదని ఆగ్రహం వ్యకం చేవారు.జగన్ జైళ్ళలో ఉన్నపుడు షర్మిల పాదయాత్ర చేశారు. కాంగ్రెస్‌పార్టీకి జగన్ అన్యాయం చేశారు.

కాబట్టి షర్మిల న్యాయం చేస్తున్నది. సొంత బాబాయి బిడ్డ సునీతను కూడాచంపుతామని బెదిరిస్తున్నా జగన్ సప్పుడు చేయడంలేదు అని ఆవేదన చెందారు.

# నేరచట్టాల పరిధిలో పరువు నష్టం కేసులు

## కేంద్రానికి నేషనల్ లా కమిషన్ సిఫార్సులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** పరువు నష్టం కేసులను క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సిపిసి) నేర చట్టాల పరిధిలోని తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వానికి నేషనల్ లా కమిషన్ (జాతీయ న్యాయ కమిషన్) సిఫార్సు చేసింది. వ్యక్తుల పరువు, ప్రతిష్టలకు భంగం కలిగించే విధంగా చేసే ప్రసంగాలు, విమర్శల వల్ల మానసికంగా ఆందోళనకు గురి చేస్తాయని ఇలాంటి ఆరోపణలను గతంలో మాదిరిగా నేర చట్టాల పరిధిలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని కమిషన్ గురువారం కేంద్రానికి సమర్పించిన నివేదికలో స్పష్టంచేసింది. ప్రతిష్ట అనేది కంటికి కనిపించదు...అది జీవిత కాలం కష్టపడి సంపాదించే ఆస్తి...కానీ, నిందా పూర్వక ఆరోపణతో క్షణాల వ్యవధిలో వ్యక్తుల ప్రతిష్టను దిగజారుస్తుందని నివేదికలో పేర్కొంది. అదే విధంగా ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం చేసిన కేసులకు సంబంధించి అందుకు పాల్పడిన వ్యక్తుల నుంచి ధ్వంసమైన ఆస్తుల విలువను జమ చేయాలనే షరతు విధించాలని, సదరు మొత్తం చెల్లించిన తర్వాతనే బెయిల్ ఇచ్చే విధంగా చట్టాన్ని మార్చాల్సిన అవసరం ఉందని సూచించింది. అంతేగాక ఉద్దేశపూర్వకంగా నిరసనలు, ఆందోళనల పేర ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించడం వంటి చర్యలను అదుపు చేసేందుకు కఠిన చట్టాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందని లా కమిషన్ అభిప్రాయపడింది.

# కొండగట్టు అంజన్న సేవలో మాజీమంత్రి మల్లారెడ్డి

## ఆలయంలో గన్‌తో గన్‌మన్ హల్‌చల్!

**మల్యాల (జగిత్యాల జిల్లా) ప్రభాతవార్త:** బిఆర్ఎస్‌కు చెందిన మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి మరోసారి "వార్త" ల్లోకి ఎక్కారు.



పూజలు నిర్వహిస్తున్న మాజీ మంత్రి మల్లారెడ్డి తదితరులు

శనివారం జగిత్యాల జిల్లా మల్యాల మండలం ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారి దర్శనానికి వచ్చిన సందర్భంగా తన వెంట వచ్చిన గన్‌మెన్ " గన్ " తో ఆలయం అంతరాలయంలో మాజీ మంత్రి వెంట ప్రవేశించడం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. మాజీ మంత్రి రాక సందర్భంగా చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవి శంకర్ తో పాటు స్థానిక నాయకులు కలిసి అంజన్న ఆలయంకు వచ్చి స్వామివారి సన్నిధీలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయితే ఈ సందర్భంగా మల్లారెడ్డి వెంట వచ్చిన ఓ గన్‌మెన్ తుపాకీ తో ఆలయ అంతరాలయంలోకి రావడం పట్ల విమర్శలు ఘాటుగా వస్తున్నాయి. ఆలయంలోకి ఆయుధాలను నిషేదం ఉన్నప్పటికి అతిక్రమించి వ్యవహరించడం పై భక్తులు భగ్గుమంటున్నారు. అయితే ఈ వ్యవహారంపై అధికారులు నిలువరించకపోవడంపై అక్కడే ఉన్న భక్తులు విస్మయం చెందారు.

**పార్లమెంట్ ఎన్నికల్లో 16 సీట్లు రావాలని అంజన్నను వేడుకున్నా**

రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ నుండి రాష్ట్రంలో 16 స్థానాలు విజయం సాధించాలని శ్రీ ఆంజనేయ స్వామి వారిని వేడుకున్నట్లు మాజీ మంత్రి అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ హయంలోనే పలు దేవాలయాలు అభివృద్ధి చెందాయన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 50 రోజుల్లోనే 50 తరికలు మాట్లాడుతున్నారని, గతంలో అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధిని 50 ఏళ్ళు వెకక్కి తీసుకెళ్ళారని ఆయన విమర్శించారు.

# లంకెబిందెల కోసం తిరుగుతున్న కాంగ్రెసోళ్లు

## పార్లమెంట్ ఎన్నికలతో పార్టీకి పూర్వవైభవం

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**హైదరాబాద్ (దుండిగల్), ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** కాంగ్రెసోళ్లు పాలనను పక్కన పెట్టి లంకెబిందెల కోసం గడ్డపారలతో దొంగల్లా తిరుగుతున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సి పాలిటీ పరిధి బహదూర్‌పల్లిలోని మేకల వెంకటేశం ఫంక్షన్‌హాల్లో శనివారం ఏర్పాటు చేసిన పార్లమెంటరీ ఎన్నికల సన్నాహాక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ 100రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు పరుస్తామని ప్రజలకు హామినిచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానాలను నేరవేర్చకుంటే 101వ రోజు నుండి బొంద తొవ్వడం మొదలుపెడుదామన్నారు. ముఖ్యమంత్రి పదవి చేపట్టిన నాటి నుండి కేసిఆర్‌ను బదానం చేయడం తప్ప రేవంత్‌రెడ్డి చేసిన పని ఏమి లేదన్నారు. దేశంలోనే ధనిక రాష్ట్రంగా తీర్చిదిద్ది అప్పగిస్తే పాలన చేతకాక అప్పులపాలు చేశారని ప్రజలను తప్పుదోమ పట్టించే యత్నం చేస్తున్నారని మండిపడ్డారు. వారికి లంకెబిందేలపై ఉన్న ఆరాటం రాష్ట్ర అభివృద్ధిపై ఏమాత్రం లేదని పేర్కొన్నారు. కరెంట్, తాగునీటి కష్టాలు మొదలైనట్లు తెలిపారు. కేంద్రం సహాకారం లేకపోయిన ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత ఒక్క కేసీఆర్‌కే దక్కుతుందని స్పష్టం చేశారు. పార్లమెంట్‌లో తెలంగాణ గొంతుక వినాబడాలంటే అది బిఆర్ఎస్‌తోనే సాధ్యమన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులందరిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజులు మాట్లాడుతూ గత పదేళ్ళ కాలంలో నియోజకవర్గం అభివృద్ధితో కుత్బుల్లాపూర్ ముఖచిత్రాన్ని మార్చామని, చేసిన అభివృద్ధితో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ నుండి అత్యధిక ఓటింగ్ చేసుకుంటూ మల్కాజిగిరి అభ్యర్థిని గెలుపించుకుందామన్నారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి కార్పొరేటర్లు, ఎన్ఎంసి మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీల ఛైర్మన్లు, వైస్‌ఛైర్మన్లు, కౌన్సిలర్లు, పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మహిళల రక్షణలో షి బృందాల

# మరో ముందడుగు

## ఈవ్‌టీజర్లలో మార్పునకు మనో జాగృతి ఫౌండేషన్‌తో సమన్వయం

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** మహిళల రక్షణకు హైదరాబాద్ షీ బృం దాలు మరో ముందడుగు వేశాయి. మహిళలను వేధిస్తున్న ఈవ్‌టీజర్ల భరతం పట్టేందుకు, వారిలో మార్పు తెచ్చేందుకు కౌన్సిలింగ్ ఇవ్వడం, ఇందులో ఆకతాయిల తల్లిదండ్రులను భాగస్వామ్యం చేసేందుకు మనో జాగృతి ఫౌండేషన్ అనే సంస్థతో చేతులు కలిపింది. ఈ మేరకు మనో జాగృతి ఫౌండేషన్, షీ బృందాల తరపున భరోసా కేంద్రంలో ఒక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్ర మానికి సిసిఎస్ జాయింట్ సిపి రంగనాథ్‌తో పాటు మహిళా భద్రతా విభాగం డిసిపి కవిత మనో జాగృతి ఫౌండేషన్ తరపున డాక్టర్ గీత చల్ల. డేవిడ్ రాజ్ తదిరులు పాల్గొన్నారు. మొదటి సమావేశంలోనే మనో జాగృతి ఫౌండేషన్ సభ్యులు 154 మందికి కౌన్సిలింగ్ ఇచ్చారు. వీరంతా మహిళలను వేధించిన కేసులో నిందితులు కావడం గమనార్హం. ఇందులో 118 మంది మేజర్లు కాగా ఎనిమిది మంది మైనర్లు, ఆకతాయిల తల్లిదండ్రులు 28 మంది వున్నారు. మహిళలను వేధించే వారి పట్ల కఠినంగా వుంటుందని ఈ సందర్భంగా రంగనాథ్ తెలిపారు.

# స్టాక్ ఎక్ఛేంజీలో పెట్టుబడుల పేరిట మహిళకు రూ. 3.16 కోట్ల టోకరా

## సిసిఎస్‌కు చిక్కిన ఐదుగురు మోసగాళ్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** స్టాక్ ఎక్స్ఛేంజిలో తాము సూచించిన కంపెనీల్లో పెట్టుబడులు పెడితే దండిగా లాభాలు వస్తాయని నమ్మించి హైదరాబాద్‌కు చెం దిన ఓ మహిళను మూడు కోట్ల 16 లక్షల రూపాయలకు పైగా మోసం చేసిన ఐదుగురు ఉత్తరాది నేరగాళ్లను సిసిఎస్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సం దర్భంగా వీరి వద్ద నుంచి ఎనిమిది లక్షల రూపాయలతో పాటు ఒక లాప్‌టాప్, 12 సెల్‌ఫోన్లను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సిసిఎస్ జాయింట్ సిపి రంగనాథ్ శ నివారం మీడియాకు వెల్లడించారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్, గాంధీనగర్‌కు చెందిన స్వయం తమనియ (20), మీట్ తమానియా(30), బ్రిజేష్ పటేల్ (35), హరీష్ పాండ్యా (31), శంకర్‌లాల్ (30) అనే ఐదుగురు వ్యక్తులు అర్జున్, యుగ్ అనే మరో ఇద్దరు వ్యక్తులతో కలిసి స్టాక్ ఎక్స్ఛేంజిలో పెట్టుబడులు పెడితే లాభాలు వస్తాయని నమ్మిస్తూ అమాయకులను ముంచుతున్నారు.

ఈ ముఠా ఇప్పటికే అనేక మందిని ఇలా ముంచగా గత ఏడాది హైదరాబాద్‌కు చెందిన ఓ మహిళ మూడు కోట్ల 16 లక్ష ల 34 వేల 764 రూపాయలను పోగొట్టుకుంది. తాము సూచించిన కంపెనీల్లో పెట్టుబడులు పెడితే మూడు నుంచి ఆరు నెలల్లో 30 శాతం అంతకు పైగా లాభాలు వచ్చేలా చూస్తామని నమ్మించారు. ఈ క్రమంలో హైదరాబాద్‌కు చెందిన మహిళ ఏడుగురు మోసగాళ్లు చెప్పినట్లుగా ఆయా కంపెనీల పేరిట బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమా చేసింది. దీని తరువాత ఈ మోసగాళ్ల ముఠా సదరు మహిళ బ్యాంకు ఖాతాల్లో జమాచేసిన నగదును విత్‌డ్రా చేసుకుని బిచాణా ఎత్తేశారు. దీనిపై బాధితురాలు గత ఏడాది నవంబర్ నెలలో సిసిఎస్ పోలీసులకు ఫిర్యాదు చేయగా దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేబట్టగా ఈ మోసగాళ్ల బాగోతం వెలుగు చూసిం ది. దీనిపై మరింత సమాచారం సేకరించి ఈ మోసగాళ్లకు బ్యాంకు ఖాతాలు సమ కూర్చిన రోణక్ తానాను గత డిసెంబర్ 31వ తేదీన అరెస్టు చేశారు.





స్టాక్ ఎక్ఛేంజీలో పెట్టుబడుల పేరిట మోసాలకు పాల్పడ నేరగాళ్ల అరెస్టు వివరాలను వెల్లడిస్తున్న సిసిఎస్ జాయింట్ సిపి రంగనాథ్

మిగతా మోస గాళ్లలో అర్జున్, యుగ్ మినహా మిగతా వారంతా గుజరాత్‌లోని గాంధీనగర్‌లో పట్టుబడ్డారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి ఎనిమిది లక్షల రూపాయలతో పాటు ఒ క లాప్‌టాప్, 12 సెల్‌ఫోన్లను జప్తు చేశారు. వీరిని అక్కడి కోర్టులో హాజరుపరిచి పిటి వారంట్‌పై హైదరాబాద్‌కు తరలించి ఇక్కడి కోర్టులో హాజరు పరిచి చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఈ కేసులో మిగతా ఇద్దరు నిందితుల కోసం గాలిస్తున్నారు. ఈ సమావేశంలో సిసిఎస్ డిసిపి సహా ఇతర అధికారులు పాల్గొన్నారు.

# టెర్రరిస్టులకు, కాంగ్రెస్ నేతలకు తేడా ఏముంది?

## దేశాన్ని విభజించాలన్న కాంగ్రెస్ ఎంపి సురేష్ వ్యాఖ్యలు దుర్మార్గం:ఎంపి బండి సంజయ్‌కుమార్



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** భారతదేశాన్ని విభజించాలంటూ కాంగ్రెస్ ఎంపీ డీకే సురేష్ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నేతలకు, టెర్రరిస్టులకు తేడా ఏముందని ప్రశ్నించారు. శనివారం కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతూ.. కాశ్మీర్‌ను ప్రత్యేక దేశం కావాలని టెర్రరిస్టులు, పంజాబ్‌ను ఖలిస్తాన్ దేశంగా ప్రకటించాలని ఉగ్రవాదులు చెబుతున్నారని, ఇయాళ కాంగ్రెస్ ఎంపీ సురేష్ భారత్‌ను దక్షిణ దేశంగా, ఉత్తర దేశంగా విభజించాలని అంటున్నడని, మరి వాళ్లకు, వీళ్లకు తేడా ఏమిటని అన్నారు. గతంలో రాహుల్ గాంధీ సైతం భారతీయుడిగా చెప్పుకునేందుకు సిగ్గు పడుతున్నానని దేశాన్ని కించపర్చారన్నారు. ఆయన బావ రాబర్ట్ వాద్రా సైతం భారత్ దుర్బల దేశమని భారతీయులను కించపర్చారని మండిపడ్డారు. భారత్‌కు వ్యతిరేకంగా మాట్లాడతే నేతలపై దేశ ద్రోహ కేసు పెట్టాలని కోరారు. భారత్‌ను ముక్కలు చేయాలని కోరడం ముమ్మాటికీ దేశ ద్రోహమేనని, ప్రజలంతా వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఐఎన్డీఐఏ కూటమి చీలికలు పేలికలైందని, బీహార్ సీఎం నితీష్ కుమాఠ్ ఆ కూటమి నుండి బయటకు రావడంతోపాటు, బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కాంగ్రెస్‌పై చేసిన విమర్శలే ఇందుకు నిదర్శనమన్నారు. రాబోయే ఎన్నికల్లో మోడీకి పోటీగా నిలబడటం పక్కనపెడితే, 40 ఎంపీ సీట్లు కూడా సాధించడం కాంగ్రెస్‌కు సాధ్యం కాదని మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలను గుర్తు చేశారు. అద్వానీకి భారతరత్న పురస్కారం ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన బండి సంజయ్ బీజేపీ కార్యకర్తగా ఉన్నందుకు గర్వపడుతున్నామని, తమకు దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నామని చెప్పారు. బీజేపీ నేతలకు పద్మసహా ఉన్నత అవార్డులను ప్రదానం చేస్తున్నారనే ప్రచారాన్ని ఖండించారు. రాజకీయాలు, పార్టీలకు అతీతంగా వివిధ రంగాల్లో సేవ చేసిన వారికి పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా పద్మ అవార్డులను ఇచ్చిన ఘనత బీజేపీదేనన్నారు. గతంలో పైరవీలు చేసుకునే వారికే అవార్డులు వచ్చేవని, మోడీ హాయాంలో పైరవీలు, అవినీతికి తావులేకుండా నిష్పాతులైన వారికే అవార్డులు వరిస్తున్నాయని, ఎంతోమంది పేదలకు అవార్డులు దక్కడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. బీజేపీ మత రాజకీయాలు చేస్తోందంటూ కాంగ్రెస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై స్పందిస్తూ అయోధ్యలో రామాలయాన్ని నిర్మించింది తామేనని, ఏం చేసుకుంటారో చేస్కోంది, అయోధ్యలో రామమందిరం స్థానంలో బాబ్రీమసీదును నిర్మిస్తామని చెప్పే దమ్ము కాంగ్రెస్ నేతలకు ఉందా అని ప్రశ్నించారు.

# ఉద్యోగులకు అంతర్‌రాష్ట్ర బదలీలను చేపట్టాలి

## వేం నరేందర్‌రెడ్డికి వినతిపత్రం

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** రెండు తెలుగు రాష్ట్రాల్లోని స్థానికేతర ఉద్యోగులను వారి స్థానిక రాష్ట్రాలకు పంపించేలా చర్యలు తీసుకోవాలని నాన్ లోకల్ టీచర్స్ అసోసి యేషన్, టీఎన్ఈఎస్ఏ ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేంనరేందర్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. రెండు సంఘాలకు చెందిన నాయకులు శనివారం వేం నరేందర్‌రెడ్డిని కలిసి తెలం గాణలో పనిచేస్తున్న ఏపీ స్థానికత ఉన్న ఉద్యో గులను ఏపీకి.. అలాగే ఏపీలో పనిచేస్తున్న తెలంగాణ స్థానికత ఉన్న ఉద్యోగులను తెలంగాణకు బదలీ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# ప్రియాంకపై విమర్శలు చేసే నైతికత కవితకు లేదు

## కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డిపై, ప్రియాకం గాంధీ పై విమర్శలు చేసే నైతికత బిఆర్ఎస్ నాయకురాలు ఎమ్మెల్సీ కవితకు లేదని కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్ అన్నారు. శనివారం గాంధీభవన్‌లో విలేఖ రులతో మాట్లాడుతూ రాహల్‌గాంధీ కుటుంబం ఎన్నో త్యాగాలు చేయడం వల్లే దేశం ఈ స్థాయిలో ఉందని ఆయన తెలిపారు. తెలంగా ణకు ప్రియాంకగాంధీ, సోనియాగాంధీ తప్ప కుండా వస్తారు ఎవరు అడ్డుకుంటారో చూస్తా అని ఆయన సవాల్ విసిరారు. కాంగ్రెస్ ఇచ్చిన మాటకు కట్టుబడి వుంటుందని కెసిఆర్ వలే చౌకబారు రాజకీయాలు మేం చేయమని ఆయన అన్నారు. ప్రజలకుకూడా వాటిని పట్టించుకోరని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. కవిత`దిగ జారుడు రాజకీయాలు మానుకోవాలన్నారు.

# ఐదేళ్లుగా మౌనంగానే కవిత : మల్లు రవి

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** ఐదేళ్ళు మహిళలకు కెబినెట్‌లో కెసిఆర్‌చోటు ఇవ్వకుండా పూలే ఆశయాలను నిర్వీర్యంచేసినపుడు కవిత ఎందుకు ప్రశ్నించలేదని తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లురవి అన్నారు. శనివారం ఢిల్లో ఆయన మాట్లాడుతూ ప్రజాభవన్‌కు పూలే పేరు పెట్టడంతో ఇప్పుడు గుర్తుకు వచ్చిందని ఎద్దేవా చేశారు. సిఎం ఓ నుంచి కమీషనరేట్‌ల వరకు సామాజిక న్యాయం పాటించామని ఆయన తెలిపారు. ప్రియాకంగాంధీపై విమర్శలు చేయడం మానుకోవాలని ఆయన హితవు చెప్పా రు. ప్రజాప్రభుత్వం ఇది మీరు మీ స్థాయికి అనూకూలంగా మాట్లాడాలని ఆయన అన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో బిక్షం వేసినట్లుగా నిధులు

## ఎంపి ఆర్.కృష్ణయ్య ఆగ్రహం

హైదరాబాద్ (సైఫాబాద్), ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం మొత్తం బడ్జెట్ 47 కోట్ల 65 లక్షల 768 లో బిసిల సంక్షేమానికి బిక్షం వేసినట్లుగా కేవలం 2150 కోట్లు కేటాయించి తీరని అన్యాయం చేసిందని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు.

కేంద్ర బడ్జెట్‌లో బిసిలకు కేటాయించిన మొత్తం చూస్తే 75 కోట్ల మంది బిసిలకు పంచితే చాక్లెట్‌లు, బిస్కెట్లు కూడా రావని, బిసిల విద్యా, ఉద్యోగ, ఆర్థికాభివృద్ధికి ఏలాంటి పథకాలు, కేటాయింపులు లేవని, కేంద్రీయ విద్యా సంస్థలలో లక్షలాది మంది బిసి విద్యార్థులు చదువు కుంటు న్నారని కాని వారికి ఫీజు రీయంబర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌లు, హాస్టల్ స లేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం కాచి గూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ఐఐటి, ఐఐఎంలలో వేలాది మంది బిసి విద్యార్థులు చదువు కుంటున్నారని ఒక్కొ క్కరూ ఒక లక్షా 80 వేల రూపాయలు ఫీజు చెల్లిస్తు న్నారని, మెయింటనెన్స్ చార్జీలు చెల్లించలేక విద్యార్థులు ఆనేక ఇబ్బందులకు గురవు తున్నారని, అంతేకాకుండా ఆనేక మంది విద్యార్థులు ఫీజులు చెల్లించలేక చదువు మానుకుంటున్నారని విచా రం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే విద్యార్థులను అదుకోవాలని డిమాండ్ చేశారు.



కార్యక్రమంలో అభివాదం చేస్తున్న ఆర్.కృష్ణయ్య

**అన్ని పార్టీలు 9 సీట్లు కేటాయించాలి**

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలోని అన్ని పార్టీలు బిసిలకు 9 సీట్లు చొప్పున కేటాయిం చాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ, బిజెపి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులకు విజ్ఞప్తి చేశారు.

గడిచిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు బిసిలకు చాలా తక్కువగా సీట్లు కేటాయించా యని, అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీల మధ్య హోరా హోరీగా పోరు ఉన్నందున గెలుపు గుర్రాలు, ఆర్థికం అంటూ బిసి అభ్యర్థులకు అన్యాయం చేశాయని ఆరోపించారు. సమావేశంలో బిసి నేతలు గుజ్జ కృష్ణ, గువ్వల భరత్, గుజ్జ సత్యం, కోట్ల శ్రీనివాస్, నీల వెంకటేష్, నందగోపాల్, వేముల రామకృష్ణ, బీరప్ప, ఉదయ్‌నేత, కృష్ణమూర్తి, నిమ్మల వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం నుంచి సిబిఐకి మినహాయింపు లేదు

## అడిగితే సమాచారం ఇవ్వాల్సిందే: ఢిల్లీ హైకోర్టు

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) కింద కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ) కి మినహాయింపేమీ లేదని ఢిల్లీ హైకోర్టు తేల్చిచెప్పింది. అవినీతి, అక్రమాలు, మానవ హక్కులతో ముడిపడిన అంశాలకు సంబంధించిన సమాచారాన్ని కోరుతూ దాఖలయ్యే దరఖాస్తులకు సమాచారం ఇవ్వాల్సిందేనని స్పష్టం చేసింది. ఈ మేరకు ఢిల్లీ హైకోర్టులో దాఖలైన కేసు విచారణ సందర్భంగా న్యాయస్థానం ఈ సంచలన ఉత్తర్వులను ఇటీవల జారీ చేసింది. ఢిల్లీలోని ఎయిమ్స్‌లో జై ప్రకాష్ నారాయణ్ ట్రామా సెంటర్‌లో జరిగిన అవినీతిని అప్పటి ఎయిమ్స్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్‌గా ఉన్న మాజీ ఇండియన్ ఫారెస్టు సర్వీస్ (ఐఎఫ్ఎస్) అధికారి సంజీవ్ చతుర్వేది వెలుగులోకి తెచ్చారు. ఈ ఘటనపై సిబిఐ విచారణ కూడా జరిగింది. సిబిఐ దర్యాప్తులో తేలిన వివరాలు కోరుతూ సిబిఐకి చెందిన సెంట్రల్ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ ( సీపిఐఓ )లో దరఖాస్తు చేశారు. సమాచారం ఇచ్చేందుకు సిపిఐఓ నిరాకరించడంతో 2019 లో సెంట్రల్ ఇన్ఫర్మేషన్ కమిషన్ (సిఐసి)ని ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను పరిశీలించిన సిఐసి సమాచారం ఇవ్వాలని సిబిఐని ఆదేశించింది. సిఐసి ఆదేశాలను సిబిఐ ఢిల్లీ కోర్టులో సవాల్ చేసింది. పిటిషన్‌ను విచారించిన ఢిల్లీ హైకోర్టు సంజీవ్ చతుర్వేదికి సమాచారం ఇవ్వాలని ఇటీవల తీర్పునిచ్చింది.

### వినియోగదారుల ఫోరం ఛైర్మన్, సభ్యుల నియామకంలో

# రిటైర్డ్ జడ్జీలకు పరీక్షలా?

## ఎందుకు పెడుతున్నారో వారం రోజుల్లో చెప్పండి

### రాష్ట్రాలకు సుప్రీంకోర్టు ఆదేశం

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** వినియోగదారుల ఫోరం అధ్యక్షులు, సభ్యుల నియామకంలో రిటైర్డ్ జడ్జీలకు కూడా పరీక్షలు నిర్వహించడాన్ని సుప్రీంకోర్టు తప్పుబట్టింది. ఈ పరీక్షను ఎందుకు పెడుతున్నారో తెలుసుకోవాలని అనుకుంటున్నామని, అందుకు సంబంధించిన వివరాలను వారం రోజుల్లో సమర్పించాలని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ జేబి పార్థీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. ఫోరం ఛైర్మన్, సభ్యుల నియామకంలో రాత పరీక్ష నిర్వహించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను ధర్మాసనం శుక్రవారం విచారించింది. ఈ సందర్భంగా ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. విశ్రాంత న్యాయమూర్తులకు కూడా పరీక్షలు నిర్వహించడమంటే వినియోగదారుల పరిరక్షణ చట్టాన్ని నిర్వీర్యం చేయడమేనని ధర్మాసనం వ్యాఖ్యానించింది. వినియోగదారుల కమిషన్ ఛైర్మన్, సభ్యుల నియామకానికి విశ్రాంత జడ్జీల తీర్పులు, ట్రాక్ రికార్డును పరిగణనలోకి తీసుకుంటే సరిపోతుందని స్పష్టంచేసింది. తదుపరి విచారణను వచ్చే శుక్రవారానికి వాయిదా వేసింది.



జూరాల ప్రాజెక్టుపై నిరసన తెలుపుతున్న ఎమ్మెల్యే బండ్ల

# కృష్ణా జలాల కోసం ఎంతవరకైనా వెళ్తాం

## పాలమూరును ఎడారి చేస్తారా?

### గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి నిరసన

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** గద్వాల నియోజకవర్గ ధరూర్ మండల పరిధిలోని రేవులపల్లి గ్రామ సమీపంలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు పై గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ధర్నాకు దిగారు. క ృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులను రాష్ట్ర ప్రభుత్వం క ృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డుకు అప్పగించినందుకు పార్టీ శ్రేణులు, రైతులతో కలిసి నిరసన తెలిపారు. ఈసందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేఖంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బండ్ల మాట్లాడుతూ గురువారం కృష్ణ బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశంలో ప్రాజెక్టుల అప్పగింతకు ఈఎన్సీ అంగీరించినట్లు ఆరోపించారు. తెలంగాణ ప్రాజెక్టుల కింది ఉన్న అవుట్‌లెట్స్‌ని ఈఎన్సీ బోర్డుకు అప్పగించారనేది వాస్తవమా.. కాదా ..? బోర్డు సమావేశం మినిట్స్ డ్రాఫ్ట్ పరిశీలిస్తే ఈఎన్సీ అప్పగింతకు అంగీకరించారనేది అర్ధమవుతుందని చెప్పారు. బోర్డు ఛైర్మన్ 15అవుట్లెట్స్ నిర్వహణకు సిబ్బందిని, నిధులను కేటాయించాలని కోరడంతో కాంగ్రెస్ బండారం బయటపడిందని ఆరోపించారు. ఎవరిని గుడ్డిగా నమ్మించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని తెలంగాణ ప్రాజెక్టులు అప్పగించలేదని కృష్ణ బోర్డుతో చెప్పించాలని డిమాండ్ చేశారు. కృష్ణా జలాల్లో 50శాతం జలాలు కేటాయించాల్సిందేనని స్పష్టం చేశారు. రెండు రాష్ట్రాల ఇంజినీర్లు బోర్డు ఇంజినీర్లు అవుట్లెట్స్ వద్ద ఉంటారని ప్రభుత్వం చెబుతోందని ప్రభుత్వ నిర్ణయంతో గద్వాల, పాలమూరు జిల్లా ఎఆరిగా మారుతుందన్నారు. గతంలో ఏ అధికారి లేనప్పుడే కృష్ణ నీళ్లు మనకు అందలేదు. శ్రీశైలం నుంచి రాయలసీమకు వందలాది టీఎంసీల నీటిని ఏపీ అక్రమంగా తరలిస్తున్నా కృష్ణ బోర్డు ఏనాడు అడ్డుకోలేదు. ఇప్పుడు అవుట్‌లెట్స్ తీసుకుని బోర్డు అడ్డుకుంటుందని అంటే ఎలా నమ్ముతామన్నారు. కేసీఆర్ నాయకత్వంలో భారాస ప్రభుత్వం పదేళ్లుగా బోర్డులను ప్రాజెక్టులను బోర్డుకు అప్పజెప్పకుండా విజయవంతంగా అడ్డుకుందని చెప్పారు.

# క్రిమిసంహారకాలపై కేంద్రం నిషేధం

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** పంటలపై వ్యాపించే తెగుళ్లను అరికట్టేందుకు వినియోగించే వివిధ పురుగుమందులను కేంద్ర ప్రభుత్వం నిషేధించింది. వీటిలో డైకోఫాల్, డైనోక్యాప్, మేతోమిల్, మోనోక్రోటోఫాస్‌ల వినియోగాన్ని పూర్తిగా నిలిపివేసింది. వీటికి సంబంధించిన కంపెనీల రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు, విక్రయాలు, పంపిణీని పూర్తిగా రద్దు చేస్తున్నట్లు ఇటీవల ప్రకటించింది. అంతేకాకుండా మోనోక్రోటోఫాస్ మందు తయారీకి ఇక నుండి కొత్తగా ఎటువంటి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు జారీ చేయబోమని స్పష్టం చేసింది

# జాతర పనులపై రాజీ పడేది లేదు!

## భక్తులకు ఏలోటు లేకుండా ఏర్పాట్లు ఉండాలి

## జాతర రోడ్లపై చీపుర్లతో ఊడ్చిన మంత్రి సీతక్క

### మంత్రి సీతక్క, పిఆర్ రాష్ట్ర డైరెక్టర్ హనుమంతరావు

**మేడారం, ప్రభాతవార్త :** జాతర పనుల్లో ఎక్కడ రాజీ పడేది లేదని, అన్ని శాఖల అధికారులకు ఆదేశించారు. పనులు వేగవంతం చేయాలని పదే పదే చెపుతున్నామని సీతక్క అన్నారు. మేడారంలోని హరిత హోటల్‌లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధ్యక్షతన సమీక్ష నిర్వహించారు. 9 శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన పనులను నివేదికల ఆధారంగా తెలపాలని సూచించారు. జాతర 20 రోజులే ఉంది. భక్తులు ఇప్పటికి లక్షలాది మంది వస్తున్నారు. ముఖ్యమైన శాఖల అధికారులు చేపట్టిన పనుల్లో ఎక్కడ లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. జాతర ప్రారంభమైన సమయంలో ఏమైనా ఇబ్బందులు తలెత్తినట్లు అయితే బాగుండదు అని అన్నారు. ఇప్పటికైనా పనుల్లో నాణ్యత పాటించాలి. ఇతరులు ఆలోచించకుండా ఉంటేనే బాగుంటుంది. గత అనుభవాలను పరిగణలోకి తీసుకుని అధికారులు పనిచేయాలని సూచించారు.

**ఈసారి జాతర పేరు తెచ్చుకునేలా ఉండాలి**

ఈసారి జాతర పనులు జిల్లాకు మంచి పేరు తెచ్చే విధంగా ఉండాలని, పంచాయతీరాజ్ శాఖ రాష్ట్ర డైరెక్టర్ ఎం.హనుమంతరావు సూచించారు. గతంలో జరిగిన జాతర పనుల వలెనే కాకుండా ఈ సారి బాగుండాలని ఆదేశించారు. అధికారులంతా చురుకుగా పనిచేస్తున్నారని ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఇదే విషయం తెలిసిందని, హైదరాబాద్‌లో నిర్వహించిన సమీక్ష లో వెల్లడైంది. అదేవిధంగా పనులు ఉండాలని తెలిపారు. ఈ సారి జరిగే జాతర మంచిగా పేరు ఉన్నట్లయితే మళ్లొచ్చే జాతరకు ఎక్కువ నిధులను ప్రభుత్వం మంజూరు చేసే అవకాశం ఉందన్నారు.

**ప్లాస్టిక్ నిషేధం, గుడ్డ సంచుల వాడకం అవగాహన కల్పించాలి**

జాతరలో ప్లాస్టిక్‌ను నిషేధించాలని, గుడ్డ సంచుల వాడకంపై భక్తులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ శ్రీజ, డీపీవో వెంకయ్య, వివిధ శాఖల అధికారులకు సూచించారు. జాతర పరిసరాల్లో ఏర్పాటు చేసిన దుకాణదారులకు రెండు రోజులుగా షాపుల వారీగా పర్యటించి తెలిపినట్లు అయితే ప్లాస్టిక్ నిషేధాన్ని కష్టంగా వినియోగించారని సూచించారు. అదేవిధంగా గుడ్డ సంచుల వాడకాన్ని కూడా వినియోగంలోకి తేవాలని, ఈ క్రమంలోనే డీపీవో వెంకయ్య, ఐటిడిఏ పెసా చట్టం ఛైర్మన్ కొమరం ప్రభాకర్‌లు ఈ విషయంపై ఇప్పటికే జాతర పరిసరాల్లో పర్యటించి సూచనలు ఇవ్వడం జరిగిందని అన్నారు.

**జాతర రోడ్లపై చీపుర్లతో ఊడి ఆశ్చర్యపడిరిన మంత్రి సీతక్క**



హరిత హోటల్ నుండి గద్దెల వరకు గల రోడ్లపై ఉన్న చె త్తా చె దా రా న్ని ఊడుస్తూ పలువురిని ఆశ్చర్య పరిచింది. జిల్లా కలెక్టర్‌లు డీపీవో వెంకయ్య, పలు శాఖల అధికారులు, మహిళా సంఘాల నాయకులు, ఐటిడిఏ పీవో అంకిత్, సీతక్కతో పాటు ఆయా శాఖల అధికారులు, పంచాయతీ కార్మికులు, చీపుర్లు రోడ్డంతా ఊడ్చి అందరికి ఆశ్చర్య పరిచారు. ఇదే విధంగా రోడ్లన్ని శుభ్రత పాటిస్తే జాతరకు వచ్చే భక్తులు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. .

**ట్రాఫిక్ నియంత్రణే ముఖ్యం**

ట్రాఫిక్ సమస్య లేకుండా జిల్లా ఎస్పీ అంబరేష్, డివిజన్ శాఖ అధికారులతో రెండు దఫాలుగా అవగాహన సదస్సు నిర్వహించారు. అంతేకాకుండా మండల స్థాయి నుండి డివిజన్ స్థాయి వరకు అధికారులే కాకుండా ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులను పిలిపించి ట్రాఫిక్ నిబంధనలు భక్తులకు ఇబ్బందులు లేకుండా వాహనాలను నియంత్రించడం పలు సమస్యలను అవగాహన కల్పిస్తారని అన్నారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, ఏటూరునాగారం ఏఎస్పీ సంకీర్త్, ములుగు డీఎస్పీ రవీందర్, ఓఎస్‌డీ అశోక్, ఏటూరునాగారం, పస్ర, ములుగు సీఐలు ఎస్సైలు ప్రత్యేక అధికారులు, తహసిల్దార్ తోట రవీందర్, పలు శాఖల అధికారులు, ఐటిడిఏ పీవో అంకిత్, పాల్గొన్నారు.

### యుఆర్ఎస్‌లు ప్రారంభమైనా

# 9, 10 తరగతులకు ఏదీ అనుమతి?

## 2017 నుంచి 8వ తరగతి వరకే అడ్మిషన్లు

### కెజిబివిలకు ఇంటర్ దాకా అనుమతి

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అనాధ బాలలు, వీధి బాలలు, బాల కార్మికులు, మధ్యలో బడిమానేసిన బాలురు, హెచ్ఐవీ బాధిత కుటుంబాల పిల్లల కొరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పట్టణ గురుకుల పాఠశాలల (యూఆర్ఎస్)ను 2017-18 విద్యా సంవత్సరంలో స్థాపించింది. ఇంగ్లీష్ మీడియంలో యూఆర్ఎస్‌లను ప్రారంభించింది. యూఆర్ఎస్ స్కూల్స్‌ని ప్రారంభించినప్పుడు వాటిలో 1వ తరతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులను చేర్చుకోవాలని ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాల్లో పేర్కొన్నది. అయితే 2017-18లో ప్రారంభించిన సమయంలో రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఒక యూఆర్ఎస్‌ను ప్రారంభించాలని నిర్ణయించింది. 2017లో అడ్మిషన్లు తీసుకున్న సమయంలో 8వ తరగతి వరకే అడ్మిషన్లను తీసుకున్నారు. పాఠశాలలో మొత్తం 120 మంది విద్యార్థులను తీసుకోవాలని మార్గదర్శకాల్లో స్పష్టం చేసింది. అయితే రాష్ట్రంలో ప్రస్తుతం 29 యూఆర్ఎస్ స్కూల్స్ కొనసాగుతున్నాయి. వాటిలో సుమారు 3వేల మంది విద్యార్థులున్నారు. అయితే 2017లో యూఆర్ఎస్ స్కూల్స్‌లో పాటు బాలికల కోసం 84 కేసీబీవీలను కూడా ప్రారంభించారు. వాటిలో కూడా 2017లో 8వ తరగతి వరకు అడ్మిషన్ల తీసుకోగా.. ఆ తరువాత వాటిని 9, 10 తరగతులతోపాటు ఇంటర్మీడియట్ వరకు అప్‌గ్రేడ్ చేశారు. కానీ యూఆర్ఎస్ స్కూల్స్‌ని మాత్రం 2017 నుంచి ఇప్పటి వరకు కూడా గత 6 సంవత్సరాలుగా 8వ తరగతి వరకే విద్యార్థులను అడ్మిషన్లు తీసుకుంటున్నారు. 8వ తరగతి ముగిసిన తరువాత యూఆర్ఎస్‌లో చదివిన విద్యార్థులు తిరిగి డ్రాపౌట్స్ అవుతున్నారు. అందుకు కారణం.. వారిని 9, 10 తరగతుల్లో సాధారణ సంక్షేమ హాస్టల్స్‌లో ఉంచి సంబంధిత ప్రభుత్వ పాఠశాలల్లో చేరాలని సూచిస్తున్నారు. దీంతో అప్పటి వరకు రెసిడెన్షియల్ విధానంలో పెరిగిన విద్యార్థులు సాధారణ సంక్షేమ హాస్టల్స్‌లో ఇమడలేక తిరిగి డ్రాపౌట్స్ అవుతున్నట్టు వారికి బోధన చేసే అధ్యాపకులు సైతం చెబుతున్నారు. ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం బడి ఈడు పిల్లలందరూ పాఠశాలల్లో ఉండాలని.. కానీ యూఆర్ఎస్‌లో చేరిన విద్యార్థులు 8వ తరగతి తరువాత తిరిగి డ్రాపౌట్స్ అవుతున్నారు. గత ప్రభుత్వం యూఆర్ఎస్ స్కూల్స్‌ను ప్రారంభించినప్పటికీ ఆ తరువాత వాటిని 9, 10వ తరగతులకు అప్‌గ్రేడ్ చేయలేదు. ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి ఊర్లో పాఠశాల ఉండాలని ఒక్క విద్యార్థి కూడా పాఠశాలకు పోకుండా ఉండకూడదని అధికారులను ఆదేశించిన నేపథ్యంలో యూఆర్ఎస్ స్కూల్స్‌ని కనీసం వచ్చే ఏడాది 2014-25 నుంచైనా 9వ తరగతి అనుమతించి.. ఆ తరువాతి సంవత్సరంలో 2025-26 విద్యా సంవత్సరంలో 10వ తరగతికి అనుమతి ఇస్తే డ్రాపౌట్స్ కాకుండా విద్యార్థులు కనీసం 10వ తరగతి వరకు విద్యను కొనసాగించే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకోవాలని విద్యార్థులు కోరుకుంటున్నారు. యూఆర్ఎస్ స్కూల్స్‌ను 9, 10వ తరగతికి అప్‌గ్రేడ్ చేయమని పాఠశాలల్లో బోధిస్తున్న అధ్యాపకులు గత పాలకులకు పలు సందర్భాల్లో ఇదే విషయాన్ని గుర్తు చేసినప్పటికీ గత ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదు. ప్రస్తుతం రాష్ట్రంలోని రంగారెడ్డి, నారాయణఖేడ్, మహబూబాబాద్, ములుగు జిల్లాల్లో కాకుండా మిగిలిన 29 జిల్లాల్లో యూఆర్ఎస్ స్కూల్స్ కొనసాగుతున్నాయి. ఆ 4 జిల్లాల్లోని పిల్లలు పక్క జిల్లాల్లోని యూఆర్ఎస్ స్కూల్స్‌లో విద్యను కొనసాగిస్తున్నారు.

### విశాఖలో రెచ్చిపోయిన ల్యాండ్ మాఫియా

# తహశీల్దార్ దారుణ హత్య

## ఇంటికి వెళ్లి మరీ దుండగుడి దాడి

## నేరస్తుల వేటకై రంగంలోకి దిగిన పది ప్రత్యేక బృందాలు

**విశాఖ క్రైం - ప్రభాతవార్త:** ప్రపంచ పటంలోనే తనకంటూ ప్రత్యేకస్థానం సంపాదించుకున్న విశాఖ మహా నగరంలో ప్రశాంతత కరువైంది. భూ మాఫియా చెలరేగిపోవడంతో తరచూ కిడ్నాప్‌లు, హత్యలు జరుగుతూనే ఉన్నాయి. తాజాగా భూ మాఫియా చేతిలో విశాఖ చినగదిలి రూరల్ తహశీల్దార్ సనపల రమణయ్య బలయ్యాడు. రమణయ్య నివాసం ఉంటున్న కొమ్మాదిలోనే చరణ్ క్యాస్టిల్ అపార్ట్‌మెంట్ వద్దే ఆయన హత్యకు గురయ్యారు. రమణయ్యపై గుర్తు తెలియని వ్యక్తి ఇనుపరాడ్డుతో దాడి చేయగా, ఎమ్మార్వో అక్కడికక్కడే కుప్ప కూలారు. వెంటనే ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మరణించారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాకుళం జిల్లాకు నందిగామ మండలం దిమ్మిలాడ గ్రామానికి చెందిన సనపల రమణయ్య (42) విశాఖ రూరల్ ఎమ్మా ర్వోగా పనిచేస్తూ కొమ్మాదిలోని ఎస్టీబీఎల్ థియేటర్ వెనుకఉన్న చరణ్ క్యాస్టల్ అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్నారు. ఇదిలా ఉండగా నాలుగు రోజుల క్రితం రమణయ్య విజయనగరం జిల్లా కొండపల్లి ఎమ్మార్వోగా బదిలీ అయ్యారు. శుక్రవారం నాడు కొండపల్లి తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం సాయంత్రం ఐదు గంటల సమయంలో కొమ్మాదిలోని తన ఇంటికే చేరుకున్నారు. రాత్రి పది గంటల సమ యంలో రమణయ్యకు ఫోన్ రావడంతో అపార్ట్ మెంట్ గ్రౌండ్ ఫ్లోర్‌కు చేరుకున్నారు. పంచలు కట్టుకున్న ఇద్దరు వ్యక్తులు మాట్లాడి వెళ్లిన తర్వాత మరోవ్యక్తి తహశీల్దార్‌తో మాట్లాడే ప్రయ త్నంచేశాడు. కొన్ని నిమిషాల వాగ్వాదం తర్వాత పదునైన ఆయుధంతో ఎమ్మార్వోపై పలు మార్లు దాడి చేశాడు. దీంతో వాచ్‌మెన్ కేకలు వేయడంతో దుండగుడు అక్కడి నుంచి పరారయ్యాడు. తీవ్ర గాయాలైన తహశీల్దార్ రమణయ్య అక్కడికక్కడే కుప్పకూలాడు. వెంటనే వాచ్‌మెన్ తహశీల్దార్ కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చాడు. దీంతో వారు వెంటనే ఆయనను ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం తెల్లవారు జామున సుమారు 3గం.ల సమయంలో మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీస్ కమిషనర్ రవిశంకర్, జాయింట్ పోలీస్ కమిషనర్ ఫకీరప్ప, డిసిపి-1, మణికంఠ ఘటనా స్థలానికి చేరుకున్నారు. నిందితుల కోసం ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు.

## హాట్ టాపిక్‌గా దిల్‌రాజు, కెసిఆర్ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 3:** టాలీవుడ్ నిర్మాత దిల్‌రాజు మాజీ సిఎం కెసిఆర్‌ను కలిశారు. దిల్‌రాజు తన సోదరుడు శిరీష్‌రెడ్డి కుమారుడు అశిశ్‌రెడ్డి వివాహానికి రావాలని కెసిఆర్‌ను ఆహ్వానించారు. పెళ్లికార్డు ఇచ్చి మ్యారేజ్‌కు రావాల్సిందిగా కోరారు. ఇటీవల మెకాలు సర్జరీ కావడంతో కెసిఆర్ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. దిల్‌రాజు వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తారనే ప్రచారం జరుగుతోంది. కాంగ్రెస్ నుంచి నిజామాబాద్ ఎంపీకి పోటీ చేస్తారని ప్రచారం ఉంది. ఇటీవల దిల్‌రాజు సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో భేటీ కావడంతో రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైంది. అయితే కాంగ్రెస్ ఎంపీ టికెట్ కోసం దిల్‌రాజు గాంధీభవన్‌లో ఎలాంటి అప్లికేషన్ ఇవ్వలేదు.

## ప్రజల్లో సమతా స్ఫూర్తిని నింపాలి: చినజీయర్‌స్వామి

**వరంగల్, ప్రభాతవార్త :** సమాజంలో ఉన్న అసమానతలను తొలగించి సమతా స్ఫూర్తిని నింపాలని త్రిదండి శ్రీరామన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి పిలుపునిచ్చారు. వికాసతరంగిణి వరంగల్ శాఖ ఆధ్వర్యంలో సమతా దీక్షలో భాగంగా నగర సంకీర్తన అనంతరం శనివారం సీకేఎం కళాశాల మైదానంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 20 నుంచి మార్చి1వ తేదీ వరకు జరగనున్న శ్రీరామనుజ జీయర్ సమతా స్ఫూర్తిని ప్రజల్లో నింపేందుకు 'సమతా కుంభ్ -2024' పేరిట ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈనెల 27 వరకు అందరం సమతా యాత్ర-సమతాదీక్ష నిర్వహించను న్నామని చెప్పారు. దీక్షలో పాల్గొని సమతా దీక్షను విజ యవంతం చేయాలని కోరారు. సమతా అనే రూ పా నికి ప్రతిరూపం రామానుజులని తెలిపారు.

## సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో ఇద్దరు విద్యార్థినులు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 3:** జిల్లా కేంద్రమైన భువనగిరి పట్టణంలోని బాలికల సాంఘిక సంక్షేమ వసతి గృహంలో పదో తరగతి చదువుతున్న ఇద్దరు బాలికలు ఆత్మహత్య చేసుకున్నారు. శనివారం రాత్రి భోజనం చేసిన తర్వాత హాస్టల్ గదిలోకి వెళ్లి ఉరి వేసుకున్నారు. గమనించిన తోటి విద్యార్థినులు సమాచారం ఇవ్వడంతో వారిని ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఇద్దరూ మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతులు హబ్సిగూడకు చెందిన భవ్య, వైష్ణవి అని పోలీసులు తెలిపారు. ఘటనపై జిల్లా ఎస్పీ సంక్షేమ అధికారి విచారణ జరుపుతున్నారు.

# రేవంత్‌రెడ్డికి గట్టి సమాధానం ఇస్తాం

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్




కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**హైదరాబాద్ (మూసాపేట), ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** మార్చి 17 తరువాత రేవంత్‌రెడ్డికి గట్టి సమాధానం ఇస్తామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. శనివారం కూకట్‌పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం కూకట్‌పల్లిలోని ఎన్‌కెఎన్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఆ హామీలను నెరవేర్చకుండా పాలన సాగిస్తుందన్నారు. తాము వంద రోజులు పాటు వేచి చేస్తామని, ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే ప్రజలతో కలిసి ప్రజా ఉద్యమాలు చేపడతామన్నారు. ఉచిత బస్ పథకానికి తాము వ్యతిరేకం కాదని, కానీ సరైనన్ని బస్సులు లేకుండా పథకం అమలు చేయడం వల్ల బస్సులలో ప్రయాణించే మహిళలు, పరుషులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.

ఉచిత బస్ పథకం వల్ల ఆటో డ్రైవర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈరోజు వరకు 16మంది ఆత్మహత్యలు చేసుకున్నారని, రాష్ట్రంలోని ఆటో డ్రైవర్లకు ప్రతి నెల పదివేల రూపాయలు సహాయం అందించాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో తెలంగాణ గళం వినిపించాలంటే రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను ఆదరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ఈనాడు కూకట్‌పల్లి నియోజకవర్గంలో భారీ మెజార్టీతో తాను గెలిచాను అంటే దానికి కెటిఆర్, నాటి ముఖ్యమంత్రి కెసిఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమమే ముఖ్య కారణమని అన్నారు. అలాగే ఎంతో నిబద్దతతో పనిచేసే కూకట్‌పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలే నాకు అండగా ఉండి ఇంత మెజార్టీ సాధించడానికి కృషి చేశారని వారిని ఎప్పటికీ మర్చిపోనని అన్నారు.

అనంతరం కూకట్‌పల్లి నియోజకవర్గానికి గతంలో పదవుల పంపకం విషయంలో కొంత అన్యాయం జరిగిందని భవిష్యత్తులో కూకట్‌పల్లి నియోజకవర్గంకు పెద్దపీట వేయాలని ఎమ్మెల్యే కోరగా.. కెటిఆర్ స్పందిందచారు. ఎంతో విజన్ ఉన్న నాయకుడు కెటిఆర్ అని భవిష్యత్తులో కాబోయే ముఖ్యమంత్రి ఆయనేనని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మరోసారి కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీ అందిస్తామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శంభీపూర్ రాజు, కూకట్‌పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కో ఆర్డినేటర్ సతీష్ ఆరోరా, కార్పోరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మైనారిటీలకు 4శాతం రిజర్వేషన్

### మైనారిటీ ప్రతినిధులకు సిఎం రేవంత్ హామీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 3:** శనివారంనాడు సచివాలయంలో మైనారిటీ ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. మైనారిటీలకు 4శాతం రిజర్వేషన్ అమలు జరిగేలా చూడాలని సిఎంకు మైనారిటీ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. మైనారిటీ పాఠశాలల అభివృద్ధికి తగిన బడ్జెట్ కేటాయించాలని ప్రతినిధులు కోరారు. రాష్ట్రంలో వక్ఫ్ భూములను కాపాడటంతో పాటు శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని వినతి చేశారు. మైనారిటీల సమస్యలను పరిష్కరించే పూర్తి బాధ్యత తనదేనని సిఎం హామీ ఇచ్చారు. సిఎం హామీపట్ల మైనారిటీ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. సేవాలాల్ ఉత్సవ కమిటీని ఏర్పాటు చేసి తగిన నిధులు కేటాయించడంతో పాటు ప్రభుత్వం తరఫున సేవాలాల్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కోరుతూ సచివాలయంలో ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే బాలునాయక్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ వినతి పత్రం అందజేశారు.

## గ్యాస్ పథకం ప్రారంభానికి ప్రియాంకను పిలిస్తే నల్ల బెలూన్లు ఎగరేస్తాం: ఎమ్మెల్సీ కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 3:** రూ.500లకే గ్యాస్ పథకం ప్రారంభానికి కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ప్రియాంకగాంధీని ఆహ్వానించడంపై బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యక్రమానికి ప్రియాంకగాంధీని ఏ హోదాలో అహ్వానిస్తారని ఆమె ప్రశ్నించారు. శనివారం కవిత మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలకు పార్టీ నేతలను ఆహ్వానిస్తే నల్ల బెలూన్లు ఎగరవేస్తామని స్పష్టం చేశారు. ఇంద్రవెల్లిలో జరిగిన సభలో సిఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు అర్థరహితం అని ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యానించారు. అమరవీరులకు కూడా కాంగ్రెస్ పార్టీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## 92 ఏళ్ల టాలీవుడ్ చరిత్రలో ఆల్‌టైమ్ బ్లాక్‌బస్టర్



క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్‌వర్మ, యంగ్ హీరో తేజ సజ్జా తాజా చిత్రం 'హను-మాన్' . 92 సంవత్సరాల టాలీవుడ్ చరిత్రలో ఆల్‌టైమ్ సంక్రాంతి బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ప్రశాంత్‌వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వచ్చిన మొదటి చిత్రం ఈ ఫాంటసీ అడ్వెంచర్ ప్రపంచవ్యాప్తంగా 300 కోట్ల గ్రాస్‌మార్క్ దిశగా దూసుకుపోతోంది. ఓవర్సీస్‌లో5 మిలియన్ల మార్క్‌ను అధిగమించింది. ఈచిత్రంపాన్ ఇండియగా విడుదలైంది.. హిందీతో సహా అన్ని భాషల్లో అద్భుతమైన వసూళ్లను సాధించింది. హను-మాన్ నిజానికి నార్త్ రీజియన్‌లోస్ట్రైయిట్ హిందీ సినిమాగా అలరించింది. రీజనల్ టెక్కెట్ ధరలు ఉన్నప్పటికీ హను-మాన్ అనేక బాక్సాఫీసు రికార్డులను బద్దలు కొట్టింది. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్‌పై కె.నిరంజన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మించిన హను-మాన్‌మూడు వారాల రన్‌ను విజయవంతంగా పూర్తిచేసుకుని ఇపుడు నాలుగోవారంలోకి ఎంటరైంది..

## దిల్‌రాజుచే 'షరతులు వర్తిస్తాయి' టీజర్



చైతన్యరావు, భూమిశెట్టి జోడీగా నటించిన చిత్రం 'షరతులు వర్తిస్థాయి' కుమారస్వామి (అక్షర) దర్శకత్వంవహించారు..ఈచిత్రాన్ని స్టార్ లైట్ స్టూడియోస్ బ్యానర్‌పై నాగార్జున సామల , శ్రీష్‌కుమార్ గుండా, డాక్టర్ కృష్ణకాంత్ చిత్తజల్లు నిర్మించారు. ఈచిత్రం త్వరలో రిలీజ్‌కు రెడీ అవుతోంది..శనివారం టీజర్‌ను విడుదలచేశారు. స్టార్‌ప్రొడ్యూసర్ దిల్‌రాజుముఖ్యఅతిథిగా హైదరాబాద్‌లో నిర్వహించారు. దర్శకుడు వేణు ఊడుగుల, మామిడి హరికృష్ణ అతిథులుగా పాల్గొన్నారు. దిల్‌రాజు మాట్లాడుతూ, ఒక మంచి కాన్సెప్ట్‌తో ఈచిత్రాన్ని నిర్మించారని, సాంగ్, టీజర్ చూశానని అన్నారు. తెలంగాణ నేటివ్‌తో తెరకెక్కించారన్నారు. ఇదొక మంచి సినిమా అవుతుందని ఆశిస్తున్నాని చెప్పారు. హీరోచైతన్యరావ్, హీరోయిన్ భూమిశెట్టి, దర్శకుడు కుమారస్వామి,నటి పద్మావతి, పెద్దింటి అశోక్‌కుమార్, నిర్మాత డాక్టర్ కృష్ణకాంత్ చిత్తజల్లు, డైరెక్టర్ వేణు ఊడుగుల మాట్లాడారు.

## 'ముఖ్య గమనిక' సక్సెస్ కావాలని కోరుకుంటున్నా: బన్నీ వాసు


ఐకాన్ స్టారన అల్లు అర్జున్ కజిన్ ముత్తంశెట్టి హీరోగా నటిస్తున్న చిత్రం ముఖ్యగమనిక.. సీనియర్‌సినిమాటోగ్రాఫర్ వేణుమురళీధర్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈసినిమాలో లావణ్య హీరోయిన్‌గా నటిస్తోంది. శివిన్ ప్రొడక్షన్స్ పతాకంపై ప్రొడక్షన్‌నెం21గా రాజశేఖర్, సాయికృష్ణ నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌సింగిల్ 'ఆ కన్ను చూపుల్లోనా'..కు మంచి స్పందన వచ్చింది. ఇటీవల రిలీజైన టీజర్ యూట్యూబ్‌లో 12 లక్షలకు పైగా వ్యూస్ సాధించింది.. తాజాగా ట్రైలర్‌ను బ్లాక్‌బస్టర్ నిర్మాత బన్నీ వాసు విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.. నేను ఈరోజుఇక్కడకు రావటానికి మొదట విరాన్, రెండో ది ఒక కొత్తటీం అంతా



కలిసి సినిమా చేయటమే అని అన్నారు. సోషల్‌మీడియా ప్రభావం చాలా ఉందన్నారు. దాని ద్వారా సినిమా రీచ్ అవటం ఈజీ అయ్యిందన్నారు.కానీ నేను ఇలాంటి స్టేజ్‌మీద నిలబడటానికి 17 సంవత్సరాలు పట్టిందన్నారు. ఏపరిశ్రమలో అయినా ఓర్పు,కష్టం ఈ రెండింటిని నమ్ముకున్న ఎవరూ ఫెయిల్‌కాలేదన్నారు. ఇప్పటికీ సినిమానే నన్ను నడిపిస్తోందన్నారు. ఇలాంటి తపన ఉన్న వ్యక్తి విరాన్ అని అన్నారు. ఈచిత్రం మంచిసక్సెస్ అవ్వాలనికోరుకుంటున్నాని అన్నారు. యువ నిర్మాతలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. హీరో విరాన్ మాట్లాడుతూ, హీరోగా అవకాశంఇచ్చిన దర్శక,నిర్మాతలకు కృతజ్ఞతు అని తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు వేణు మురళీధర్, నిర్మాతలు రాజశేఖర్, సాయికృష్ణ మాట్లాడారు.

## 'హనీమూన్ ఎక్స్‌ప్రెస్' రెండో పాట

ఎన్ఆర్ఐ ఎంటర్‌టైన్‌మెంట్స్ (యుఎస్ఎ) సమర్పణలో న్యూ రీల్ ఇండియా ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రై.లి. పతాకంపై చైతన్యరావు,హెబ్బాపటేల్ జంటగా నటించిన చిత్రం 'హనీమూన్ ఎక్స్‌ప్రెస్'.. తనికెళ్ళ భరణి, సుహాసిని ముఖ్యపాత్రలు పోషిస్తున్న ఈచిత్రానికి బాలరాజశేఖరుని రచయిత దర్శకుడు, కళ్యాణిమాలిక్ సంగీతం అందించారు. కెకె ఆర్, బాలరాజ్ సంయుక్తంగా ఈ రొమాంటిక్ కామెడీని నిర్మించారు.. అయితేకళ్యాణి మాలిఆక్ పుట్టినరోజు సందర్భంగా ఆయన స్వరపరిచిన



మరోరొమాంటిక్ పాట 'ప్రేమ'ను బాహుబలి విజయేంద్రప్రసాద్ విడుదల చేసి తన శుభాకాంక్షలు తెలిపారు. ఆ అందమన ప్రేమ గీతానికి అనురాగ్ కులకర్ణి తన గాత్రం అందించారు. పలువురు సినీ ప్రముఖులు ఆర్‌పి పట్నాయక్, గోపీ మోహనన, చైతన్యప్రసాద్, రవివర్మ తదితరులు ప్రత్యక్షం గానూ, ఆస్కార్ అవార్డు విజేత ఎంఎం కీరవాణి, అవసరాల శ్రీనివాస్, ఇంద్రగంటి మోహనకృష్ణ, వీడియో కాల్స్‌తో తమ శుభాకాంక్షలు తెలిపారు. కీరవాణి కల్యాణ్‌మాలిక్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ రెండో పాటకు మరింత ఆదరణ లభించాలని ఆశీర్వదించారు.

## గ్రాఫిక్స్ పర్వంలో మంచు లక్ష్మి 'ఆదిపర్వం'



రావుల వెంకటేశ్వరరావు సమర్పనలో అన్వికా ఆర్ట్స్ , ఎ.వన్‌ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్త నిర్మాణంలో రూపుదిద్దుకఉంటున్నచిత్రం ఆదిపర్వం.. మంచు లక్ష్మి ప్రధాన పాత్రలో నటిస్తోంది. ఐదు భాషల్లో నిర్మాణం జరుపుకుంటోంది. ఈచిత్రానికి దర్శకుడు సంజీవ్ మేగోటి . ఈచిత్రం 1974 నుంచి 1992 వరకు మధ్య జరిగే పీరియాడిక్ డ్రామి అని ఈచిత్రం గ్రాఫిక్స్ వర్క్స్ చాలా హైలెట్‌గా నిలుస్తుందని తెలిపారు. భారతదేశంలోని అన్ని భాషలతోపాటు హిందీలో కూడ సిద్ధం అవుతోందని తెలిపారు. ఇటీవల విడుదలై సంచలన విజయాన్ని సొంతం చేసుకున్న హనుమాన్ చిత్రం లాగే ఈసినిమా కూడ అద్భుతమైన సక్సెస్ సాదిస్తుందని దర్శకుడు సంజీవ్ మేగోటి అన్నారు. నాగలాపురం నాగమ్మగా మంచు లక్ష్మి తన నటవిశ్వరూపం చూడవచ్చని తెలిపారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఘంటా శ్రీనివాస్‌రావు మాటాడుతూ, ఈచిత్రంలో మంచు లక్ష్మి పాత్ర చాలా గొప్పగాఉంటుందన్నారు. ఆమెతోపాటు ఆదిత్య ఓం, ఎస్తర్ నోరోనా,శ్రీజిత ఘోష్, వెంకట్ కిరణ్, సత్యప్రకాష్, సుహాసిని, హ్యారీజోష్, సమ్మెట గాంధీ , జెమినీ సురేష్, యోగికాత్రి, గడ్డం నవీన్ తదితరులు నటిస్తున్నారని తెలిపారు. ఈచిత్రానికి నటి మంచు లక్ష్మి నటన హైలెట్‌గా ఉంటుందన్నారు.



న్యూ ఫొటో లుక్: ఊర్వశీ రైతేలా

## సమ్మర్ రిలీజ్‌కు 'లవ్ గురు' రెడీ

వైవిధ్యమైన కాన్సెప్ట్ మూవీస్ చేస్తూ సౌత్ ఫిలిం ఇండస్ట్రీలోహీరోగా ఓ ప్రత్యేకత తెచ్చుకున్నారు విజయ్ అంటోనీ.. ఆయన తొలిసారి రొమాంటిక్ ఎంటర్‌టైనర్ జానర్‌లో రోమియో మూవీ తెలుగులో'లవ్ గురు' పేరుతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసినిమాలోమృణాళిని రవి హీరోయిన్‌గా నటిస్తోంది.. లవ్ గురు సినిమాను విజయ్ అంటోనీ ఫిలిం కార్పొరేషన్ బ్యానర్‌పై



మీరా విజయ్ అంటోనీ సమర్పణలో విజయ్ అంటోనీ నిర్మిస్తున్నారు. వినాయక్ వైద్యనాథన్ దర్శకత్వం వహిస్తున్నారు. శనివారం లవ్ గురు సినిమా రిలీజ్ అప్‌డేట్ అందించారు. సమ్మర్‌లో ఈసినిమాను విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. ఈసందర్భంగా రిలీజ్ చేసిన పోస్టర్ ఆకట్టుకుంది. శోభనం రోజు గదిలో భర్త ఆశ్చర్యపోతూ చూస్తుండగా, భార్యరమ్ కలిసి ఇవ్వటాన్ని పోస్టర్‌లో రివీల్ చేశారు. భార్యభర్తలుగా విజయ్ అంటోనీ, మృణాళిని రవి క్యారెక్టర్లు ఎలా ఉండబోతున్నాయి? అనేది ఇలా సింబాలిక్‌గా పోస్టర్ ద్వారా చూపించారు.త్వరలో రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నారు.

## బుర్జ్ ఖలీఫాలో సెలబ్రిటీ క్రికెట్ లీగ్ (సిసిఎల్)-2024 ప్రోమో లాంచ్

సెలబ్రిటీ క్రికెట్ లీగ్ 10వ సీజన్‌ను దుబాయ్‌లో ఈనెల 2న అద్భుతమైన షోతో కిక్ స్టార్ట్ చేశారు. గ్లోబల్ మెట్రోపలిస్, వండర్‌ఫుల్ బుర్జ్ ఖలీఫాపై ఈ సీజన్ ప్రోమోను లాంచ్ చేశారు. సిసిఎల్ మొత్తం 8 జట్లనుంచి సూపర్‌స్టార్లు, కెప్టెన్లు కిచ్చాసుదీప్, సోహైల్ ఖాన్, ఆర్య ,జీవా, థమన్, సుధీర్‌బాబు, జిస్సు సేన్ గుప్తా, టన్ను థిల్లాన్ , సోనూసూద్, ఇంద్రజిత్ సుకుమారన్, ఉన్ని ముకుందన్ దుబాయ్‌లో ప్రత్యేకంగా వీక్షించారు.. సెలబ్రిటీ క్రికెట్ లీగ్ అనేదిసినిమా.. క్రికెట్‌నుకలిపి స్పోర్ట్‌ఎంటర్‌టైన్‌మెంట్ . భారతదేశంలో 8 విభిన్నభాషల నుంచి 200 ప్లస్ మందఇ నటీనటులను ఒక చోట చేర్చే ఏకైక స్పోర్ట్స్ లీగ్. ఇది క్రీడలు, వినోదాల



కలయిక.. గ్రాండియస్ లీగ్ ఫిబ్రవరి 23న షార్జాలో ప్రారంభం కానుంది. భారతదేశంలో మరో మూడు వీకెండ్స్‌లో20 యాక్షన్ ప్యాక్డ్ అద్భుతమైన మ్యాచ్‌లతో క్రికెట్ అభిమానులను ,ప్రేక్షకులను అలరిస్తుంది.. అడ్రినలిన్-పంపింగ్ టోర్నమెంట్ సోనీ స్పోర్ట్స్ టెన్ 5, జియో సినిమా , పలు ప్రాంతీయ ఛానల్స్‌లోప్రత్యక్ష ప్రసారంకానుంది. సెలబ్రిటీ క్రికెట్ లీగ్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ విష్ణువర్ధన్ ఇందూరి మాట్లాడుతూ, సిసిఎల్ మొదటి నుంచి అద్భుతంగా అలరిస్తుందన్నారు. ప్రతి ఏటా లీగ్ వృద్ధి చెందటం లీగ్‌లో క్రికెట్ ఆడే ప్లేయర్స్ ప్యాషన్‌కి ప్రతిబింభం అన్నారు. సిసిఎల్ 2024 గతంలో కంటే బిగ్గర్‌గా ఉండబోతోందని తెలిపారు.

## కొత్త సినిమాల టైటిల్స్‌కు రిజిస్ట్రేషన్లు: 'మా'-ఎపి వెల్లడి

కొత్త సినిమాల టైటిల్స్‌ను మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ ('మా'-ఎపి)లో రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చని 'మా-ఎపి' వ్యవస్థాపకుడు, సినీ దర్శకుడు దిలీప్‌రాజా తెలిపారు. శనివారం ఆయన తెనాలిలో మీడియాతో మాట్లాడారు.. సెన్సార్ కార్యాలయం ఈమేరకుతమకు అంగీకార



పత్రం ఇచ్చిందన్నారు. తెలంగాణ, ఆంధ్రలో ఇప్పటికే రిజిస్టర్ చేయబడిన టైటిల్స్‌కు 'మా-ఎపి' ఆమోదం ఇవ్వదని పేర్కొన్నారు. సెన్సార్ బోర్డు ఆమోదం ఉన్న ఏ ఫిలిమ్ ఛాంబర్‌లో అయినా ఒకసారి టైటిల్ రిజిస్టర్ అయితే అదే టైటిల్‌ను వేరొక నిర్మాణ సంస్థకు ఇవ్వటం ఎంతమాత్రం జరగదని ఆయన స్పష్టంచేశారు. ఎపిప్రభుత్వ చలన చిత్ర అభివృద్ధి సంస్థ ద్వారా ఆయా నిర్మాణ సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా లొకేషన్లను ఇస్తున్నట్టు తెలిపారు. గతంలో ప్రభుత్వం జీఓ జారీ చేసిందని దిలీప్‌రాజా తెలిపారు. తమవద్ద పోస్ట్‌ప్రొడక్షన్ చేసుకున్న సినిమాలకు పబ్లిసిటీ, డ్యూరేషన్ సర్టిఫికెట్,లాబ్ లెటర్ ఇవ్వబడుతుందని పేర్కొన్నారు. ఆంధ్రాలో సినీ పరిశ్రమ అభివృద్ధికి తాము ఎంతగానో కృషిచేస్తున్నామని ప్రభుత్వం తమ విన్నపాలను పరిగణలోకి తీసుకునితగిన చర్యలు తీసుకోవాలని కోరారు. నిరానమతలు కావాల్సిన నైతిక సదుపాయాలను కల్పించే దిశగా ఆంధ్రప్రదేశ్‌లో నివాసం ఉంటున్న సినిమా కుటుంబ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేయాల్సిందిగా ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సమావేశంలోనటి టీనా చౌదరి, మహేశ్వరి, నటులు మిలటరీ ప్రసాద్, అమీర్ చౌదరి, మన్నే సత్యనారాయణ తదితరులున్నారు.

## నేను బతికే ఉన్నా..!


ప్రముఖ బాలీవుడ్ నటి పూనమ్ పాండే మరణం గురించి శుక్రవారం ఉదయం ఆమె ఇన్‌స్టా ఖాతాలో ఆమె వ్యక్తిగత సిబ్బంది పోస్ట్‌చేయటం యావత్ ఇండస్ట్రీని దిగ్భ్రాంతికి గురిచేసిన సంగతి తెలిసిందే. అయితే ఈక్రమంలో

**సర్వైకల్ క్యాన్సర్ నానాటికీ ప్రమాదభరితంగా మారుతోంది..!**

**అవగాహన కల్పించేందుకే చనిపోయినట్టు పోస్ట్ పెట్టించా**

**- పూనమ్ పాండే వీడియో సందేశం ...**

**ఈ రకమైన ప్రచారం సరైంది కాదని నెటిజన్ల పెదవివిరుపు**



తాజాగా శనివారం పూనమ్‌పాడే. తాను బతికే ఉన్నానంటూ ఇన్‌స్టాలోవీడియో షేర్ చేసింది.. సర్వైకల్ క్యాన్సర్ నానాటికీ ప్రమాదభరింగా ఉంటోందని, దానిపై అవగాహన కల్పించేందుకే చనిపోయినట్టు పోస్ట్ పెట్టించానని ఆమె వెల్లడించింది. ' మీ అందరితో ఒక ముఖ్యమైన విషయం చెప్పాలని ఉందని.. నేను ఎక్కడికీ వెళ్లలేదు.. బతికే ఉన్నా.. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వల్ల ప్రాణాలు కోల్పేలేదు.. కానీ అది వేలాది మహిళల ప్రాణాలు బలిగొంది..అంటూపేర్కొంది.. ఇతర క్యాన్సర్ల మాదిరిగా కాకుండా దీన్ని నివారించటం సాధ్యమే అంటూచెప్పుకొచ్చింది.. హెచ్‌పీవీ వ్యాక్సిన్ లేదా ముందస్తుగా చర్యలు తీసుకుని గుర్తించటం, అవసరమని, ఈ వ్యాధితో ఎవరూ ప్రాణాలు కోల్పోకుండా ఉండే అనేక మార్గాలు ,సూచనలు ఉన్నాయంటూ చెప్పుకొచ్చింది.. అందరికీ అవగాహన కల్పిద్దాం.అంటూ పేర్కొంది. అయితే ఈ వీడియోను చూసిన పలువురు నెటిజన్లు ఆమె తీరుపై ఒకింత మండిపడుతున్నారు.ఈ రకమైన ప్రచారం సరైంది కాదని పెదవివిరుస్తున్నారు.

**రవితేజ తాజా యాక్షన్ చిత్రం 'ఈగల్'.. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై నిర్మాత టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహనిర్మాత.. కావ్యాథాపర్, అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్లుగా నటించారు. ఫిబ్రవరి 8న ఈచిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. .ఈనేపథ్యంలో నిర్మాత టీజీ విశ్వప్రసాద్ మీడియాతో మాట్లాడారు.**

**'ధమాకా' తర్వాత రవితేజతో చేస్తున్నపుడు..అంచనాలు ఉంటాయి..'ఈగల్' ఎలా ఉండబోతోంది?**

ధమాకా మాస్ ఎంటర్‌టైనర్.. ఈగల్ చాలా క్లాసిక్ స్టయిలిష్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్.. ఇందులోఎంటర్‌టైన్‌మెంట్ బేస్ మాస్ ఉంది.. ఈగల్ కంటెంట్ అద్భుతంగా ఉంటుంది.. ఆడియెన్స్‌ను అలరించే చాలా మంచి ఎలిమెంట్స్ ఉన్నాయి.. కచ్చితంగా ప్రేక్షకులు చాలా ఎంజాయ్ చేస్తారు. రవితేజగారు సరికొత్తగా కన్పించబోతున్నారు. కథ,మెసేజ్, యాక్షన్, సాంగ్స్ అన్నీ ఎక్స్‌ట్రార్డినరీగా ఉంటాయి.



**రవితేజతో బ్యాక్‌టు బ్యాక్ సినిమాలు చేయటానికి కారణం?**

రవితేజగారితో మాకు ఎక్స్‌ట్రార్డినరీ రిలేషన్‌షిప్ ఉంది.. ఆ రిలేషన్‌షిప్‌తోనే ఆయనతో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్నాం.

**దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని గురించి?**

### ప్రతి నెలా మా నుంచి ఒక చిత్రం విడుదల

కార్తీక్ ఘట్టమనేని గారితో ఎప్పటి నుంచోమా అనుబంధం ఉంది.. ధమాకా సమయంలోనే ఈప్రాజెక్టు ప్లాన్‌చేశాం.. ఈగల్‌ను అద్భుతంగా తీవారు. మా నిర్మాణంలో మరో సినిమా చేస్తున్నాం. త్వరలో అనౌన్స్‌చేస్తాం.

**మొదట ఈచిత్రాన్ని జనవరి 13న రిలీజ్ చేయాలనుకున్నారు. ఇపుడు ఫిబ్రవరిలో 9న వస్తున్నారు. ట్రేడ్‌లో క్రేజ్ పెరిగిందని భావిస్తున్నారా?**

పరిశ్రమ మేలుని దృష్టిలోపెట్టుకుని ఆ నిర్ణయ తీసుకున్నాం. ట్రేడ్ విషయానికొస్తే అపుడు మేం సెకండ్ బెసన్ల.. ఇపుడు నెంబర్‌వన్.. మిగతా చినరతాలు వేటి రీచ్ వాటికున్నాయి.

**పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నుంచి ఈఏడాది ఎన్ని సినిమాలు విడుదల కావచ్చు?**

మినిమం 15 సినిమాలు విడుదల అవుతాయి.. ఇవి పోస్ట్‌ప్రొడక్షన్‌లోఉన్నాయ. ప్రొడక్షన్‌లో దాదాపు 6 చిత్రాలు ఉన్నాయి.. ఇవికాకుండా ఈటీవి విన్ కోసం కొన్ని చిత్రాలు నిర్మాణం అవుతున్నాయి.అలాగే దాదాపు నాలుగు సినిమాలు అమెరికాలో చేస్తున్నాం.. ప్రతి నెలా మా నుంచి ఒక చిత్రం విడుదల కానుంది.. ఈ ఏడాది 50 చిత్రాల మైలురాయిని అందుకుంటామని భావిస్తున్నాం.

**ప్రభాస్‌తో 'రాజాసాబ్' ఎపుడు?**

త్వరలోనే తెలియజేస్తాం.

**ఓటిటిలో చేసే ఆలోచన ఉందా?**

మేంఒటిటి ఫ్లాట్‌ఫామ్ చేయటం ఉండదు. కానీ మేం ఒటిటిలోబిగ్గర్ రోల్ ప్లేచేస్తాం.

## వరుణ్‌తేజ్ 'ఆపరేషన్ వాలెంటైన్' రిలీజ్ డేట్



మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్ మేడిన్ బాలీవుడ్‌ప్రాజెక్టు ఆపరేషన్ వాలెంటైన్.. అద్భుతమైన పోస్టర్లు, ఎడ్జ్ ఆఫ్ ది సీట్ యాక్షన్‌థ్రిల్లర్‌గా ప్రామిస్ చేసిన గ్రిప్పింగ్ టీజర్, రిపబ్లిక్ డేకు ముందు దేశభక్తి జ్వాలను రగలించిన ఫస్ట్‌సింగిల్ వందేమాతరంతో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నఈ తెలుగు, హిందీ ద్విభాషా చిత్రం కొత్త విడుదల తేదీని మేకర్స్ ప్రకటించారు.. ఆపరేషన్ వాలెంటైన్ మార్చి 1న ప్రపంచ వ్యాప్తగా విడుదల కానుద. సినిమాకు సంబంధించిన ప్రమోషన్ కార్యక్రమాలు జోరుగాసాగుతున్నాయి.. మిక్కీజె.మేయర్ స్కోర్‌చేసిన మొదటి సింగిల్ వాఘా బోర్డర్‌లోలాంచ్ చేశారు. మరో నెలలో సినిమా థియేటర్లలోకి రానుంది.. ఈచిత్రంతో తెలుగులో అరంగేట్రం చేస్తున్న మానుషి చిల్లర్ రాడార్ ఆఫీసర్‌గా కన్పించనుంది.. వైమానిక దళవీరుల అలుపెరుగని పోరాటాన్ని,దేశాన్ని రక్షించటంలో వారు ఎదుర్కొంటున్న సవాళ్లనుఅద్భుతంగా చూపించబోతుంది.

## ఎమోషనల్ జర్నీగా ...

మాజీ సిఎం దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పాదయాత్ర ఆధారంగా రూపొందించిన సినిమా యాత్ర.. దీనికి కొన సాగింపుగా రూపొందిన చిత్రం 'యాత్ర-2'.. ఇందులో వైఎస్ పాత్రలో స్టార్ హీరో మమ్ముట్టి నటించారు. ఆయన కుమారుడిగా జగన్ పాత్రలో కోలీవుడనస్టార్ జీవా నటించారు. ఈచిత్రానిన ఫిబ్రవరి 8న విడుదలచేస్తున్నారు. శనివారం ట్రైలర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో జీవా తదితరులు మాట్లాడారు. మహి వి.రాఘవ్ దర్శకత్వంలోత్రీ ఆటమ్ లీవ్స్, నీ సెల్యులాయిడ్, శివ మేక సంయుక్తంగా నిర్మించారు.. సంతోష్ నారాయణన్‌సంగీతం అందించారు.





విహారాలకు వెళుతున్నా అక్కడి పరిస్థితులను క్షుణ్ణంగా గమనించుకోవాలి.

**ఇరుగుపొరుగు...** చెబితే కాదు..గమనించడం ద్వారానే చిన్నారులు ఎక్కువగా నేర్చుకుంటారు. కుటుంబ సభ్యులతోపాటు ఇరుగుపొరుగు ప్రభ్యావం కూడా పిల్లలపై ఎక్కువేనట. అందుకే ముందు మీరు చుట్టుపక్కల వాళ్లతో సత్సంబంధాలు మెరుగుపరచుకోండి. చిరునవ్వుతో అందరినీ పలకరించండి.

# ఆ అయిదేళ్లు జాగ్రత్త..

**పిల్లల బంగారు భవిష్యత్తుకి బాల్యమే పునాదంటారు. అందుకే మొదటి అయిదేళ్లూ చాలా కీలకం. ఈ దశలోనే వారి ఎదుగుదల అంతా పూర్తవుతుంది. ఈ సమయంలో వారిపై ప్రభావం చూపే అంశ్యాలనేకం. వాటి విషయంలో జాగ్రత్తగా ఉండాలి. అవేంటంటే..**

**వాతావరణం..** పిల్లల ఆరోగ్యంగా ఎదగాలని బలమైన ఆహారం ఇవ్వడానికి ప్రాధాన్యం ఇస్తుంటాం కదా!కానీ చుట్టూ ఉండే వాతావరణం కూడా వారిపై ప్రభావం చూపుతుంది. గాలి, శబ్ధ కాలుష్యాలు, గుమగూడిన జనం, వంటివి పిల్లల ఎదుగుదలపై దుష్ప్రభావాలు ఊపుతాయని తాజా పరిశోధనలు వెల్లడించాయి. అందుకే అయిదేళ్లలోపు పిల్లలకు ఇంటి వాతావరణంలోనే కాదు..బయటకు, అవతలివాళ్లూ సానూలంగా స్పందిస్తారు. వీలైనంతవరకూ కోపం, అరవడం వగైరాలకు దూరంగానూ ఉండాల. ఈ తీరుతో పిల్లలు ఆరోగ్యకరమైన వాతావరణంలో పెరగగలుగుతారు.

**కాలుష్యం...** వాహనాలు, పరిశ్రమల నుంచి విడుదలయ్యే టాక్సిన్లు నాడీవ్యవస్థ మీద దీర్ఘకాలంలో దుష్ప్రభావం చూపుతాయి. అంతేకాదు..ఆస్తమా వంటి శ్వాసకోస సంబంధిత వ్యాధులకీ దారితీస్తాయి. అందుకే అలాంటి వాతావరణానికి దూరంగా.. సాధ్యమైనంత వరకు పచ్చదనం చుట్టూ ఉండేలా చూసుకోవాలి. రణగొణ ధ్వనులు లేని, కాలుష్య రహిత ప్రదేశాలకే ప్రాధాన్యం ఇవ్వాలి. అప్పుడేపిల్లల్లో శారీరక, మానసిక ఎదుగుదల సరిగా ఉంటుంది.



# ఈ అలవాట్లకు గుడ్‌బై చెబితే మంచిది..

**పెళ్లి, పిల్లలు.. కారణం ఏదైనా విరామ తర్వాత కెరియర్ తిరిగి మొదలు పెట్టాలంటే మనసులో ఎన్నో అనుమానాలు. ఇవి ఆత్మవిశ్వాసాన్ని దెబ్బ తీస్తాయి. కెరియర్‌లో వెనకబడేట్టు చేస్తాయి. కొన్ని అలవాట్లు.. ఆలోచనలకు గుడ్‌బై చెబితే అనుకున్న విధంగా ఉన్నత స్థానానికి చేరుకోవచ్చంటున్నారు నిపుణులు.**

విరామం తర్వాత ఉద్యోగంలో చేరడానికి చాలామంది అధైర్యపడు తుంటారు. వెనకడుగు వేస్తారు. అలాకాకుండా వెళ్లానుకుంటున్న రంగంపై అవగాహన పెంచుకొని, నైపుణ్యాలు సంపాదించుకోవాలి. మార్పు అనగానే భయపడపోకుండా యథాతథంగా స్వీకరించడానికి సిద్ధంకండి. మొదట్లో ఇబ్బంది పడ్డా.. కొన్నాళ్ల తర్వాత దీనికే ఇత భయపడ్డానా అని నవ్వుకుంటారు. లక్ష్యం లేకుండా పనిచేయడం అంటే కళ్లకు గంతలు కట్టుకుని దారీతెన్నూ లేకుండా నడవడంలాంటిది. అలా కాకుండా అ అయిదేళ్లలోపు పదోన్నతి పొందాలి. ఇన్ని ప్రాజెక్టులు పూర్తిచేయాలని లక్ష్యాలు పెట్టుకోండి. దాన్ని చేరుకోవడానికి మిమ్మల్ని మీరు మోటివేట్ చేసుకుంటూ పనిచేయండి. వైఫల్యాలెదురైనా అవి సహజమే అనుకొని మళ్లీ మీ ప్రయత్నం మీరు చేయండి. క్రమంగా అనుకున్న స్థాయికి చేరుకుంటారు. ఇబ్బందులెన్నెదురైనా అనుకున్నది సాధించేవరకు ప్రయత్నం విరమించకూడదని ఉన్నతస్థానాల్లోని మహిళలు తమ అనుభవాల్ని చెబుతుంటారు.

అది నూటికి నూరుపాళ్లూ నిజం. జట్టు సభ్యుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపాల్సిన నాయకత్వ బాధ్యతలు ఇస్తే.. అసాధ్యం.. నావల్ల కాదు వంటి మాటలు అనొద్దు. ఇలా మాట్లాడటం వల్ల సభ్యులం దరిలోనూ అపనమ్మకం ఏర్పడుతుంది. ప్రతికూల ఆలోచ నలు, ఆత్మన్యూనతలను తరిమేయడాన్ని సాధనతో సాధించండి. ❑

# రికార్డు పుటల్లోకి ఎక్కారీ సాహస నారి !

**మైనస్ 50 డిగ్రీల ఉష్ణోగ్రత, గంటకు 60 కిలోమీటర్ల వేగంతో వీచే శీతల గాలులు, ఎటుచూసినా మంచు తప్ప మనిషి కానరాడు. మరి, ఇలాంటి చోట నడవడమే ఓ సవాలనుకుంటే.. ఎన్నో సాహసాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తున్నారు బ్రిటిష్ ఆర్మీ ఆఫీసర్ హర్‌ప్రీత్ చాందీ. భారత సంతతికి చెందిన ఆమె.. అంటార్కిటికాను ఒంటరిగా చుట్టొస్తూ ఇప్పటికే పలు అరుదైన ఘనతలు సాధించారు. తాజాగామరో కొత్త రికార్డును తన ఖాతాలో వేసుకున్నారు. మంచు ఖండంలో కేవలం 31 రోజుల్లోనే 1,130 కిలోమీటర్ల దూరం ఒంటరిగా, అత్యంత వేగంగా స్కీయింగ్ చేసిన తొలి మహిళగా రికార్డుల కెక్కారు చాందీ. మహిళలు గట్టిగా అనుకుంటే అసాధ్యమనేదే ఉండదని నిరూపించడమే తన సాహస యాత్రల లక్ష్యం అంటోన్న ఈ ఆర్మీ ఆఫీసర్ గురించి కొన్ని ఆసక్తికర విశేషాలు తెలుసుకుందాం..**

ఓ వైపు వృత్తిని ప్రేమిస్తూ.. మరోవైపు తమ ప్రవృత్తులకు పదును పెడుతుంటారు కొంతమంది మహిళలు. హర్‌ప్రీత్ చాందీ కూడా ఇదే కోవకు చెందుతారు. భారత సిక్కు కుటుంబానికి చెందిన ఆమె కుటుంబ సభ్యులు బ్రిటన్‌లో స్థిరపడ్డారు. దాంతో చాందీ కూడా అక్కడే పుట్టారు. పెద్దయ్యే క్రమంలో సాహసాలపై మక్కువ పెంచుకున్న ఆమె. 2007లో బ్రిటిష్ ఆర్మీలో చేరారు. ప్రస్తుతం అక్కడి 'ప్రాంతీయ పునరా వాస కేంద్రం'లో ఫిజియోథెరపిస్ట్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ క్రమంలో గాయపడిన సైనికులు, అధికారులకు శిక్షణ ఇవ్వడం, పునరావాసం కల్పించడం ఆమె విధి.

**ఆమె రికార్డు బద్దులు ....** ఇలా వృత్తిపరంగానే కాదు.. వ్యక్తిగతంగానూ అరుదైన సాహసాలు చేస్తూ మహిళల్లో స్ఫూర్తి నింపాలని లక్ష్యంగా పెట్టుకున్నారు చాందీ. ఈ ఆలోచనతోనే మంచు ఖండం అంటార్కిటికాను చుట్టేస్తూ అనితర సాధ్యమైన రికార్డులు సృష్టిస్తున్నారామె. తాజాగా మరో రికార్డును తన సిగలో చేర్చుకున్నారు చాందీ. అంటార్కిటికాలోని హెర్క్యులస్ ఇన్‌లెట్ నుంచి దక్షిణ ధృవం వరకు.. సుమారు 1.130 కిలోమీటర్ల దూరాన్ని కేవలం 3 రోజుల 13 గంటల 19 నిమిషాల్లో నడిచారామె. దీంతో అటార్కిటికాలో ఒంటరిగా, అత్యంత వేగంగా స్కీయింగ్ చేసిన తొలి మహిళగా చరిత్రకెక్కారు చాందీ. నవంబర్ 26తో తాను మొదలుపెట్టిన ఈ సాహసయాత్రను డిసెంబరు 28తో పూర్తి చేశారు. దీంతో కెనెడా మహిళ కరోలిన్ కొటె రికార్డును బద్దలుకొట్టారు చాందీ. ఈ దూరాన్ని 33 రోజుల్లో పూర్తిచేశారు. నేను చేసిన గత సాహసపాల కంటే ఇది భిన్నమైంది. ఎందుకంటే ఇది వేగంతో ముడిపడి ఉంది. దీనికి తోడు ఇక్కడి ప్రతికూల వాతావరణ పరిస్థితులు ప్రతిక్షణం నాకు సవాలుగా మారాయి. వాటిని ఎదుర్కొంటూ, 75 కిలోల స్లెడ్జ్ (అత్యవసర వస్తువుల, ఆహార పదార్థాలతో కూడిన ప్యాకింగ్)ను లాగుతూ రోజులో సగటున



12-13 గంటలు నడిచేదాన్ని. గత రికార్డును బద్దలు కొట్టాలన్న లక్ష్యంతోనే యాత్ర ప్రారంభించా. అనుకున్నది సాధించినందుకు చాలా సంతోషంగా ఉంది. అంటూ తన ఆనందాన్ని పంచుకున్నా చాందీ.

**సాహసాలతో సహవాసం !.....** సాహసాలతోనే సహవాసం చేసే ఈ ఆర్మీ డాక్టర్. గతంలోనూ పలు అరుదైన రికార్డులకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచారు. ఈ క్రమంలోనే అల్ట్రా మారథాన్స్‌లో భాగంగా సహారా ఎడారిని చుట్టేశారు. ఇక అంటార్కిటికాను చుట్టేయాలన్న లక్ష్యంతో 2022లో దక్షిణ ధృవానికి చేరుకొని.. ఒంటరిగా ఈ సాహస యాత్ర పూర్తిచేసిన మొదటి వర్ణ మహిళ (శ్వేత జాతీయురాలు కాని మహిళ)గా చరిత్ర సృష్టించారు. ఈ మంచు ఖండంలో ఒంటరిగా, ఎవరి సహాయం లేకుండా.. అత్యధిక దూరం ప్రయాణించిన తొలి మహిళగా, తొలి వ్యక్తిగా రెండు గిన్నిస్ రికార్డులు తన సొంతం చేసుకున్నారామె. ఇక తాజాగా అత్యధిక వేగంగా అంటార్కిటికాలో స్కీయింగ్ చేసి మరోసారి రికార్డు పుటల్లోకి ఎక్కారీ సాహసనారి. ఇలా తాను చేసే సాహస ప్రయాణాల్ని లైవ్ మ్యాప్‌లతో పాటు, వాయిస్ బ్లాగ్‌లు, ఫొటోలు, వీడియోల రూపంలో ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో పంచుకుంటారు చాందీ.

**కఠోర సాధనతోనే సాధ్యమైది ....** అంటార్కిటికా వంటి మంచు ఖండానికి ఎదురీదాలంటే.. ఎందుకు ముందు నుంచే కఠోర సాధన చేయాల్సి ఉంటుంది. చాందీ కూడా నెలల పాటు శ్రమించి ఈ సాహస యాత్రలకు సిద్ధపడుతుంటారు. ఇందుకోసం ఫ్రెంచ్ ఆల్ప్స్ పర్వతాల్లో నైపుణ్యాలు నేర్చుకున్నారామె. ఐస్‌ల్యాండ్ కొండపై నడిచారు. అంతేకాదు. గ్రీన్‌ల్యాండ్ ఐస్ షీట్‌పై సుమారు 27 రోజులపాటు గడిపారు. వీటికి తోడు స్లెడ్జింగ్ అలవాటు చేసుకోవడానికి అధిక బరువున్న టైర్‌ను నడుముకు కట్టుకొని లాగడం ప్రాక్టీస్ చేశారు. ఒక్కమాటలో చెప్పాలంటే.. ఇలాంటి కఠోర సాధనే తనను ధైర్యంగా ముందుకు నడిపిస్తుందంటున్నారు చాందీ.

**ఏదైనా సాధించగలం...** మన మనసులో ఎన్నో ఆలోచనలుంటాయి. సాహసాలు చేయాలన్న తపన ఉంటుంది. కానీ 'అది నా వల్లేం అవుతుంది.' అనుకుంటారు చాలామంది. కానీ స్వీయ నమ్మకం ఉంటే ఎంత కష్టమైన పనైనా సునాయాసంగా పూర్తి చేసేయచ్చంటున్నారు చాందీ. నేను వృత్తిని ఎంతగా ప్రేమిస్తానో.. సాహసాలనూ అంతకంటే ఎక్కువగా ఆరాధిస్తాను. అంటార్కిటికాను చుట్టేయాలన్న ఆలోచన కొన్నేళ్ల క్రితమే వచ్చింది. అయితే ఆ సమయంలో ఇది నా వల్ల అవుతుందా అనిపించింది. కానీ అదే ఆలోచనతో మన చుట్టూ గిరిగీసుకోవడం కరక్ట్ కాదని ఆ తర్వాత తెలుసుకున్నా. ఏదైనా చేయగలిగే సత్తా మన సొంతం. అది సాధ్యం కావాలంటే ముందు మనల్ని మనం నమ్మాలి. అంటూ మహిళల్లో ధైర్యాన్ని, స్ఫూర్తిని నూరిపోస్తున్నారీ లేడీ ఆఫీసర్. తన అసలు పేరు కంటే 'పోలార్ ప్రీత్'గానే ప్రపంచ వ్యాప్తంగా చాందీ.. విమెన్ ఇన్ డిఫెన్స్ అవార్డ్స్-2022లో భాగంగా ఉమన్ ఆఫ్ ది ఇయర్ పురస్కారాన్ని అందుకున్నారు.



## చెలి చిట్కా

మందారపూలను తైలంగా చేసి తలకు రాసుకుని అర గంట తర్వాత స్నానం చేస్తే తలలోని చుండ్రు పోతుంది.



# ఘుమఘుమలాడే స్నాక్స్

**చల్లచల్లటి సాయంత్రం వేళ వెచ్చవెచ్చటి చిరుతిళ్లు తింటూ వేడివేడిగా టీ తాగుతుంటే.. ఈ నిమిషం ఇలా ఆగిపోతే బాగుండు అనిపించదా చెప్పండి? తరచూ తినే పకోడీలూ, సమోసాలకు బదులు.. ఆదివారం పూట ఈ ఘుమఘుమలాడే ప్రత్యేక స్నాక్స్ చేసి చూడండి. ఇంటిల్లిపాదీ ఆనందించండి !**

## మద్దూర్ వడ

**కావలసినవి :** బియ్యప్పిండి, ఉల్లి తరుగు-అర కప్పు చొప్పున, ఉప్మా రవ్వ, మైదాపిండి-పావు కప్పు చొప్పున, పచ్చిమిర్చి-3, వెన్న-టేబుల్ స్పూన్, కొత్తిమీర తరుగు-2 టేబుల్ స్పూన్లు, ఇంగువ-చిటికెడు, కరివేపాకు-2 రెబ్బలు, ఉప్పు-అర చెంచా, నూనె-తగినంత.



**తయారీ :** ఒక వెడల్పు పాత్రలో బియ్యప్పిండి, ఉల్లి తరుగు, ఉప్మారవ్వ, మైదాపిండి, సన్నగా తరిగిన పచ్చిమిర్చి, కొత్తిమీర తరుగు, కరివేపాకు, ఉప్పు, ఇంగువ, వెన్న, తగినన్ని నీళ్ల వేసి, చపాతీ పిండిలా కలపాలి. పిండిని బాగా మర్దించి చిన్న ఉండలుగా తీసుకుని, చేత్తో అప్పాలుగా ఒత్తుకుని కాగుతున్న నూనెలో బంగారు రంగు వచ్చేదాకా వేయించాలి అంతే.. కరకరలాడుతూ నోరూరించే 'కర్నాటక మద్దూర్ వడలు' తయారైపోతాయి. తిని ఆనందించడమే తరువాయి. ఇవి కొబ్బరి లేదా పుదీనా పచ్చడితో మరింత బాగుంటాయి.

## కుర్ఖు పొంగనాలు

**కావలసినవి :** నూనె-2 చెంచాలు, ఆవాలు, జీలకర్ర-చెంచా చొప్పున, కరివేపాకు రెబ్బలు-రెండు, క్యారెట్ తురుము, ఉల్లితరుగు-అర కప్పు చొప్పున, కొబ్బరి తురుము- రెండు టేబుల్ స్పూన్లు, పచ్చిమిర్చి-3, చిక్కటి దోశ పిండి లేదా ఇడ్లీపిండి-3 కప్పులు, ఇంగువ పావు చెంచా, కారం-చెంచా, నూనె ఉప్పు-తగినంత కొత్తిమీర తరుగు-పావు కప్పు.



**తయారీ :** కడాయిలో నూనెకాగాక.. ఆవాలు, జీలకర్రవేయాలి ఆవాలు చిటపటలాడాక కరివేపాకు రెబ్బలు, ఉల్లితరుగు, పచ్చిమిర్చి ముక్కలు, క్యారెట్ తురుము వేయాలి. అవి కాస్త వేగాక కొబ్బరి తురుము వేసి ఒక నిమిషం వేయించి దించేయాలి. దోశ లేదా ఇడ్లీ పిండిలో వేయించిన మిశ్రమం, కొత్తిమీర తరుగు, కారం, ఉప్పు, ఇంగువ వేసి కలపాలి. పొంగనాలు పాన్ గుంటల్లో కాస్త నూనె, సిద్ధంగా ఉన్న పిండిని గరిటెడు చొప్పున వేసి మూత పెట్టాలి. రెండు వైపులా కాలనిచ్చి తీసేస్తే సరిపోతుంది.

## పొటాటో చీజ్ బాల్స్



**కావలసినవి :** చీజ్-200 గ్రా, బంగాళదుంపలు-3, మయోనీస్-చెంచా, మిరియాల పొడి, పార్‌స్లీ పొడి (కొత్తిమీర తరహా ఆకు పొడి)- అర చెంచా చొప్పున మొక్కజొన్న పిండి, బ్రెడ్ పొడి-అర కప్పు చొప్పున, ఉప్పు-తగినంత, నూనె-వేయించేందుకు సరిపడా.

**తయారీ :** చీజ్‌ను చిన్న ముక్కలుగా కట్‌చేసి పక్కనుంచాలి. బంగాళదుంపలను ఉడికించి, పొట్టు తీసి చెంచా మయోనీస్, ఉప్పు మిరియాల పొడి, పార్‌స్లీ పొడి (కొత్తిమీర తరహా ఆకు పొడి) వేసి మెదపాలి. ఈ మిశ్రమాన్ని చిన్న ఉండలుగా తీసుకుని.. అరచేతిలో చిన్న రొట్టెలా ఒత్తి.. దాని మధ్యలో ఒక్కో చీజ్ ముక్కను ఉంచి, అంచులతో కప్పేసి బాల్స్ సిద్ధం చేసుకోవాలి. రెండు చిన్న పాత్రలు తీసుకుని, ఒకదాంట్లో మొక్కజొన్న పిండి, రెండో దాంట్లో బ్రెడ్ పొడి వేయాలి. ఒక్కో బాల్‌నూ రెండిట్లోనూ ముంచి తీయాలి. అన్ని టినీ అలా సిద్ధం చేశాక.. నూనెలో వేయిస్తే సరి.. రుచకరమైన పొటాటో చీజ్ బాల్స్ రెడీ ! ఇవి గ్రీన్ చెట్నీ లేదా టొమాటో సాస్‌తో తింటే మరింత టేస్టీగా ఉంటాయి.

## వెజిటబుల్ చాప్

**కావలసినవి :** మిరియాలు, సోంపు ధనియాలు, జీల కర్ర- అర చెంచా చొప్పున, యాలకుల-రెండు, దాల్చిన చెక్క-అంగుళం ముక్క, కారం, ఆమ్‌చూర్ పొడి-చెంచా చొప్పున, బ్లాక్ సాల్ట్-అరచెంచా, నూనె-తగినంత, పచ్చి మిర్చి-రెండు, క్యారెట్, బీట్‌రూట్ తరుగు-పావు కప్పు చొప్పు న, అల్లంవెల్లుల్లి ముద్ద-చెంచా, పంచదార-చెంచా, వేయించిన పల్లీలు-రెండు టేబుల్ స్పూన్లు, కొత్తిమీర తరుగు- చారెడు, బంగాళ దుంపలు-నాలుగు, కోటింగ్ కోసం : మైదా పిండి- అరకప్పు, మొక్కజొన్న పిండి, బ్రెడ్‌పొడి-పావు కప్పు చొప్పున.



**తయారీ :** ప్యాన్‌లో మిరియాలు, సోంపు, ధనియాలు, జీలకర్ర, యాలకులు, దాల్చినచెక్కలను సన్నసెగ మీద రెండు మూడు నిమిషాలు వేయించాలి. బంగారు రంగులోకి మారిన తర్వాత మంచి వాసన వస్తుంది. సెగ తీసేసి, చల్లారనిచ్చి గ్రైండ్ చేసి, ఆమ్‌చూర్ పొడి, కారం, బ్లాక్ సాల్ట్ కలపాలి. కడాయిలో ఒక టేబుల్‌స్పూన్ నూనె వేసి తాలింపు దినుసులు వేయాలి. అవి వేగిన తర్వాత పచ్చిమిర్చి ముక్కలు, క్యారెట్, బీట్‌రూట్ తరుగు, అల్లం వెల్లుల్లి ముద్ద వేసి వేయించాలి. రెండు నిమిషాల తర్వాత తయారుచేసుకున్న గరం మసాలా, పంచదార, వేయించిన పల్లీలు, కొత్తిమీర తరుగు, ఉడికించి పొట్టు తీసి మెత్తగా మెదిపిన బంగాళదుంపల ముద్ద వేయాలి. అన్నిటికీ మసాలా పట్టేలా కలియ తిప్పుతూ రెండు నిమిషాలుంచి దించేయాలి. మిశ్రమం చల్లారాక, చిన్న ఉండలుగా తీసుకుని చేత్తో మెదుపుతూ సిలిండర్ ఆకృతులుగా చేసుకోవాలి. కోటింగ్ కోసం ఒక పాత్రలో మైదా, మొక్కజొన్న పిండివేసి, కొన్ని నీళ్లతో పూతపిండి కలపాలి. అది మరీ జారుగా లేదా మరీ గట్టిగా ఉండకూడదు. మరోపాత్రలో బ్రెడ్ పొడి తీసుకోవాలి. వెజిటుల్ చాప్స్‌ను ముందు పిండిలో, తర్వాత బ్రెడ్‌పొడిలో.. ఇలా రెండుసార్లు ముంచి తీయాలి. వాటిని కాగిన నూనెలో బంగారురంగు వచ్చేదాకా వేయించి కొద్దిగా ఉప్పు చల్లితే సరిపోతుంది. రెండుసార్లు కోటింగ్ ఇవ్వడం వల్ల మరింత క్రిస్పీగా ఉంటాయి. నూనెలో వద్దనుకుంటే అవెన్‌లో 200 డిగ్రీల వద్ద పావుగంట బేక్ చేయొచ్చు. చాప్స్ ఎక్కువుంటే. జిప్‌లాక్ కవర్లో ఉంచి ఫ్రిజ్‌లో పెట్టి, కావాలను కున్నప్పుడు వేయించుకోవచ్చు. వీటిని పశ్చిమ బెంగాల్ వాసులు మహా ఇష్టంగా తింటారు.

## క్రిస్పీ వెజ్ స్ప్రింగ్ రోల్స్



**కావలసినవి :** టొమాటో, బంగాళదుంప ముక్కలు, మైదా పిండి-అర కప్పు చొప్పున, క్యారెట్ ముక్కలు, పచ్చి బఠాణీలు, మొక్కజొన్న పిండి-పావు కప్పు చొప్పున, పచ్చిమిర్చి-2, శొంఠి పొడి, వెల్లుల్లి పొడి, కారం, పసుపు-పావుచెంచా చొప్పున, ఛాట్ మసాలా-చెంచా, కొత్తిమీర తరుగు-చారెడు, ఉప్పు-తగినంత, నూనె- వేయించేందుకు సరిపడా.

**తయారీ :** కడాయిలో నూనె రెండు టేబుల్ స్పూన్లు వేసి ఉల్లి తరుగు వేయించాలి. అది కాస్త వేగాక.. పచ్చిమిర్చి, క్యారెట్ ముక్కలు, టొమాటో, బంగాళదుంప ముక్లఉ, వెల్లుల్లిపొడి, శొంఠి పొడి, కారం, ఉప్పు, పసుపు ఛాట్ మసాలా వేసి మద్యలో కలియ తిప్పుతూ పది నిమిషాలు వేయించాలి. అవి వేగాక కొత్తిమీర తరుగు వేసి దించేయాలి.

ఒక పాత్రలో మైదాపిండి, మొక్కజొన్న పిండి, కాస్త ఉప్పు, తగినన్ని నీళ్లతో పిండి కలపాలి. పెనం మీద పావు చెంచా నూనె వేసి, కంచెతో అడుగుభాగమంతా పరచుకునేలా చేసి, పిండిలో బ్రష్‌ను ముంచి అదుతూ మొత్తం సర్దాలి. కాస్త కాలగానే తీసేయాలి. ఇలా అతి పల్చటి రొట్టెలు తయారయ్యాక.. ఒక్కో దాని మీద వేయించిన కూరగాయల మిశ్రమం చెంచాడు వేయాలి. ముందు కుడి, ఎడమల్లో మడిచి తర్వాత కింది నుంచి పైకి రోల్ చేయాలి. మడిచేటప్పుడు రొట్టెలకు కాస్త పచ్చిపిండి రాస్తే. విడిపోకుండా రోల్స్ బాగా అంటుకుంటాయి. వీటిని కాగుతున్న నూనెలో వేయించుకుంటే సరి. రుచకరమైన క్రిస్పీ వెజ్ స్ప్రింగ్ రోల్స్' తయారైపోతాయి. ❑

## అంతర్వాణి

# దేవుడితో సహవాసం

దేవాదిదేవుడైన యేసుప్రభువు మనల్ని తన స్నేహితులుగా భావిస్తున్నారు. 'నా స్నేహితుడైన అబ్రాహాము సంతానమా' అంటే మనమందరం విశ్వాసం బట్టి అబ్రాహాము సంతానంగా మార్చబడ్డాం. కాబట్టి దేవుడు మనల్ని కూడా స్నేహితులుగా చేసుకున్నారు. మనం ఆయన ఆజ్ఞల్ని పాటిస్తే దేవుడి స్నేహితులుగా ఉండగలం. దేవుడి ప్రేమ ఎంత గొప్పదో దీన్నిబట్టి మనకు అర్థమవుతున్నది. 'సమీపింపరాని తేజస్సులో ఆయన మాత్రమే వసించుచు అమరత్వముగలవాడై యున్నాడు' (1తిమోతి 6:16). ఆకాశమహాకాశాలను పట్టజాలని దేవుడు, దేవతలందరికంటే మహత్వం గలవాడు అయిన దేవుడు మనతో తన సహవాసం కలిగి ఉండాలని తపిస్తున్నాడు. దేవుడితో అన్యోన్నత గలవారు ఎవరైనా ఆయనకు విరోధంగా పాపం చేయలేరు. పాపం వారిపై విజయాన్ని పొందదు. అలాగని మనం ఎలాంటి తప్పులు చేయకుండా ఉండలేం. అయితే పరిశుద్ధాత్మ మనల్ని ఆ తప్పులను ఒప్పింపచేసి, దేవుడిని క్షమాపణ వేడుకుని, తిరిగి ఆయన సహవాసంలో ముందుకు వెళ్లేల్లా చేస్తుంది. తీగ చెట్టుతో అంటిపెట్టుకున్నంత వరకు ఆ తీగ పెరుగుతూనే ఉంటుంది. ఫలాలను ఇస్తుంది. అలాగే మనం కూడా నిత్యం దేవుడిపై ఆధారపడి జీవిస్తుంటే తప్పనిసరిగా ఆత్మఫలాలను పొందగలం. దేవుడి పరిచర్యలో ముందుకు సాగిపోగలం. ప్రియులారా! మనం దేవుడి ప్రేమను లోతుగా అర్థం చేసుకుని, ఆయనతో పెనవేసుకుని జీవించడమే అన్నింటికంటే గొప్ప పరిచర్య. మనం ఎన్ని గంటలు ప్రార్థిస్తున్నాం అనిగాని, ఎన్నివేల మందికి సువార్తను ప్రకటిస్తున్నాం, ఎంతగొప్పగా పరిచర్యను చేస్తున్నాం అనేవి ఏవీ దేవుడి దృష్టిలో గొప్పవి కావు. ఆయనను పెనవేసుకుని, ఆయన చిత్తానుసారంగా పరిచర్యను చేయడమే దేవుడి ఉద్దేశం. కాబట్టి కొత్తసంవత్సరం రెండవ మాసంలో ప్రవేశపెట్టిన దేవుడికి ప్రీతికరమైన జీవితాన్ని జీవిద్దాం.



'నేను మీ కాజ్ఞా పించువాటిని చేసిన యెడల, మీరు నా స్నేహితులై యుందురు' (యోహాను 15:14), 'నా స్నేహితుడైన అబ్రాహాము సంతానమా' (యెషయా 41:8).

-పి.వాణిపుష్ప

## వారంలో ఒక రోజు..

వారంలో ఒక రోజు ఆహారంలో భాగంగా ఘన పదార్థాలను మానేసి, కేవలం నీళు, ద్రవపదార్థాలను మాత్రమే తీసు కోవాలి. ఇలా చేస్తే, శరీరంలోని టాక్సిన్లు బయటకు పోతాయి. ఇందుకు నిమ్మరసం, మజ్జిగ, కొబ్బరి



తాజా పండ్ల రసాలు తాగాలి. అలాగే పండ్లు మాత్రమే తినడం వల్ల కూడా శరీరంలో మలినా లు పలు పలికి పోతాయి. ❑

## బుమ్రా దెబ్బకు కుదేలైన

# ఇంగ్లండ్ బ్యాటర్లు!

### రెండోరోజు ఆటముగిసేసరికి 143 పరుగుల ఆధిక్యం




**విశాఖపట్టణం:** ఇంగ్లండ్‌తో తొలిటెస్టులో భంగపాటుకు గురైన టీమిండియా రెండోటెస్టులో జూలు విదిలిస్తోంది. ఓపెనర్ యశస్విజైస్వాల్ డబుల్‌సెంచరీతో తొలి ఇన్నింగ్స్‌లో 396 పరుగులకు ఆలౌట్ అయింది భారత్. స్టార్‌పేసర్ జస్‌ప్రీత్‌బుమ్రా ఆరువికెట్లతో చెలరేగడంతో ఇంగ్లీష్ జట్టును 253 పరుగులకే బౌలర్లు కుప్పకూల్చారు. దీనితో తొలితి ఇన్నింగ్స్‌లో భారత్‌కు 143 పరుగుల ఆధిపత్యం కనిపించింది. ఓవర్‌నైట్ స్కోరు 336/6తో రెండో రోజు ఆటప్రారంభించిన భారత్ మరో 60 పరుగులు జోడించి చివరి నాలుగు వికెట్లు నష్టపోయింది. 179 పరుగులతో బ్యాటింగ్‌కొనసాగించిన జైస్వాల్ తన కెరీర్‌లో తొలి డబుల్‌సెంచరీని నమోదుచేసాడు. మిగతా బ్యాటర్లలో కనీసం ఒక్కరు కూడా 35 పరుగుల మార్క్‌చేరుకోకపోవడం గమనార్హం. దీనితో భారత్ 112 ఓవర్లలో 396 పరుగులకు ఆలౌట్ అయింది. ఇంగ్లండ్ బౌలర్లలో జేమ్స్ ఆండర్సన్ మూడు, షోయబ్‌బషీర్‌మూడు, రెహాన్ అహ్మద్‌మూడు టామ్ హార్ట్లీలు ఒకటి వికెట్‌తీసారు. ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్‌కు మంచి బోణీ లభించింది. ఒకదశలో 22.2 ఓవర్లలో 114/1తో నిలిచింది. ఓపెనర్ జాక్‌క్రాలీ 78 బంతుల్లో 76 పరుగులుచేసాడు. ఇక ఇప్పటినుంచి టీమిండియా స్టార్‌పేసర్ బుమ్రా వికెట్ల వేట మొదలయింది. తొలుత జోరూట్‌ను క్యాచ్‌ఔట్‌చేసిన బుమ్రా ఆ తర్వాతక ళ్లుచెదిరే బంతితో ఓలీపోప్‌ను క్లీన్‌బౌల్డ్‌చేసాడు. అదే తరహా బంతితో బెన్‌స్టోక్స్ 47 భరతం పట్టాడు. దీనితో ఇంగ్లండ్ వేగంగా వికెట్ల నష్టపోయింది. చివరకు 253 పరుగులకు ఆలౌట్ అయింది. భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా ఆరువికెట్లతో సత్తాచాటాడు. కుల్దీప్ యాదవ్‌మూడు అక్షర్‌పటేల్ ఒకటి వికెట్‌తీసారు. తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియాకు 143 పరుగులు ఆధిక్యంలభించింది. తర్వాత బ్యాటింగ్‌ప్రారంభించిన భారత్‌రెండోరోజు ఆటముగిసేసమయానికి ఐదు ఓవర్లలో వికెట్‌నష్టపోకుండా 28 పరుగులుచేసింది. రోహిత్‌శర్మ 13, యశస్విజైస్వాల్ 15 పరుగులతోక్రీజులో ఉన్నారు. దీనితోభారత్ ఆధిక్యం 171 పరుగులకు చేరింది. మూడోరోజు టీమిండియా ఇదే జోరు కొనసాగిస్తే ఇంగ్లండ్‌ముందు భారీ టార్గెట్‌ను ఉంచొచ్చు. తొలిటెస్టులో ఓటమికి ప్రతీకారం తీర్చుకోవాలంటే రెండో ఇన్నింగ్స్‌లోనూ భారత బానయటర్లు మెరరగైన ప్రదర్శన చేయడం ఎంతో అవసరం.

### టీమిండియా యువ సంచలనం..

## ద్విశతకం బాదేసిన యశస్వి జైస్వాల్

**విశాఖపట్టణం:** టీమిండియా యువ బానయటర్‌యశస్విజైస్వాల్ ఇంగ్లండ్‌తోజరుగుతున్న రెండో టెస్టులో డబుల్‌సెంచరీచేసాడు. సిక్స్‌తోసెంచరీపూర్తి చేసుక్ను జైస్వాల్ ఫోర్‌కొట్టి డబుల్‌సెంచరీ సాధించాడు. దీనితో తనక ఎరీర్‌లో తొలిసారిగా ఈఫీట్‌ను సాధించాడు. టెస్టులోభారత్‌తరపున చిన్న వయసులో ద్విశతకంచేసిన మూడో ప్లేయర్‌గా 22 ఏళ్ల జైస్వాల్ నిలిచాడు. అంతకుముందు వినోద్‌కాంబ్లీ 21 ఏళ్ల 35 రోజుల్లో 1993లో ఇంగ్లండ్‌తో ఈఫీట్‌సాధించి చిన్నవయసులో డబుల్‌సెంచరీచేసిన భారత ప్లేయర్‌గా నిలిచాడు. అదేరకాంబ్లీ 21 ఏళ్ల 55 రోజులకు మరోసారి ఈఫీట్‌సాధించాడు. అదే ఏడాది జింబాబ్వేపై ఈ ఘనత సాధించాడు. 21 ఏళ్ల 283 రోజులత వయసులో సునీల్ గవాస్కర్‌సైతం డబుల్‌సెంచరీచేసాడు. తాజాగా జైస్వాల్ 22 ఏళ్ల 37 రోజుల్లో డబుల్‌సెంచరీమార్కును కొట్టేసాడు. ఓవర్‌నైట్ స్కోరు 179తో రెండోరోజు బ్యాటింగ్ ప్రారంభించిన జైస్వాల్ అదే దూకుడుతో ఆడాడు. 277 బంతుల్లో రెండొందల మార్కును దాటాడు. రెండోరోజు ఆటప్రారంభమయిన కాసేపటికే రవిచంద్రన్ అశ్విన్ 20 ఔట్ అయ్యాడు. ప్రస్తుతం యశస్వితోపాటు కుల్‌దీప్‌యాదవ్‌కూడాక్రీజులో కొనసాగాడు.

## నేపాల్ క్రికెట్ జట్టుకు భారత్‌లో శిక్షణ

### బిసిసిఐ జైషాతో నేపాల్ క్యాన్ బహాదూర్ చర్చలు

**న్యూఢిల్లీ:** ప్రపంచ క్రికెట్‌కుపెద్దన్నగా వ్యవహరిస్తున్న బిసిసిఐ మరోసారి అంతర్జాతీయ క్రికెట్‌లో మరోదేశానికి చేయూతనిస్తోంది. యుద్ధంతో కొట్టుమిట్టాడుతున్న తమ దేశక్రికెటర్లకు సాయం అందించాలని వచ్చిన ఆఫ్ఘనిస్తాన్‌క్రికెట్‌కు ఊతమిచ్చినట్లే ఇపుడు పొరుగుదేశం నేపాల్‌కు సాయం అందిస్తోంది. నేపాల్ క్రికెట్ జట్టుకు శిక్షణ, మౌలికవసతుల కల్పన, బెంగళూరులో ఆటగాళ్లకు అవసరమైన వైద్యసదుపాయాలు




అందించేందుకు బిసిసిఐ ముందుకొచ్చింది. క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ నేపాల్ (క్యాన్)అద్యక్షుడు చతుర్ బహాదుర్ బిసిసిఐ కార్యదర్శి జైషాను ఢిల్లీలో కలిసి కీలక అంశాలపైచర్చలు జరిపారు. అమెరికా వేదికగా టి20 ప్రపంచకప్ జరగాల్సి ఉన్న నేపథ్యంలోనేపాల్‌క్రికెట్ జట్టుకు ఢిల్లీలో శిక్షణ ఇప్పించాలని చతుర్ జైషాను కోరినట్లు తెలుస్తోంది. ఇందుకు జైషా కూడా సానుకూలంగానే స్పందించారు. ఈవిషయమై బిసిసిఐ కార్యవర్గంతోచర్చించి నిర్ణయం చెపుతామని జైషా నేపాల్ బహాదుర్‌కు హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. టి20 ప్రపంచకప్ నాటికి మౌలికసమస్యలు అధిగమించాలని చూస్తున్నారు. అన్ని వీలయితే ఫిబ్రవరిలో నేపాల్ జాతీయ జట్టుతోపాటు అండర్19 జట్లు ఢిల్లీలో శిక్షణ పొందుతాయి.






## నిప్పులు కురిపించిన జస్ప్రీత్ బుమ్రా

### పేసర్ దెబ్బకు ఆరువికెట్లు డౌన్

**విశాఖపట్టణం:** టీమిండియా స్టార్‌పేసర్ యార్కర్ దెబ్బకు ఇంగ్లండ్ కెప్టెన్ బెన్‌స్టోక్స్‌సైతం నోరెళ్లబెట్టాడు. తన బౌలింగ్‌తోరెండో టెస్టులో బుమ్రా ఇంగ్లండ్ బ్యాటర్లను వణికించాడు. ఇన్‌స్వింగర్, ఔట్ స్వింగర్స్‌తోపాటు బుల్లెట్ యార్కర్లతోప్రత్యర్థిని ముప్పుతిప్పలుపెట్టాడు. గంటకు 140 కిలోమీటర్ల వేగంతో నిలకడగా బంతులు సంధిస్తూ బౌలింగ్‌లో వేరియేషన్స్ చూపించడంతో ఇంగ్లండ్ బ్యాటర్లు అయోమయంలో పడ్డారు. బుమ్రా బుల్లెట్ యార్కర్‌కు ఓలిపోప్ క్లీన్‌బౌల్డ్‌కాగా స్టన్నింగ్ స్వింగర్లకు జోరూట్, జానీ బెయిర్‌స్టోలు క్యాచౌట్‌గా క్రీజును వీడారు. ఇక నిలకడగా ఆరుతూ భారత బౌలర్ల సహనాన్ని పరీక్షిస్తూ నిలిచిన బెన్‌స్టోక్స్ సైతం బుమ్రా ఇన్‌స్వింగర్‌కు క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. ఈ బాల్ డెలివరీకి బెన్‌స్టోక్స్ నోరెళ్లబెట్టాడు. బ్యాట్‌ను కిందపడేసి ఇలాంటి బంతులను ఎలా ఆడాలి అంటూబుమ్రానుప్రశంసించాడు. ఈ సిరీస్‌లో బుమ్రా బౌలింగ్‌లోబెన్‌స్టోక్స్ క్లీన్ బౌల్డ్ అవడం రెండోసారి. హైదరాబాద్ టెస్టులోనూ బుమ్రా బౌలింగ్‌లోనే బెన్‌స్టోక్స్ క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. తాజా వికెట్‌తో బుమ్రా టెస్టుల్లో 150 వికెట్ల మైలురాయిని చేరుకున్నాడు. టెస్టుల్లో అత్యంత వేగంగా ఈ ఫీట్‌సాధించిన భారతబౌలర్‌గా రెండో ఆసియా ప్లేయర్‌గా బుమ్రా రికార్డు సాధించాడు. ప్రస్తుతం బెన్‌స్టోక్స్ వికెట్‌కు సంబంధించిన విడియో నెట్టింట వైరల్ అయింది. కాగా బుమ్రా 150 వికెట్లమైలురాయిని అందుకున్నాడు. 34 టెస్టుల్లో ఈరికార్డుసాధించాడు. రెండో ఆసియా క్రికెటర్‌గా నిలిచాడు. 27 మానయచ్‌లో పాకిస్తాన్ మాజీ పేసర్ వకార్ యూనిస్ 150 వికెట్లు పడగొట్టి బుమ్రాకన్నా ముందున్నాడు. బుమ్రా తర్వాత ఇమ్రాన్‌ఖాన్ 37, షోయబ్ అక్తర్ 37 మ్యాచ్‌ల్లో 150 వికెట్లమైలురాయి అందుకున్నారు. 150 వికెట్లకోసం బుమ్రా 6781 బంతులువేసాడు. బుమ్రా తర్వాత ఉమేశ్‌యాదవ్ 7661, మహ్మద్ షమీ 7755, కపిల్‌దేవ్ 8378, అశ్విన్ 8380బంతులేసి ఈఫీట్‌సాధించారు. టెస్టుల్లో బుమ్రాకు ఐదు వికెట్లు అందుకోవడం వరుసగా పదవ సారి. కాగా ఈమ్యాచ్‌లో బుమ్రా 45 పరుగులిచ్చి ఆరువికెట్లు తీస్తే కుల్దీప్‌యాదవ్‌మూడు వికెట్లు తీసాడు. అక్షర్‌పటేల్‌కు ఒక వికెట్ దకినకంది. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 396 పరుగులకు ఆలౌట్ అయింది.



## మరో బిడ్డకు తండ్రి కాబోతున్న విరాట్ కోహ్లీ!

**ముంబయి:** టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్‌కోహ్లీ మరోసారి తండ్రి కాబోతున్నాడు. కుటుంబంతో ఎక్కువ సమయం గడపాలనే ఇంగ్లండ్‌తో తొలిరెండు టెస్టులకు కోహ్లీ దూరంగా ఉన్నాడు. ఈ అంశాన్ని కోహ్లీఫ్రెండ్ దక్షిణాఫ్రికా మాజీ ఆటగాడు ఎబిడివిలియర్స్ సోషల్‌మీడియాలోప్రకటించాడు. యూట్యూబ్‌లైవ్‌లో ఏబీడీ ముచ్చట్లలో విరాట్‌కోహ్లీతో చాటింగ్‌చేసానని, ఎలా ఉన్నావని అడిగానని క్షేమంగా ఉన్నట్లుచెప్పాడన్నాడు. కుటుంబంతో కొంత సమయం గడుపుతున్నాడు. అందుకే ఇంగ్లండ్‌తో మొదటి రెండు టెస్టుమ్యాచ్‌లకు గూరంగా ఉన్నట్లు భావిస్తున్నా. కోహ్లీ రెండో బిడ్డ ఈప్రపంచంలోకి రాబోతోంది. ఇపుడు ఆతడు తన కుటుంబంతో ఉండటం ముఖ్యం. విరాట్ తన ఫ్యామిలీకే ప్రాధాన్యత ఇస్తున్నాడని చాలామంది భావిస్తుండొచ్చు. కానీ అది తప్పు. కోహ్లీని మేం కూడా మిస్ అవుతున్నామని అన్నాడు. 2021లో వామిక జన్మించగా ఇపుడుఅనుష్క మరో బిడ్డకు జన్మనివ్వబోతోంది. కోహ్లీ తల్లికూడా అనారోగ్యంతో బాధపడుతుండటంతో ఇంగ్లండ్‌తో రెండు టెస్టులకు దూరంగా ఉన్నాడనివార్తలొచ్చాయి. వాటిని కోహ్లీ సోదరుడు వికాస్ కొట్టిపారేసాడు. తమ తల్లి ఆరోగ్యగానే ఉందని ఇన్‌స్టాలో వెల్లడించాడు.

## ఎస్‌బిఐ నికర లాభం రూ.9,163 కోట్లు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** భారత్‌లో అతిపెద్ద ప్రభుత్వ బ్యాంకు భారతీయ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) ఫిబ్రవరి 3న కీలక ప్రకటన చేసింది. 2023-24 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసిక ఫలితాల్ని విడుదల చేసింది. ఈ సమయంలో ఏకీకృత ప్రాతిపదికన ఈ బ్యాంకు నికర లాభం ఏకంగా 35 శాతం పడిపోయింది. ఈ సారి నికర లాభం రూ.9,163 కోట్లుగా నమోదైనట్లు వెల్లడించింది. అంతకుముందు ఆర్థిక సంతవ్సరం ఇదే సమయంలో నికర లాభం ఏకంగా రూ.14,205 కోట్లుగా ఉంది. ఇప్పుడు నికర లాభం ఐదు బ్రోకరేజీ సంస్థల అంచనాల్ని అందుకోలేక పోయింది. అంచనా రూ.13,525 కోట్లుగా ఉండగా, అంతకంటే దాదాపు రూ.4 వేల కోట్లు లాభం తక్కువగా వచ్చింది. ఇక నికర వడ్డీ ఆదాయం రూ.39,815 కోట్లుగా ఉంది. ఇక్కడ కూడా అంచనాల్ని అందు కోలేదు. అంచనా రూ.40,304 కోట్లుగా ఉంది. ఇక బ్యాంకు స్థూల నిరర్థక ఆస్తులు 2.42 శాతంగా ఉన్నాయి. అంతకు ముందు ఆర్థిక సంవత్సరం ఇదే సమయంలో 3.14 శాతంగా ఉండగా, ఇప్పుడు 2.42 శాతానికి దిగొచ్చింది. ఇక నికర ఎన్‌పిఎ గత త్రైమాసికానికి 0.64 శాతానికి చేరింది. అంతకు ముందు త్రైమాసికంలో 0.77శాతంగా ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి 9నెలలు అంటే ఏప్రిల్-డిసెంబర్ వరకుబ్యాంకు ఆదాయం రూ.40,378 కోట్లుగా ఉంది. అంతకుముందు ఆర్థిక సంవత్సరం మొదటి 9 నెలలతో పోలిస్తే 20.40 శాతం పెరిగింది. అంతకుముందు ఇది రూ.33,538 కోట్లుగా ఉంది. అన్ని సెగ్మెంట్లను చూస్తే బ్యాంకు యేడాది వ్యవధిలో చూస్తే 14.38 శాతం వృద్ధి కనబర్చింది. కార్పొరేట్‌అడ్వాన్సు లు రూ.10లక్షల కోట్లు దాటాయి. ఎస్‌ఎంఇ అడ్వాన్సులు రూ.4 లక్షల కోట్లు దాటాయి. ఎస్‌బిఐ షేరు విషయానికి వస్తే కిందటి రోజు 0.05 శాతం పెరిగి రూ.648 వద్ద సెషన్ ముగించింది. ఈ బ్యాంకు మార్కెట్ విలువ రూ.5.80 లక్షల కోట్లుగా ఉంది. గత 5 రోజుల వ్యవధిలో ఈ స్టాక్ దాదాపు 5శాతం పెరిగింది. 6 నెలల్లో 13శాతం పెరిగింది. యేడాది కాలంలో దాదాపు 20శాతం పెరిగింది.




## తగ్గిన బంగారం ధరలు..

**ముంబై, ఫిబ్రవరి 3:** దేశీయంగా బంగారం ధరలు కొంతకాలంగా స్థిరంగా, స్వల్ప తగ్గుదలను నమోదు చేస్తున్నాయి. దీంతో భారతీయ కొనుగోలుదారులు వారాంతంలో కొనుగోళ్లకు సిద్ధం అవుతున్నారు. దీంతో శనివారం 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.200 తగ్గింది. ఈ క్రమంలో చెన్నైలో రూ.58,700లుగా ఉండగా, ముంబైలో రూ.58,100గా, ఢిల్లీలో రూ.58,250గా, కోల్‌కతాలో రూ.58,100, బెంగళూరులో రూ.58,100, కేరళలో రూ.58,100, జైపూర్‌లో రూ.58,250, వడోదరలో రూ.58,150, కోయంబత్తూరులో రూ.58,700, మధురైలో రూ.58,700, మంగళూరులో రూ.58,100, నాసిక్‌లో రూ.58,300, అయోధ్యలో రూ.58,250, బళ్లారిలో రూ.58,100, నోయిడాలో రూ.58,250, గురుగావ్‌లో రూ.58,250గా కొనసాగుతున్నాయి. అదేవిధంగా 24 క్యారెట్ల బంగారం ధరపై రూ.220 తగ్గింది. దీంతో చెన్నైలో 64,040, ముంబైలో రూ.63,380, ఢిల్లీలో రూ.63,530, కోల్‌కతాలో రూ.63,380, బెంగళూరులో రూ.63,380, కేరళలో రూ.63,380, జైపూర్‌లో రూ.63,530, వడోదరలో రూ.63,430, కోయంబత్తూరులో రూ.64,040, మధురైలో రూ.64,040, మంగళూరులో రూ.63,380, నాసిక్‌లో రూ.63,410, అయోధ్యలో రూ.63,530, బళ్లారిలో రూ.63,380గా, నోయిడాలో రూ.63,530, గురుగావ్‌లో రూ.63,530గా ఉన్నాయి. అదేవిధంగా విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్‌లలో 22 క్యారెట్ల బంగారం ధర 58,100 రూపాయలుగా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర 63,380 రూపాయలుగా కొనసాగాయి. ఇదే క్రమంలో వెండి ధర కేజీకి 1000 రూపాయలు తగ్గి 77వేల రూపాయల వద్ద కొనసాగింది.



## పేటిఎంకి కోట్లలో నష్టం..

### పెట్టుబడిదారులు దివాలా

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** ఆర్‌బిఐ తీసుకున్న నిర్ణయం తర్వాత పేటిఎం షేర్లు వరుసగా క్షీణిస్తున్నాయి. కంపెనీ షేర్లు అతలాకుతలం అయ్యి రెండు రోజుల్లో కంపెనీ ఇన్వెస్టర్లు రూ.17 వేల కోట్లకుపైగా నష్టపోయారు. రాబోయే రోజుల్లో పేటిఎం షేర్లు మరింత క్షీణించవచ్చని నిపుణుల అభిప్రాయపడుతున్నారు. ఆర్‌బిఐ పేటిఎం పేమెంట్ బ్యాంకును నిషేధించింది. గత రెండు ట్రేడింగ్ రోజులుగా స్టాక్ మార్కెట్లలోని పేటిఎం షేర్లలో దీని ప్రభావం కనిపిస్తుంది. మరోవైపు స్టాక్ మార్కెట్‌లో విపరీతమైన వృద్ధి కనిపిస్తోంది. సెన్సెక్స్‌లో 1200 పాయింట్లకు పైగా పెరుగుదల కనిపిస్తోంది. పేటిఎంషేర్లు శుక్రవారం 20 శాతం పడిపోయాయి. ఫిబ్రవరి 29, 2024 తర్వాత ఏ కస్టమర్ ఖాతా,ప్రీయిడ్ ఇన్‌స్ట్రుమెంట్, వాలెట్, ఫాస్టాగ్‌లలో డిపాజిట్లు లేదా టాప్-అప్‌లనుఅంగీకరించవద్దని భారతీయ రిజర్వ్‌బ్యాంకు పేటిఎంపేమెంట్స్ బ్యాంకు లిమిటెడ్‌ని బుధవారం కోరింది. దీని తర్వాత కంపెనీ షేర్లు నిరంతరం పతనమవుతున్నాయి. బిఎస్‌ఇలో షేర్లు 20శాతం క్షీణించి రూ.487.05కు చేరాయి. ఎన్‌ఎస్‌ఇలో 20శాతం తగ్గి రూ.487.20కి చేరుకుంది. డేటా ప్రకారం కంపెనీ షేర్లు ఒక రోజు ముందు కూడా 20శాతం వరకు క్షీణించాయి. కంపెనీ షేర్లు రూ.608.80 వద్ద ముగిశాయి. ఈ క్షీణత కారణంగా కంపెనీ షేర్లు 52 వారాల కనిష్టస్థాయికి చేరుకున్నాయి. కంపెనీ వాల్యుయేషన్ వివరాల్లోకి వెళితే రెండు రోజుల్లోనే భారీ నష్టం వాటిల్లింది. డేటా ప్రకారం కంపెనీ మార్కెట్‌విలువ కూడా రూ.17,378.41 కోట్లు తగ్గి రూ.30,93.59 కోట్లకు చేరుకుంది. పేటిఎంని నిర్వహిస్తున్న వన్ 97 కమ్యూనికేషన్స్ లిమిటెడ్, పేటిఎం పేమెంట్స్ సర్వీసెస్ నోడల్ ఖాతాలను ఫిబ్రవరి 29లోపు వీలైనంతత్వరగా మూసివేయాలని ఆర్‌బిఐ ఆర్డర్‌లో పేర్కొంది.

## కెవైసి అప్‌డేట్‌లపై ఆర్‌బిఐ వార్నింగ్!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** కెవైసి అప్‌డేట్‌ల విషయంలోజాగ్రత్తగా ఉండాలని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ఇండియా ప్రజలను హెచ్చరించింది. కెవైసి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తెలియని సంస్థలతో పత్రాలను పంచుకోవద్దని సూచించింది. కెవైసి అప్‌డేట్‌ల పేరుతోతరుచుగా మోసాలు జరుగుతున్న నేపథ్యంలో వాటిని నివారించడానికి జాగ్రత్తలు పాటించాలని కోరుతూ ఆర్‌బిఐ తాజాగా ఒక ప్రకటన విడుదల చేసింది. ఇలాంటి మోసాలకు సంబంధించి రిజర్వ్ బ్యాంకు గతంలో కూడా ప్రజలను హెచ్చరించింది. కెవైసి పత్రాలు లేదా వాటి కాపీలను తెలియని, గుర్తింపులేని వ్యక్తులు లేదా సంస్థలతో పంచుకోవద్దని పేర్కొంది. అలాగే అకౌంట్ లాగిన్ యూజర్ నేమ్, పాస్‌వర్డ్, కార్డు సమాచారం, పిన్,పాస్‌వర్డ్, ఒటిపిలను ఎవరితోనూ పంచుకోవద్దని సూచించింది. సాధారణంగా ఇటువంటి మోసాలు ఫోన్ కాల్స్, ఎస్‌ఎంఎస్, ఇ-మెయిల్స్ వంటి వాటి ద్వారా జరుగుతున్నాయని ఆర్‌బిఐ పేర్కొంది. ఇలా వచ్చిన వాటికి స్పందించి వ్యక్తిగత సమా చారం. అకౌంట్ లాగిన్ వివరాలను బహిర్గతం చేయడం, సందేశాలలో అందించిన లింక్‌ల ద్వారా అనధికారిక లేదా ధ్రువీకరించని యాప్‌లను ఇన్‌స్టాల్ చేయడం వంటివి చేస్తూ కస్టమర్లు మోసపోతున్నారని వివరించింది. కెవైసి అప్‌డేట్ కోసం అభ్యర్థన వచ్చినప్పుడు నిర్ధారణ కోసం నేరుగా మీ బ్యాంకు, సంబంధిత ఆర్థిక సంస్థను సంప్రదించాలని ఆర్‌బిఐ సూచించింది. బ్యాంకు, ఫైనాన్స్ సంస్థల కాంటాక్ట్ నంబర్, కస్టమర్ కేర్ ఫోన్ నంబర్‌ను దాని అధికారిక వెబ్‌సైట్ ద్వారా మాత్రమే పొందాలని సెంట్రల్ బ్యాంకు తెలిపింది. ఏదైనా సైబర్ మోసం జరిగినప్పుడు కస్టమర్లు వెంటనే బ్యాంకు, ఫైనాన్స్ సంస్థకు తెలియ చేయాలని సూచించింది.




# వాణిజ్యం

## ఈవీల ఉత్పత్తి, ఎగుమతులపై వోక్స్‌వ్యాగన్ నజర్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** జర్మనీకి చెందిన వాహన తయారీ సంస్థ వోక్స్‌వ్యాగన్ భారత మార్కెట్లో తన ఎంట్రీ-లెవల్ ఎలక్ట్రిక్ వాహనాన్ని (ఈవీ) విడుదల చేయనున్నట్లు కంపెనీ ఇండియా సిఇఒ పీయూష్ అరోరా తెలిపారు. ఈ దశాబ్దం ద్వితీయార్థంలో ఎలక్ట్రిక్ వాహనాలు తెచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని, అందుకోసం భారీ పెట్టుబడులకు కూడా సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఫోక్స్‌వ్యాగన్ గ్రూప్ భారత మార్కెట్లో ఐదు విదేశీ బ్రాండ్లకు చెందిన వాహనాలను విక్రయిస్తోంది. వాటిలో ఆడి, పోర్షె మాత్రమే ప్రస్తుతం దేశీయంగా ఈవీలను విక్రయిస్తున్నాయి. 'భారత మార్కెట్లో ఈవీల విస్తరణ మరీ అంత వేగవంతంగా ఉండకపోవచ్చని భావిస్తున్నాం. అందుకే దేశీయంగా ఉత్పత్తి చేసి ఎగుమతులు చేపట్టే అవకాశాలను పరిశీలిస్తున్నాం. భారత్‌లో నియంత్రణ, భద్రతాపరమైన మార్పుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా పోటీ పెరిగింది. గతంలో దేశం నుంచి ఎగుమతిచేయడం సంక్లిష్టంగా ఉండేదని' పీయూష్ అరోరా వివరించారు. భవిష్య త్తులో ఎగుమతులు మరింత పెరుగుతాయని, తమకు ఈ విభాగంలో మారుతీసుజుకి, హ్యుండాయ్ లాంటి కంపెనీలు పోటీగా ఉండొచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. వోక్స్‌వ్యాగన్ బ్రాండ్ కింద ఎగుమతులు 80శాతానికిపైగా పెరిగాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు స్కోడా ఎగుమతులు నాలుగు రెట్లు పెరిగాయని స్పష్టం చేశారు. అందుకే దేశీయంగా ఎలక్ట్రిక్ వాహనాల ఉత్పత్తి, ఎగుమతులపై దృష్టిసారించినట్లు పేర్కొన్నారు.



## ఢిల్లీవెరీ లాభాలు భేష్..

**ముంబై, ఫిబ్రవరి 3:** దేశంలో కొన్నాళ్లుగా స్టార్టప్ కంపెనీల హవా నడుస్తోంది. ఒక్కపక్క కొన్ని కంపెనీలు తమ వ్యాపారాలను నిలుపుకోవడానికి అవసరమైన నిధులు లేక ఆందోళన చెందుతుంటే, మరికొన్ని మాత్రం లాభాల్లోకి ప్రవేశిస్తూ పెట్టుబడిదారులకు కనకవర్షం కురిపిస్తున్నాయి. లాజిస్టిక్స్ వ్యాపారంలో స్టార్టప్ కంపెనీగా ఉన్న ఢిల్లీవెరీ నిలిచింది. డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసిక ఫలితాలను కంపెనీ ఇటీవల ప్రకటించగా, తొలిసారిగా రూ.11.7కోట్ల నికర లాభాన్ని సాధించినట్లు కంపెనీ నివేదించింది. ఈ కాలంలో కంపెనీ ఏకీకృత నికర ఆదాయం రూ.2,194 కోట్లకు చేరుకుంది. ఇది గత త్రైమాసికంలో నమోదైన ఆదాయం రూ.1,941 కోట్ల కంటే 13శాతం అధికం. అలాగే యేడాది కిందట ఇదే కాలంలో కంపెనీ ఆదాయం రూ.1,823 కోట్లుగా నిలిచింది. యూనికార్న్ లాజిస్టిక్స్ సంస్థ 2024 జులై-సెప్టెంబర్ త్రైమాసికంలో దాని నికర నష్టాన్ని రూ.103 కోట్లుగా నివేదించిన విషయం విదితమే. అలాగే 2023 త్రైమాసికంలో దాని నికర ఏకీకృత నష్టం రూ.195.6కోట్లుగా ఉంది. ప్రస్తుతత్రైమాసికంలో కంపెనీఎబిటా రూ.183కోట్లుగా ఉన్నట్లు ప్రకటించింది. కంపెనీ పీక్ డిమాండ్ ఉన్న సమయంలో కూడా నెట్‌వర్క్ నాణ్యత పటిష్టంగా కొనసాగించగలిగిందని కంపెనీ ఎండి అండ్ సిఇఒ సాహిల్ బారువా అన్నారు. కంపెనీ నిరంతరం మార్కెట్ డైనమిక్స్‌కు అనుగుణంగా మెరుగైన పనితీరును కనబరుస్తూ లాభదాయకతను సాధించింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.